ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
2-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 243, పేజీలు : 10+4 వెల : 6.50

లండన్ నుంచి భారత్‌కు ఛత్రపతి 'పులి పంజా' 5లో
ఇంద్రకీలాద్రిపై 15 నుండి దసరా మహోత్సవాలు 6లో

# లాభాల బాటలోకి రైతులు



## వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరలు

### బహుళ ప్రయోజన కేంద్రాలుగా ఆర్‌బికెలు

### అందుబాటులోకి ఆక్వా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్లు, ఇ-మార్కెటింగ్ ప్లాట్‌ఫామ్‌లు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయంలో పెట్టే పెట్టుబడి లాభాలను అందిస్తోందనే నమ్మకాన్ని రైతులకు కలిగిస్తున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతు తన వ్యవసాయ ఉత్పత్తులకు మంచి గిట్టుబాటు ధరను కలిస్తున్నామన్నారు. అవసరమైతే ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేస్తోందన్నారు. మార్కెటింగ్ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకు వచ్చిన మార్పులు సత్ఫలితాలను అందిస్తున్నాయన్నారు. వ్యవసాయం మన రా ష్ట్ర పురోగతి కీలకమని సీఎం జగన్ పునరుద్ఘాటించారు. అంతటి ప్రాధాన్యత ఉన్న వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రయోజనం కల్పిస్తోందన్నారు. వ్యవసాయరంగాభివృద్ధికి సంబంధించి ఆయన సంబంధిత శాఖాధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. రైతుభరోసా కేంద్రాల నుంచి వ్యవసాయ రంగంలో అభ్యున్నతి ఆరంభం కావాలన్నారు. రైతులు అత్యంత ప్రయాస పడి సాధించే అధిక వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉండాలన్నారు. రైతులకు సరైన ధర వచ్చే విధంగా అధికారులు నిరంతరం అ ప్రమత్తంగా ఉండాలన్నారు. ఏయే పంటలకు ఎంఎస్‌పీ లభించడం లేదో సమాచారం యాప్ ద్వారా వస్తోందని వెంటనే చర్యలు తీసుకుంటామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. రైతులకు అందుతున్న కనీస మద్దతు ధరలు, కొనుగోళ్ళపై ప్రతి రోజు సమీక్ష చేయాలన్నారు. సీఎం యాప్ ద్వారా అందుతున్న డేటాపై డిస్కస్ చేయాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మనం రైతు భరోసా కేంద్రాల అభివృద్ధికి రూ.9093 కోట్లు ఖర్చు చేస్తున్నందున ఆ పరిధిలో నిర్మిస్తున్న గిడ్డం గులు, శీతలగిడ్డంగులు ఏర్పాటు కావాలన్నారు. అందుబాటులో ఉంచుతున్న వ్యవసాయ యంత్రపరికరాలు, ప్రోక్యూర్‌మెంటు సెంటర్లు, బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్లు, ఆక్వా బజారు, ప్రీసాసింగ్ ప్లాంట్లు, ప్రాసెసింగ్ ప్లాంట్లు, ఈ- మార్కెటింగ్ ప్లాట్‌ఫాంలతో బహుళ ప్రయోజనకరంగా రూపొందాలన్నారు. రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజనకర కేంద్రాలుగా రూపొందించే దిశలో కార్యచరణ ప్రణాళిక రూపకల్ప న జరగాలనా న్నరు. పై అన్ని రకాల పనులన్ని కూడా ఏక కాలంలో మందుకు సాగాలని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ప్రస్ఫుష్టంగా కన్పించాలన్నారు. గ్రామాల్లో ప్రీ పాసెసింగ్ యూనిట్లు ముఖ్యమన్నారు. గిడ్డంగులుతో సహా ఈ యూనిట్లు యుద్ధప్రతిపాధికన ఏర్పాటు కావాలన్నారు. ఇదే సందర్భంలో పేమెంటు గేట్‌వే సెక్యూరిటీ అత్యంత ≫2

# మేం పాండవులం, గెలుపు మాదే

### ఎన్నికల కురుక్షేత్రంలో జగన్‌ను ఎదుర్కోవడానికి ఎంతో శక్తి కావాలి

### డబ్బు, పదవులపై ఆశలేదు, 20 యేళ్లు రాజకీయాల్లో ఉంటా

### నాలుగో విడత వారాహియాత్రలో జనసేన అధినేత పవన్

**విజయవాడ,అక్టోబరు 1,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలోకి టీడీపీ.జెఎస్పీ ప్రభుత్వం వచ్చి తీరుతుందని, జగన్ ప్రభుత్వానికి ఇక కాలం చెల్లిందని జనసేనపార్టీ అధినేత పవన్ కల్యాణ్ జోస్యం చెప్పారు. జగన్ అరాచకాలు హద్దులు మీరి సాగుతున్నాయని, తాము అధికారంలోకి రాగానే వాటికి తగిన రీతిలో బదులిస్తామన్నారు. కురుక్షేత్రంలో తాము పాండవులమన్నారు. జగన్ వర్గం కౌరవులన్నారు. సరైన వ్యక్తులనే గెలిపించుకోకుంటే ఒక తరం నష్టపోతుందన్నారు. జగన్ ఓటమి ఖాయం, తాము అధికారంలో రావడాన్ని ఎవ్వరు ఆపలేమన్నారు. కృష్ణా జిల్లా అవనిగడ్డ నుంచి పవన్ కల్యాణ్ తన నాలుగవ విడుత వారాహి యాత్రను ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఏపీ సీఎం జగన్‌ను కేంద్రీకరించి తీవ్ర ఆరోపణలు చేసారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసారు. జగన్ ప్రభుత్వం చెప్పే అభివృద్ధి ఎక్కడా? అని ప్రశ్నించారు. ఆయన అద్భుత రీతిలో పాలన సాగిస్తే తనకు రోడ్లపైకి వచ్చే అవసరం లేదన్నారు. జగన్ రూ.వేల కోట్లు అవినీతి చేసినట్లు రుజువైందన్నారు. ఈ దేశ ప్రధానికి జగన్ గురించి తెలియదా? అన్నారు. సమాఖ్య స్ఫూర్తి కోసం ఎన్నికైన ప్రభుత్వాన్ని గౌరవించాలి కదా అన్నారు. అధికార మదం ≫2



ఆదివారం అవనిగడ్డలో జరిగిన సభలో పవన్‌కల్యాణ్



ఆదివారం అవనిగడ్డలో జరిగిన వారాహి యాత్రలో పాల్గొన్న అభిమానులు, ప్రజలు

# నేడు చంద్రబాబు, భువనేశ్వరి నిరశన దీక్ష

**విజయవాడ,అక్టోబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో చంద్రబాబు అరెస్ట్‌పై టీడీపీ తన ఆందోళను ఉధృత్తం చేస్తోంది. స్కిల్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాజమండ్రి కేంద్రకారాగారంలో రిమాండ్‌లో ఉన్నారు. ఆయన సతీమణి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్నారు. తన అరెస్ట్‌కు నిరోశనగా చం దబాబు జైలులోను, భవనేశ్వరి రాజమండ్రిలోగాని, విజయవాడలోగాని అక్టోబరు2న నిరశన దీక్షచేపట్టనున్నారు. ≫2

# 'సుప్రీం'లో రేపు చంద్రబాబు కేసు విచారణ

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత, స్కిల్‌స్కామ్‌లో అభియోగాలను ఎదుర్కొంటున్న చంద్రబాబు క్వాష్ పిటిషన్ అక్టోబరు3న సుప్రీం కోర్టులో విచారణకు రానున్నది. 3వ తేదీన ఈ కేసును విచారించే ధర్మాసనాన్ని ఖరారు చేసారు. ఇటీవల ఈ కేసు విచారణకు జస్టిస్ భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం అంగీకరించలేదు. దీంతో చంద్రబాబు న్యాయవాది సిద్దార్థ లూథ్రా విషయాన్ని సిజెఐ చంద్రచూడ్ దృష్టికి తీసుకుని వెళ్ళారు. ఆయన ఈ కేసు మెన్షన్‌కు అంగీకరించి, విచారణను వచ్చే నెల3కు వాయిదా వేసారు. ధర్మాసనాన్ని విచారణకు ముందు ప్రకటిస్తామని తెలిపారు. చంద్రబాబు క్వాష్ పిటిషన్‌ను జస్టిస్ అనిరుద్ బోస్, జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం విచారించనుంది. 6వ నెంబరు బెంచి(ధర్మాసనం)లో విచారణ జరుగుతుంది. చంద్రబాబు తరపున సిద్దార్ధ లూథ్రా వాదనలు విన్పిస్తారు. సీఐడీ తరపున ముకుల్‌వాస్నిక్, రంజన్‌లు ఈ కేసును వాదించే అవకాశం ఉంది. చంద్రబాబు కస్టడీ పిటిషన్‌తో సహా తనపై అభియోగాలపై ఆయన సుప్రీం కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసారు.



**ఓటుకు నోటు కేసు 4న విచారణ**

తెలంగాణలో ఎంఎల్‌సీ ఎన్నికల్లో అక్కడి శాసనసభలో ఆంగ్లో ఇండియన్ ఎంఎల్‌ఏ స్టీపెన్‌సన్‌ను నాటి టీడీపీ నేత రేవంత్‌రెడ్డి ద్వారా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రలోభపెట్టారనే అభియోగాలున్నాయి. ఆ మేరకు వీడియో ట్రోలింగ్‌లోకి వచ్చింది. అందులో రేవంత్‌రెడ్డి సెల్‌లో చంద్రబాబుతో మాట్లాడిం చినట్లుగా ఆడియో ఉంది. ఈ కేసు విచారణ పరిధిలో ఉంది. ఈ క్రమంలో ఈ కేసును సీబిఐకి అప్పగించాలంటూ ఏపీకి చెందిన మంగళ ≫2

# తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు

### పాలమూరు ప్రజాగర్జన సభలో ప్రధాని మోడి, రూ.13500కోట్ల అభివృద్ధి పథకాలు జాతికి అంకితం



**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ మార్పు కోరుకుంటుందని, అవినీతి రహిత పాలన రావాలని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని అది బీజేపీ వల్లే సాధ్యం అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలం పరిదిధిలోని అమిస్తాపూర్ వద్ద ఆదివారం నిర్వహించిన పాలమూరు ప్రజాగర్జన సభలో మోడీ ప్రసంగించారు. ముందుగా గవర్నర్ తమిళిసైతో కలిసి రూ.13500కోట్ల విలువైన అభివృద్ధి పథకాలను వర్చువల్ విధానంలో ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం బహిరంగ సభలో "నా కుటుంబ సభ్యులారా అంటూ మోడీ ప్రసంగం ప్రారంభించడంతో ప్రజల ఈలలు, హర్షద్వానాలు మోర్మోగాయి. ఈ సందర్భంగా మోడీ ప్రసంగిస్తూ 2014కు ముందు తెలంగాణలో కేవలం 2500 కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మిస్తే తొమ్మిదేండ్లలోనే తెలంగాణలో రూ.లక్ష కోట్లతో అదనంగా 2,500కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించామన్నారు. రాణిరుదమ్రదేవి లాంటి వీరవనితలు పుట్టిన గడ్డ ఇది అన్నారు. కొద్ది రోజుల క్రితమే మహిళలకు చట్టసభల్లో నారీ శక్తి బిల్లుతో 33శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు ఆమోదించడంతో వారికి రాజకీయ అవకాశాలు పెరుగుతాయన్నారు. తెలంగాణ సోదరిమణులకు ఢిల్లీలో ఒక సోదరుడున్నాడని, వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తాడన్నారు. ఎలాంటి షూరిటీలు లేకుండా ముద్ర పథకం కింద మహిళలకు రుణాలు మంజూరు చేశామన్నారు. పీఎం ఆవాస్ యోజనా కింద ఇండ్లు లేని పేదలకు ఇండ్ల నిర్మాణం చేపట్టామన్నారు. రైతుగాలం ఆరుగాలం కష్టించి పండించే పంటకు కేంద్రం మద్దతు ధర ఇస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు 2014లో రూ.3400కోట్లు గిట్టుబాటు కల్పిస్తే బీజేపీ అధికారంలోని వచ్చాక ఒక్క ఏడాదిలోనే రైతు శ్రేయస్సు రూ.27వేల కోట్ల ఖర్చు చేస్తూ నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల పేరుతో అవినీతి జరగుతుంది. తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు ప్రారంభోత్స వాలు జరుగుతాయి కానీ రైతులకు నీళ్ల మాత్రం రావడంలేదన్నారు. రుణమాఫీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిందని, రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నెలకొన్నదన్నారు. తెలంగాణలో బీజేపీ లేకున్నా, ఎరువులు, పెట్టుబడి కింద రూ.10వేల కోట్లు కిసాన్ సమ్మాన్ నిధి అందజేశామన్నారు. కరోనాకు ముందు తర్వాత పసుపు ఉత్పత్తి ఎగుమతి రెట్టింపు అయిందన్నారు. అందుకే దీన్నిదృష్టిలో ఉంచుకొని తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని, ఇది తెలంగాణకు ఎంతో మేలు చేస్తుందన్నారు. తెలంగాణ గొప్ప కళలతో కూడుకున్నదని, నైపుణ్యాలకు ప్రత్యేకత, ఇక్కడి ఉత్పత్తులు ప్రపంచంలో పేరుందని ప్రసంశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం హస్తకళలు, చేనేత వారికి గొప్ప ఉత్పత్తులు, ఎగుమతులకు అవకాశం కల్పిస్తామన్నారు. ములుగు జల్లాలో కేంద్ర ఆదివాసీ యూనివర్సిటీ రూ.900కోట్లతో ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రం ప్రభుత్వం మాత్రం స్థలం ఇవ్వడంలేదన్నారు. కారు స్టీరింగ్ ఎవరి వద్ద ఉందో తెలుసని మజ్లిస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలన్నారు. తెలంగాణ అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అవినీతి, కమిషన్ కోసమే పని చేస్తున్నాయన్నారు. వారి అవస రాల కోసం ఇతరుకుల చిన్న చిన్న పదవులు కట్టబెడుతున్నారని ఆరోపించారు. రెండు పార్టీలు అధికారం మొత్తం వారి గుప్పెట్లో పెట్టుకుని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలుగా మారి ప్రభుత్వాన్ని నడుపుతున్నాయన్నారు. దోచుకోవడంతప్పా వారికి ఇంకేమీ పట్టదన్నారు. తెలంగాణలో బీజేపీ ఆదరణ పెరుగుతుందని, మోదీ ఇచ్చే గ్యారంటీపై ప్రజలకు నమ్మకం ఉం దని, మోడీ హామీ ఇస్తే నెరవేరుస్తాడన్నారు. పాలమూరు ప్రజల ఉత్సాహం చూస్తేకాంగ్రెస్, టీఆర్ఎస్‌కు నిద్రపట్టదన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొన్నారు.

# స్వర్ణముఖిని మింగేస్తున్న 'ఇసుకాసురులు'

### రాత్రి అయితే ఇసుక తరలింపు దందా, గోతులుగా మారిన నది: పరిసర గ్రామాల్లో ఆందోళన

**శ్రీకాళహస్తిరూరల్, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రవహించేజీవనది స్వర్ణముఖిని గత కొంత కాలంగా ఇసుకాసురులు గుంతల ముఖిగా మార్చారు. రాత్రికి రాత్రే నదిలోని ఇసుకను ఎక్కడికక్కడ తరలించుకుంటూ నదిలో పెద్దపెద్ద గోతులు ఏర్పాటు చేసారు. దాంతో పరిసర, పరివాహక గ్రామాల్లో జనం ఎప్పుడు ఎవరు ఏ గోతిలో పడిపోతారో అనే భయంతో తల్లడిల్లుతున్నారు. భూగర్భ జలాలు అడుగింటి వ్యవసాయ దారులు పోలో మంటున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి రూరల్, ఏర్పేడు మండలాల నాయకులకు స్వర్ణముఖినది ఓ కామధేనులా మారింది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అధికారుల సహకారంతో వివిధ దందాలు సాగుతున్నాయి. ఈ నేపధ్యంలో పైసా పెట్టుబడి లేకుండా ఇసుక దందా సాగుతుంది. గతంలో ఏర్పేడు మండలం కేంద్రంగా మునగల పాళెం పరిసరాల్లో స్వర్ణముఖిని ఖాళీ చేయగా ప్రస్తుతం శ్రీకాళహస్తి మండలంలోని రామాపురం, చుక్కల నిడిగల్లు, వేడాం తొట్టంబేడు మండలంలోని కనపర్తిలు వేదికలుగా స్వర్ణముః నదిని ఖాళీ చేసే పథకం అమలు జరుగుతుంది. ఏర్పేడు మండలంలోని మునగల పాళెం నుంచి శ్రీకాళహస్తి పట్టణం వరకు స్వర్ణముఖి నది విస్తరించి ఉంది. ఇక్కడ పుష్కలంగా ఇసుక మెటలు వేసింది. దీనిని ఈ ప్రాంతానికి చెందిన ఓ నాయకుడు తన ఇష్టారాజ్యంగా డంప్‌చేసుకొని జేబులు నింపుకుంటున్నారు.



స్వర్ణముఖి నది నుంచి ఇసుక తరలిస్తున్న దృశ్యం

**అధికారులకు తెలియదా?:** శ్రీకాళహస్తిలోని ఎవరైనా సామాన్యుడు నిరుపేద ఇళ్ళు నిర్మించుకోవాలంటే ఇసుక అనుమతి కోసం సంబంధిత అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలి. ఇలాంటి వాతావరణం సామాన్యునికి చోటు చేసుకుంది. అయితే రాత్రికి రాత్రే స్వర్ణముఖిని ఖాళీ చేస్తున్న అధికారుల కంట పడటం లేదు. గ్రామాల్లో డంపింగ్ యార్డుల్లా నిల్వ చేసుకొని అమ్ముకుంటున్నారు. కానీ అధికార పార్టీ సిపార్సు కాబట్టి నిబంధనలు వర్తించవన్నట్లు మారింది. ఇసుకనిల్వలు, నాయకుల దందా ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఎవరైనా అడిగితే వారిపై ఏదో కేసులు నమోదు చేయించటం పోలీసు స్టేషన్ల చుట్టూ ప్రదక్షిణలు చేయించటంతో ఎవ్వరూ నోరు మెదపటం లేదు. ఈ ప్రాంతాల్లో ఇసుకకు తమిళనాడులో మంచి ధర పలుకుతుంది. ఈ వ్యాపారానికి పరోక్షంగా రెవెన్యూ అధికారుల సహకారం కూడా ఉన్నట్లు చర్చించుకుంటున్నారు. ఇక ఏ శాఖకు ఆ శాఖ అధికారులకు ముడుపులు కూడా అందుతున్నట్లు జనం చర్చించుకుంటున్నారు.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మూడు మండలాలకు స్వర్ణముఖి జీవనదిగా ఉంది. పరివాహక ప్రాంతాలు కీనీరుగా ఉంది. గతంలో స్వర్ణముఖి తీరంలో ఇసుక చేతులతో తొలగిస్తే మంచినీళ్ళు లభించేది. అలాంటి నేడు నది సుమారు సది నుంచి 15 అడుగుల లోతుకు కుంగిపోయింది. అయినా ఇప్పటికీ ఇసుక తరలింపును వదలి పెట్టడం లేదు. నదిలో ఇసుక తరలింపుతో భూగర్భజలాలు అడుగింటి పోతున్నాయి. గతంలో గట్టు మీద మోటార్‌పెట్టి నదిలో పైప్ పెట్టి నీటిని తోడుకునే వారు నేడు బోర్ వేసినా నీరు అందంటం లేదు. ఇప్పటికైనా అధికారులు ఇసుక తరలింపును అడ్డుకోకుంటే భావి తరాలకు ద్రోహం చేసిన వారవుతారని చర్చించుకుంటున్నారు.

# నంద్యాల బొగ్గులైను ప్రాంతంలో ఉద్రిక్తత

### అర్ధరాత్రి గృహాల తొలగింపు, బాధితుల ఆగ్రహావేశాలు, భూమా బ్రహ్మానందరెడ్డి అరెస్టు

**నంద్యాల, అక్టోబరు 1, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలలో బొమ్మలసత్రం పరిధిలోని బొగ్గులైను ప్రాంతం ఆదివారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. గత కొన్ని నెలలుగా ఈప్రాంతాన్ని ఖాళీచేయాలని అధికారులు నోటీసులు ఇచ్చారు. కాని వీరికి స్థలాలు చూపకుండా పట్టాలు ఇచ్చారు కాని ఇళ్లు కట్టించలేదు. మేము ఎలా ఖాళీ చేయాలంటూ బాధితులు పలు మార్లు అధికారులకు, న్యాయస్థానాలకు వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఆదివారం తెల్లవారుజామున పోలీసులు, రెవిన్యూ అధికారులు, సిబ్బంది వచ్చి ప్రొకెయిన్లతో ఇళ్లను తొలగించారు. దీంతో ఆప్రాంతవాసులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీంతో టీడీపీ కార్యకర్తలు కూడా వందలాదిమంది బొగ్గులైను ప్రాంతానికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తతంగా మారింది. పోలీసులు, బాధితులు, భూమా బ్రహ్మనందరెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు కేకలు, రణధ్వనులతో ఆప్రాంతమంతా అట్టుడికిపోయింది. పోలీసులు, బాధితులు బ్రహ్మనందరెడ్డి వాగ్వాదం చేసుకున్నారు. ఒక్కసారిగా తోపులాటలు జరిగాయి. దీంతో పోలీసులు భూమా బ్రహ్మనందరెడ్డిని నంద్యాల మూడోపట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించారు. మాజీ మంత్రి ఎన్ఎండీ.ఫరూక్, మాజీ ఆర్‌ఐసీ ఛైర్మెన్ ఏవీ. సుబ్బారెడ్డి, లీగల్‌సెల్ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి తులసిరెడ్డి, ఎన్ ఎండీ.ఫిరోజ్‌ల ఆధ్వర్యంలో జాతీయరహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వ హించారు. నంద్యాలలో ఇటీవల వరుస సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఎప్పుడు ఏసంఘటన జరుగుతుందో అని ప్రజలు హడలెత్తి పోతున్నారు. కూల్చివేతలు తప్ప అభివృద్ధి చేతగాని ఈ అసమర్థ ముఖ్య మంత్రి పరిపాలించడం మన దుస్థితి అని టీడీపీ నాయకులు ఆరోపించారు. 70 ఏళ్లగా ఈప్రాంతంలో నివాసం ఉంటున్నామని కనీసం స్థలాలు ఎక్కడో చూపించి రోడ్డు చూపించి పొలాల్లో ఎలా కాపురం చేయాలంటూ బాధితులు పేర్కొంటున్నారు. పేద ప్రజల నివాసాలనుఅర్ధరాత్రి పడుకున్న సమయంలో కూల్చివేయడం ప్రభుత్వం నిరంకుశ ధోరణి కనిపిస్తుందన్నారు. మహిళలు కన్నీరు పెట్టుకున్నా కనికరించకపోవడం విశేషం. ఓట్లు వేసి ఈప్రభుత్వాన్ని గెలిపించుకున్నామని మాబ్రతుకులు ఈవిధంగా కూలుతాయని అనుకోలేదని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు. తాతిరెడ్డి తులసిరెడ్డి బాధిత కుటుంబాలను ఓదారుస్తూ కూలగొట్టిన ఇళ్ల దగ్గర మహిళలతో ఫోటోలు దిగి భద్రపర్చుకోవాలని న్యాయపరంగాఎదుర్కొని బాధితులకు న్యాయం చేస్తా మన్నారు. చిన్నారులను సైతంవదలకుండా బాధిత మహిళలను, యువకుల ను శిరివెళ్ల, పాణ్యం, నంద్యాల, తదితర పోలీసుస్టేషన్లకు తరలించారు.



**అరెస్టుతో ఉద్రిక్తతలు:** నంద్యాల మూడోపట్టణ పోలీసుస్టేషన్‌లో భూమా బ్రహ్మనందరెడ్డి నిరసన వ్యక్తంచేస్తూ అక్కడే ధర్నా కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బాధితులు జాతీయ రహదారి వెంట నినాదాలు చేస్తూ ఎంపీ, ఎమ్మెల్యేలు మా ఓట్ల కోసం వచ్చినప్పుడు సమాధానం చెబుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు గోవిందనాయుడు, సుధాకర్, మిద్దె హుసేని, కౌన్సిలర్లు మాబువలి, పిచ్చికె నాగార్జున, జైనాబీ, శ్రీదేవి, మాజీకౌన్సిలర్లు కొండారెడ్డి, కొమ్ము శ్రీహరి, జయసింహారెడ్డి, విశ్వంతో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న టిడిపి నిరసనలు

### ఎక్కడికక్కడ మొహరించిన పోలీసులు

**అమరావతి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ పార్టీ శ్రేణులు ఆందోళనలు 19వ రోజు కొనసాగాయి.. ఎలాంటి ఆధారాలు లేకుండా చంద్రబాబు9ను అన్యాయంగా అరెస్టు చేశారని నినదించారు.. తక్షణమే చంద్రబాబును విడుదల చేయాలన డిమాండ్ చేశారు. టిడిపి శ్రేణుల నిరసనలను పలుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు.. పెనమలూరు నియోజకవరనగం పార్టీ ఇన్‌చార్జి బోడె ప్రసాద్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను అర్ధరాత్రి పోలీసులు భగ్నం చేశారు.. చంద్రబాబు అరెస్టును నిరస్తూ మాజీ మంత్రి రఘునాధరెడ్డి ఆధ్వరనయంలో పుట్టపర్తి రూరల్ పరిధిలోని నిడిమామిడి నుంచి గంట్లమారెమ్మ వరకు పాదయాత్ర చేపట్టారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు రిలేనిరాహారదీక్ష చేపట్టారు. నినూత్నంగా చేతులకు సంకెళ్లు వేసుకుని దీక్షలో పాల్గొ న్నారు. మదనపల్లి నియోజకవర్గంలో దొమ్మలపాటి రమేష్ రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. నల్ల కండువాలతో చేతులకు సంకెళ్లతో నిరసన తెలిపారు. కర్నూలులో న్యాయవాదులు రిలే దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు మాజీ మంత్రి కెఇ కృష్ణమూర్తి, దేవినేని ఉమామహేశ్వరరావు, సోమిశెట్టి వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. 101 ఘటాలతో పాడేరు మోదకొండమ్మ అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు. ఘటాలతో మహిళలు భారీ ఊరేగింపు నిర్వహించారు. విశాఖ గాజువాక జంక్షన్‌లో పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పలమనేరులో టిడిపి ఆధ్వర్యంలో వినూత్న నిరసన నిర్వహించారు.






ఆదివారం మహబూబ్‌నగర్‌లో రాయచూర్-కాచిగూడ మధ్య రైలును ప్రారంభించిన ప్రధాని మోడీ. చిత్రంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై తదితరులు

# లాభాల బాటలోకి రైతులు

ముఖ్యమన్నారు.బయ్యర్లు,రైతుల మధ్య చెల్లింపులు సక్రమంగా ఉండేందుకు అనువుగా ఒక పటిష్ట విధానం ఉండాలని సీఎం జగన్ అధికారులకు మార్గదర్శనం చేసారు.బయ్యర్లు ఆర్డర్ చేయగానే మూడు,నాలుగు రోజుల్లో పంటల డెలివరీ అయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.లాజిస్టిక్స్ ఉండాలని ముఖ్యమం త్రి జగన్ స్పష్టం చేసారు. డెలివరీ చేయడానికి రైతులు ఇబ్బందులు పడకూడదన్నారు.అన్నింటికి మించి క్వాలిటీకి పెద్ద పీట వేయాలన్నారు.ప్రభుత్వం ఆ దిశలో చర్యలు దిగా తీసుకుంటుందన్నారు. గడిచిన వ్యవసాయ తరుణాల్లో రూ.3000కోట్ల ధరల స్థిరీకరణ నిధులతో ప్రభుత్వమే గిట్టుబాటు ధరలకు పంటలను కొనుగోలు చేసిందన్నారు.వ్యవసాయ ఉత్పత్తులని ్రంటికి కనీస గిట్టుబాటు ధర చెల్లింపు జరగాలన్నారు.రైతులు తమ పంటలు అమ్ముకోవడానికి ఇబ్బందులు పడే పరిస్థితులు ఇక మీదట ఉండవని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వరదలకు,భారీ వానలకు తడిసిన పంటలను సైతం కొనుగోలు చేయించడంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.అవసరమైతే వ్యవసాయ ఉత్పత్తుల్ని ఏ పరిస్థితుల్లో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెల్లడించారు.రైతు భరోసా కేంద్రాలను బహుళ ప్రయోజన(మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు) సెంటర్లుగా తీర్చిదిద్దాలన్నారు.ఇందు కోసం రూ.9093కోట్లు వ్యయం అవుతుందన్నారు ఎక్కడ,ఎందుకు వ్యవసాయ ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర రావడం లేదో అధికారులు గమనించాలన్నారు.దీనిపై ఆయా జిల్లాల్లో ఉన్న సంబంధిత జాయింట్ కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలన్నారు.రేట్లు తగ్గితే ఇప్పుడు వారిపై జేసీలు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రధానంగా ఆయా పరిధి రైతుభరోసా కేంద్రాల(ఆర్బీకే)ల్లోని వ్యవసాయ సహాయకులు స్పందించి వ్యవసాయ ఉత్పత్తులకు ఎందుకు గిట్టుబాటు ధర రావడం లేదనే విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.ఆయన నివేదికలు,సమాచారం ఆధారంగా ధరలను నియంత్రిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కచ్చితంగా గిట్టుబాటు ధరలు చెల్లించాలన్నారు.ఎంఎస్‌పీల కన్నా తక్కువ ధరకు ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు రాకూడదన్నారు.సీఎం యాప్( కాంప్రహెన్సివ్ మానిటరింగ్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రొక్యూర్‌మెంట్) పనితీరు పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా ఉండాలన్నారు.కనీస మద్దతు ధర కన్నా తక్కువ ధర ఉందని అలెర్ట్ వస్తే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోళ్లల్లో 30శాతం స్థానికంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా చర్యలుచేపడుతున్నామన్నారు. 10641 రైతుభరోసా కేంద్రాలు ద్వారా పంటలకు కనీస మద్దతు ధరలు లభిస్తున్నాయా ? లేదా అన్న అంశంపై సమాచారం కచ్చితంగా ప్రతి రోజు అధికారుల వద్ద కీలక సమాచారం ఉండాలన్నారు.ఆ సమాచార నివేదికలను అలర్ట్స్‌ను ప్రతి రోజు పరిశీలించాలన్నారు.రైతుల నుంచి కొనుగోలు చేసిన వ్యవసాయ ఉత్పత్తులకు 10 రోజుల్లోగా సొమ్ము చెల్లింపు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.5811 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు.పంటలకు కనీస మద్దతు ధరలను ఇప్పటికే మనం ప్రకటించామన్నారు.అన్ని రైతు భరోసా కేంద్రాలు,గ్రామ సచివాలయాలు,కీలక ప్రభుత్వ కార్యాలయాలు,కూడళ్ళల్లో మద్దతు ధరల పోస్టర్లను ప్రదర్శించాలని సీఎం జగన్ ఆదేశించారు.ఏ పంటకు ఏ మద్దతు ధర లభిస్తుందనే విషయంలో రైతుకు అవగాహన కలిగించాలన్నారు.

# 14నుంచి బడులకు దసరా సెలవులు

**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అక్టోబరు 14 నుంచి బడులకు శెలవులు ప్రకటించారు.24వరకు దసరా శెలవులు కొనసాగుతాయి. ప్రభుత్వం ఆ మేరకు అన్ని పాఠశాలలకు ఉత్తర్వులను పంపించింది. ప్రభుత్వ బడులతో పాటుగా అన్ని పాఠశాలలు విధిగా ఈ శెలవులను పాటించాల్సి ఉంటుంది.శెలవుల్లో బడులు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.రా ష్ట్రంలో ఈ నెల3 నుంచి 6వరకు పాఠశాల విద్యాశాఖ అసెస్ మెంట్‌హ(ఎఫ్ఏ)-2 పరీక్షలు నిర్వహిస్తుంది.అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్దేశించిన సిలబస్ ప్రకారం పరీక్షలు నిర్వహిస్తారు.ఉమ్మడి ప్రశ్నాపత్రం ఆధారంగా పాత పద్ధతిలోనే పరీక్షలు జరుగుతాయి. ప్రశ్నా పత్రాలను పరీక్ష జరిగే రోజు మండల విద్యాశాఖాధికారులు,ప్రధానోపాధ్యాయులకు పంపిస్తారు. పరీక్షకు గంట ముందు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశ్నా పత్రాలు పంపాలని ఇప్పటికే ఎంఈవోలకు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసారు.9,10 తరగతుల విద్యార్థులకు రోజుకుఉ రెండు పరీక్షలు ఉదయం,6.7,8 తరగతుల విద్యార్థులకు మధ్యాహ్నం పరీక్షలు ఉంటాయి.ఒకటి నుంచి 5వ తరగతి విద్యార్థులు ఉదయం ఒక పరీక్ష, మధ్యాహ్నం ఇంకో పరీక్ష నిర్వహిస్తారు.10వ తేదిలోగా సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి విద్యార్థులకు అందిస్తారు.ఈ పరీక్షల్లో విద్యార్థులకు లభించిన మార్కులను ఆన్‌లైన్ పోర్టల్‌లో విధిగా నమోదు చేయాలని అన్ని యాజమాన్య పాఠశాలలకు విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది.10వ తేదినే విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తారు.వారికి తమ పిల్లల విద్యా ప్రగతిని వివరిస్తారు.

## తెలంగాణలో దసరాకు 5,265 ప్రత్యేక బస్సులు: ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 1, ప్రభాతవార్త:**బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని సొంత ఊర్లకు వెళ్లే వారి సౌకర్యార్థం 5,265 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీ ఎండి సజ్జనర్ వెల్లడించారు. వీటిల్లో సాధారణ చార్జీలనే వసూలు చేస్తామని పేర్కొన్నారు.ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటనలో ఈ నెల 13వ నుండి 25 వరకూ ఈ ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. వీటిలో 536 సర్వీసులకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. అయితే 22, 23, 24 తేదీల్లో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉండటంతో అవసరాన్ని బట్టి మరిన్ని ప్రత్యేక సర్వీసులను నడుపుతామని తెలిపారు. గత ఏడాది 4,280 బస్సులు నడపగా, ఈ సారి 20 శాతం అదనంగా ఏర్పాటు చేశామన్నారు. జంటనగరాల నుండి రాష్ట్రంతో పాటు, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు.




ఆదివారం తవాంగ్‌లో మారథాన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు, అరుణాచల్ సిఎం పెమా ఖండు

# మేం పాండవులం, గెలుపు మాదే

ఉన్న వైకాంగ్రెస్ పార్టీ నేతలను ఎలా ఎదుర్కోవాలో నాకు బాగా తెలుసు అన్నారు. మెగా డీఎస్సీ కోరుకుంటున్న అందరికి తాము అండగా ఉంటామన్నారు. 30వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అంటున్నారు.2018 నుంచి డీఎస్సీ ప్రకటన రాలేదన్నారు.డీఎస్సీ కోచింగ్‌కు అవనిగడ్డ ప్రధాన కేంద్రం అన్నారు.డీఎస్సీ వేస్తామని జగన్ హామీని ఇచ్చారు.ఒక్క పోస్టు కుడా భర్తీ చేయలేదన్నారు.పోలీసు ఉద్యోగి కష్టా లు తనకు బాగా తెలుసునన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందన్నారు,తాము అధికారంలోకి రాగానే వారి రుణం తీర్చుకుంటామన్నారు..డబ్బు మీద,భూమి మీద నాకు ఎప్పుడు కోరిక లేదన్నారు. నా నైతిక బలంతోనే ఎంతో బలమైన జగన్‌తో గొడవ పెట్టుకున్నానన్నారు. ఈ పదేళ్ళలో మా పార్టీ అనేక ఇబ్బందులు పడ్డది.దెబ్బలు తిన్నది. ఆశయాలు, విలువల కోసం మేము పార్టీని నడుపుతున్నామన్నారు.యువత భవిష్యత్తు బాగుండాలని ఎప్పుడు అనుకుంటాన్నారు.రాష్ట్ర భవిష్యత్తు కోసమే ఓట్లు చీలనివ్వమని చెప్పానన్నారు.మనకు పార్టీల కంటే ఈ రాష్ట్రం చాలా ముఖ్యమన్నారు,రాష్ట్ర యువత తమను కాదని ఎంతో విలువైన దశాబ్ద కాలం కోల్పోయారన్నారు. కానిస్టేబుల్ అభ్యర్థుల నియామక ప్రక్రియలోనూ అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. అవనిగడ్డలో అడ్డగోలుగా ఇసుక దోపిడి జరుగుతొందన్నారు.జగన్ ముద్దుపారిపాలతో పదేళ్ళు జనంలో తిరిగారు.జగన్‌ను దేవుడని మొక్కితే, ఆయన దయ్యమై ప్రజలను పీడిస్తున్నారన్నారు.కృష్ణా జిల్లాలో 86 ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలు ఉన్నాయన్నారు.తాము అధికారంలోకి వస్తే ఇంటింటికి మంచినీరు అందిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్‌ను పట్టిపీడిస్తున్న వైకాంగ్రెస్‌పార్టీ మహామ్మారికి,జనసేన- తెలుగు దేశంపార్టీ వ్యాక్సినే లాంటి మందు అన్నారు. మనల్ని కులాలుగా వేరు చేస్తున్నారు.కులం కంటే మానవత్వం గొప్పది,తానునేప్పుడు ఎవరిలో కులం చూడలేదన్నారు. వారిలోని మంచి గుణాన్ని చూసానన్నారు.ప్రతి ఒక్కరిలో గుణం, ప్రతిభ,సామర్థ్యం మాత్రమే చూస్తానన్నారు.ఏపీ అభివృద్ధినిఇ వైకాంగ్రెస్‌పార్టీ ఫ్యాన్‌కు ఉరివేసారన్నారు..సైకిల్,గ్లాస్ కలిసి ఫ్యాన్‌ను తరిమేయడం ఖాయమన్నారు.వైకాంగ్రెస్ పార్టీ ఫ్యాన్‌కుఉ కరెంటు ఎప్పుడు పోతుందో తెలియదన్నారు.జగన్ పరిస్థితి ఓటమికి ముందు హిట్లర్ పరిస్థితిలా ఉందన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్‌కు 175 కాదు,15 సీట్లు కుడా రావన్నారు.

ఏపీలో పరిస్థితులు దారుణంగా ఉన్నా, తానేప్పుడు ప్రధానికి వైఎస్ జగన్ ఇబ్బంది పడుతున్నారని చెప్పలేదన్నారు.నా నేల కోసం నేను పోరాడుతాను,అంతే కాని దేహీ అని ఎవ్వర్ని అడగనన్నారు.ఓట్లు కొనడానికి నా దగ్గర డబ్బులు లేవు.ప్యాకేజీలు తీసుకున్నాననే సన్యాసులకి ఏం చెప్పగలమన్నారు.ఒకప్పుడు మాదాపూర్‌లో 10 ఎకరాలు కొనుక్కొని ఉంటే ఇప్పటికి రూ.వేల కోట్లు ఉండేవన్నారు.నాకు డబ్బుమీద వ్యామోహం లేదు.లోకం పచ్చగా కనబడినట్లు కనబడుతుంది.రెండు దశాబ్దాలు రాజకీయాల్లో పనిచేస్తానన్నారు.ఈ ప్రాసెస్‌లో సీఎం పదవి వచ్చినా స్వీకరిస్తాను,అలా అని పదవుల కోసం వెంపర్లాడన్నారు.ఏపీ నుంచి 3లక్షలకుపైగా కుటుంబాలు వలస వెళ్ళిపోయారన్నారు. 3.88లక్షల మంది విద్యార్థులు డ్రాపవుట్ అయ్యారు.5నుంచి 15 ఏళ్ళలోపు 62,754 మంది చిన్నారులు చనిపోయారు.ఈ పరిస్థితులపై ఏపీ ప్రభుత్వం శ్వేత పత్రం ఇవ్వాలన్నారు. బెదిరింపులకు తాము భయపడమన్నారు. భగత్‌సింగ్‌కు వారసులన్నామన్నారు. జగన్ ఇప్పుడు ఓటమి భయంతో ఉన్నారన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదనే పొత్తులు కొరుతున్నానన్నారు.జనం తన వెంట ఉంటారనే భ్రమల్లో జగన్ ఉన్నారన్నారు. జగన్‌కు జనం గట్టిదెబ్బ కొడాతారన్నారు. రాష్ట్రంలో ఫ్యాన్ నమ్ముకుంటే భారీ విద్యుత్తు చార్జీల వడ్డింపు జరుగుతుందన్నారు.పవన్ కల్యాణ్ వారాహి యాత్రతో దివిసీమ సందడిగా కన్పించింది. టీడీపీతో పొత్తు ప్రకటన అనంతరం తొలిసారిగా పవన్ వారాహి యాత్ర జరగడంతో ఉభయ పార్టీల కార్యకర్తలు భారీగానే తరలివచ్చారు.

## 'సుప్రీం'లో రేపు చంద్రబాబు కేసు విచారణ

గిరి ఎంఎల్ఏ ఆళ్ళరామకృష్ణారెడ్డి సు ప్రీంకోర్టును ఆశ్రయించారు.ఈ కేసు విచారణ ఈ నెల 4న సుప్రీం కోర్టు ముందుకు రానున్నట్లు సమాచారం. ఈ కేసులో చంద్రబాబు ప్రమేయంపై ఆళ్ళ రామ కృష్ణారెడ్డి సిబిఐ విచారణను కోరారు. చంద్రబాబు ప్రస్తుతం ఏపీ శాసనసభలో విప క్షనేతగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు.

## నేడు చంద్రబాబు, భువనేశ్వరి నిరశన దీక్ష

గాంధీ జయంతి సందర్భంగా గాందేయ మార్గంలో వారు ఈ దీక్ష చేస్తారు..ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే ఈ దీక్షలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు.కార్యకర్తలు ఈ దీక్షలు చేపట్టనున్నారు.ఎక్కడ అందుబాటులో అక్కడ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చె న్నాయుడు,ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణలు దీక్షలో పాల్గొనే అవకాశం ఉంది.స్కిల్‌డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు 20రోజులకు పైగా రాజమండ్రిసెంట్రల్ జైలు రిమాండ్‌లో ఉంటున్నారు.ఆయన ఏసీబీ,హైకోర్టుల్లో దాఖలు చేసిన పిటిషన్‌లు ఇంకా విచారణ పరిధిలో ఉన్నాయి.తనపై నేరాభియోగాలు,కస్టడీ తదితరాలను క్వాష్ చేయాలంటూ చంద్రబాబు సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సుప్రీం కోర్టులో ఈ నెల 3న విచారణకు రానున్నది.ఇదే సందర్భంలో ఆయన కుమారుడు లోకేష్‌కు ఇన్నర్‌రింగ్ రోడ్డు కేసులో సీఐడీ నోటీసులు జారీచేసింది.ఈ నెల 4న తమ కార్యాలయానికి విచారణకు రావాలని సీఐడీ లోకేష్‌ను కోరింది.ఇక మిగిలిన కేసుల్లో ఆయన బెయిల్ పిటిషన్లపై ఏపీ హైకోర్టు ఈ నెల 4కు విచారణవాయిదా వేసింది.అప్పటి వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది.ఈ పరిణామలన్నింటిని టీడీపీ శ్రేణులు తీవ్రంగా పరిగణిస్తున్నాయి.తమ నేత లపై అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆందోళన చేస్తున్నారు.నిరసన దీక్ష ఆ ఆందోళనల్లో భాగమే!

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:01/10/23

DAY - SINGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 886490
2nd Prize Rs.7000/- 61955
3rd Prize Rs.3500/-
15993 29732 40398 49096 50730
59183 70562 85561 92738 92871
4th Prize Rs.200/-
0390 2129 2366 3180 4553 4804 5682
5882 9098 9243
5th Prize Rs.100/-
0493 2716 3054 3744 5081 5258 5924
7037 8395 9820
6th Prize Rs.50/-
0035 1477 3122 4434 6651 8012 9232
0087 1541 3216 4467 6776 8032 9280
0126 1576 3287 4661 6903 8083 9391
0146 1624 3368 4706 7041 8204 9630
0215 1727 3608 4714 7161 8264 9662
0254 1779 3619 5044 7208 8376 9663
0266 1913 3625 5246 7259 8430 9694
0352 2300 3650 5649 7329 8536 9769
0461 2421 3684 5711 7422 8538 9792
0777 2573 3784 6040 7476 8722 9925
0844 2767 3815 6065 7480 9006
0908 2785 3855 6133 7582 9010
0934 2843 4061 6598 7735 9034
1354 3042 4110 6601 7739 9135
1395 3105 4185 6645 7979 9210

DAY - KUIL SERIES Dr No:206
1st Prize Rs.100000/- 491932
2nd Prize Rs.7000/- 12190
3rd Prize Rs.3500/-
11706 13290 17999 20610 29602
31113 65228 66596 84133 88663
4th Prize Rs.200/-
1154 1880 2395 2470 2776 4346 6133
6540 8140 9165
5th Prize Rs.100/-
1751 2202 2355 2764 2837 3330 4450
4525 6013 8638
6th Prize Rs.50/-
0049 1143 2757 3877 5051 7521 9323
0062 1157 2869 3905 5118 7740 9329
0093 1346 2908 4010 5395 8215 9330
0201 1506 3032 4153 5466 8217 9436
0322 1523 3070 4338 5719 8222 9549
0338 1603 3071 4386 6010 8232 9598
0386 1627 3134 4393 6019 8244 9702
0514 1716 3367 4465 6835 8290 9715
0548 1777 3496 4527 6850 8393 9809
0674 1906 3534 4546 6993 8619 9830
0723 2086 3561 4603 7015 8623
0851 2311 3611 4608 7165 8792
0924 2545 3632 4693 7219 8849
0948 2583 3733 4791 7440 9006
0951 2621 3816 4825 7470 9182

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:01/10/23

DAY - ROSA SERIES Dr No:206
1st Prize Rs.100000/- 265749
2nd Prize Rs.7000/- 69687
3rd Prize Rs.3500/-
11906 18191 28345 31067 33135
48422 74227 78263 84031 85769
4th Prize Rs.200/-
2611 2730 3157 3776 5006 6423 6548
7376 8397 9765
5th Prize Rs.100/-
0752 1100 1364 1415 1455 4785 5408
7967 8779 8975
6th Prize Rs.50/-
0075 1950 3635 5474 6534 7628 8983
0453 2103 3645 5487 6631 7652 9202
0496 2487 3654 5653 6681 7912 9266
0548 2702 3743 5729 6784 8072 9337
0657 2739 3793 5850 6809 8185 9399
0772 2763 3978 5910 6875 8215 9456
0791 2837 4081 5921 6906 8246 9461
1108 3018 4278 5958 7098 8266 9562
1123 3047 4367 6063 7122 8292 9809
1196 3131 4456 6085 7290 8452 9825
1278 3242 4532 6182 7337 8523
1407 3299 4616 6364 7434 8691
1457 3379 4828 6375 7504 8801
1832 3500 5266 6395 7548 8890
1837 3595 5441 6400 7626 8969

DAY - DEAR SERIES Dr No:206
1st Prize Rs.100000/- 922571
2nd Prize Rs.7000/- 92739
3rd Prize Rs.3500/-
16189 20033 24829 25647 27944
66591 69907 75056 81190 88323
4th Prize Rs.200/-
1385 1549 3461 3478 4362 6122 6738
7379 7637 9571
5th Prize Rs.100/-
0824 1507 2011 2558 4664 4668 6267
6838 7819 9261
6th Prize Rs.50/-
0018 1893 3732 5843 7297 8185 9095
0301 1976 3752 6413 7335 8200 9267
0450 2028 3964 6427 7464 8268 9345
0520 2045 4065 6473 7502 8382 9592
0590 2090 4091 6631 7527 8414 9639
0687 2214 4291 6639 7718 8432 9745
0955 2225 4310 6668 7786 8517 9794
1049 2323 4881 6678 7828 8657 9856
1186 2419 5003 6827 7844 8666 9859
1303 2426 5162 6888 7846 8683 9897
1351 2450 5214 6976 7930 8743
1516 2719 5318 7129 7940 8776
1535 2952 5588 7220 7987 8832
1751 2999 5595 7244 8121 8911
1803 3298 5676 7281 8150 9017

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:01/10/23

DAY - THANGAM SERIES Dr No:206
1st Prize Rs.100000/- 815544
2nd Prize Rs.7000/- 66453
3rd Prize Rs.3500/-
09889 14507 18777 21806 27343
28442 56351 63957 67222 88981
4th Prize Rs.200/-
1422 1779 1787 1930 3741 4035 4090
4878 9416 9989
5th Prize Rs.100/-
0481 0639 1187 1377 3945 4056 4524
8662 8800 9737
6th Prize Rs.50/-
0138 2113 3297 5171 6492 8010 9446
0395 2139 3419 5317 6555 8046 9646
0406 2191 3548 5351 6561 8058 9653
0452 2217 3616 5516 6588 8114 9749
0480 2374 3753 5665 6617 8126 9767
0532 2424 3841 5675 7019 8206 9782
0560 2577 3933 5802 7098 8272 9826
0897 2597 3969 5901 7261 8562 9902
1172 2668 4370 5961 7273 8597 9937
1174 2690 4489 6116 7277 8850 9955
1193 2773 4593 6159 7564 8890
1427 2913 4811 6180 7669 9048
1447 2955 4828 6185 7740 9174
1797 2986 5029 6329 7836 9301
1859 3162 5151 6435 7984 9387

DAY - VAIRAM SERIES Dr No:65
1st Prize Rs.50000/- 761177
2nd Prize Rs.7000/- 79177
3rd Prize Rs.3500/-
28266 39071 39156 39419 64521
68160 71396 72749 90401 97367
4th Prize Rs.200/-
2030 2304 3033 3503 4433 4629 6374
6540 8604 9295
5th Prize Rs.100/-
0849 1193 1675 3020 4431 6875 7537
8201 8409 8904
6th Prize Rs.50/-
0014 1475 3190 4419 6044 7914 9214
0074 1639 3399 4593 6226 7941 9323
0314 1774 3512 4846 6305 8176 9391
0340 1780 3537 4857 6317 8195 9618
0443 1792 3650 5135 6619 8205 9711
0747 2086 3692 5178 6633 8265 9830
0760 2145 4109 5186 6699 8345 9839
0936 2166 4141 5217 6838 8453 9868
0979 2330 4153 5417 7287 8588 9872
1016 2364 4208 5581 7305 8646 9970
1067 2393 4257 5622 7494 8882
1333 2659 4338 5703 7523 9036
1413 2677 4377 5835 7743 9137
1416 3097 4407 5871 7753 9148
1420 3108 4415 5957 7907 9193

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:01/10/23

DAY - NALLANERAM SERIES Dr No:206
1st Prize Rs.50000/- 621723
2nd Prize Rs.7000/- 86973
3rd Prize Rs.3500/-
09331 16375 20753 22208 33965
37002 55591 55813 58396 89293
4th Prize Rs.200/-
0135 0694 1396 2130 2431 4173 4446
4899 7926 8814
5th Prize Rs.100/-
0221 0275 0748 2483 4836 5249 5746
5945 7175 7213
6th Prize Rs.50/-
0057 1144 3202 4862 6177 7929 8709
0122 1248 3203 5261 6232 8015 8970
0195 1445 3675 5325 6406 8026 9101
0345 1609 3775 5392 6558 8064 9305
0488 1651 3810 5439 6599 8067 9430
0511 1892 3819 5498 6691 8110 9445
0520 1902 3907 5608 6719 8116 9454
0781 1971 3936 5694 6781 8209 9749
0784 1983 4267 5752 7026 8276 9889
0807 2299 4321 5791 7060 8302 9971
0820 2644 4410 5825 7102 8356
0962 2645 4515 5899 7267 8428
1101 2803 4592 5950 7289 8431
1103 2829 4746 5964 7551 8441
1125 2964 4799 6154 7923 8551

DAY - MANI SERIES Dr No:65
1st Prize Rs.50000/- 948858
2nd Prize Rs.7000/- 51407
3rd Prize Rs.3500/-
05228 07530 11365 14590 16672
19265 39162 78744 84547 98737
4th Prize Rs.200/-
1149 1415 2825 3033 4212 4715 5304
6199 9793 9842
5th Prize Rs.100/-
0312 2457 3317 4940 6468 7781 8354
8726 8762 9298
6th Prize Rs.50/-
0054 1349 2431 3931 5006 6929 8971
0066 1404 2487 3964 5016 6956 8980
0138 1482 2573 4234 5274 7019 9004
0168 1484 2585 4256 5296 7517 9067
0201 1513 2745 4336 5865 7553 9172
0292 1605 2815 4359 5883 7575 9211
0334 1624 2973 4403 5911 7659 9262
0483 1627 3040 4525 5960 7672 9291
0510 1805 3231 4578 6077 7874 9404
0723 1837 3327 4609 6134 8205 9572
0840 1948 3355 4651 6168 8314
0888 2045 3419 4720 6444 8540
0925 2113 3621 4845 6485 8564
0994 2196 3652 4930 6521 8815
1263 2295 3788 4955 6812 8870

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:01/10/23

DAY - KUMARAN SERIES Dr No:206
1st Prize Rs.50000/- 155307
2nd Prize Rs.7000/- 47922
3rd Prize Rs.3500/-
17515 22908 27173 32047 58847
59129 77229 80242 83625 84650
4th Prize Rs.200/-
0712 0764 2238 6329 6525 6534 7431
8348 8998 9108
5th Prize Rs.100/-
0489 0602 2406 2971 4341 4906 7816
8130 8313 9313
6th Prize Rs.50/-
0013 1715 2890 4155 6234 7635 9013
0501 1746 2981 4193 6265 7647 9098
0526 1766 3045 4218 6295 7667 9306
0659 1780 3246 4526 6319 7737 9347
0713 1870 3472 4815 6334 7859 9481
0789 2135 3474 4890 6465 7999 9490
0890 2245 3709 5177 6629 8188 9552
0924 2268 3746 5195 6860 8432 9811
0948 2329 3873 5287 7149 8525 9903
1281 2399 3884 5345 7204 8575 9936
1358 2561 3916 5528 7325 8672
1437 2588 3917 5545 7359 8677
1517 2696 4001 5843 7379 8759
1615 2706 4031 5923 7385 8907
1660 2722 4048 6051 7417 8933

DAY - VISHNU SERIES Dr No:206
1st Prize Rs.50000/- 748426
2nd Prize Rs.7000/- 83100
3rd Prize Rs.3500/-
01534 09351 16822 19881 31866
55411 64802 72249 79260 96947
4th Prize Rs.200/-
0479 1230 1634 1794 1970 5458 6087
6192 6713 7320
5th Prize Rs.100/-
1355 1385 3333 4568 5011 7977 8354
9026 9155 9330
6th Prize Rs.50/-
0086 2058 4527 5409 6463 7872 9410
0241 2071 4534 5412 6540 7889 9528
0278 2097 4797 5434 6632 7922 9654
0312 2363 4860 5472 6710 7999 9695
0625 2371 5003 5573 6714 8037 9698
0751 2458 5046 5960 6778 8173 9727
0980 2947 5072 5999 6823 8234 9791
1288 3793 5176 6013 6951 8243 9845
1333 3916 5212 6064 7035 8439 9884
1338 3930 5252 6140 7099 8513 9927
1706 4027 5276 6296 7530 8525
1717 4062 5288 6314 7589 8743
1748 4192 5297 6382 7605 8814
1766 4359 5322 6415 7761 9126
1872 4493 5357 6436 7859 9203

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:01/10/23

SWARNALAXMI SERIES Dr No:206
1st Prize Rs.50000/- 173205
2nd Prize Rs.7000/- 95611
3rd Prize Rs.3500/-
16653 27218 27724 38174 38996
49802 51514 62330 73970 84556
4th Prize Rs.200/-
0451 0952 2139 4250 5071 6067 6319
7409 8541 9141
5th Prize Rs.100/-
0404 0642 2112 3207 5636 6010 7834
8837 8936 9214
6th Prize Rs.50/-
0125 1817 3178 4826 6134 7135 8644
0155 2035 3286 4917 6277 7244 9178
0177 2107 3397 5042 6329 7361 9367
0227 2282 3520 5175 6332 7383 9499
0269 2289 3767 5240 6370 7385 9714
0479 2310 3985 5369 6387 7559 9762
0483 2492 4283 5390 6501 7567 9798
0644 2563 4362 5448 6576 7676 9800
0861 2777 4456 5546 6634 7743 9940
0926 2792 4480 5620 6789 7831 9989
0994 2840 4535 5664 6818 7869
1100 3059 4584 5831 6828 8078
1168 3098 4669 6015 6853 8125
1593 3130 4715 6038 6919 8175
1693 3137 4805 6113 7134 8357

DAY - LION SERIES Dr No:65
1st Prize Rs.50000/- 315535
2nd Prize Rs.7000/- 59490
3rd Prize Rs.3500/-
15632 26599 37382 48421 59722
61550 61887 72796 83913 94519
4th Prize Rs.200/-
0417 0618 4113 4382 4608 4671 5297
6659 6789 7437
5th Prize Rs.100/-
1875 2008 2216 2868 3484 3617 3725
3961 5500 7321
6th Prize Rs.50/-
0022 1935 3843 5233 6499 7887 8902
0043 1985 3964 5258 6502 7932 8966
0120 2136 4015 5354 6514 7941 9375
0275 2184 4078 5415 6520 7953 9381
0749 2260 4203 5430 6604 7972 9537
0887 2415 4246 5587 6692 8239 9552
1094 2436 4364 5638 7122 8247 9591
1154 2444 4505 5650 7145 8302 9710
1580 2714 4516 5655 7198 8340 9965
1619 3044 4528 5778 7348 8368 9998
1704 3106 4629 5785 7461 8380
1717 3167 4844 5875 7508 8390
1774 3290 4857 6096 7563 8398
1888 3692 4918 6260 7573 8684
1927 3808 4967 6437 7681 8854

# గోల్కొండపై కాషాయం జెండా ఎగురవేస్తాం..

### బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్‌ది ఒక్కటే డీఎన్ఏ

### తెలంగాణలో అభివృద్ధి పనులకు ప్రారంభానికి ప్రధాని వస్తే సీఎంకు తీరిక లేదు..

### కెసిఆర్ మాటలు కోటలు దాటుతాయి..అడుగు ఫాంహౌస్ దాటదు..

### తెలంగాణలో నిజాం, రజాకార్ల పాలన..

### తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు జాతి గర్వించదగ్గ విషయం..

### భూత్పూర్ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 1, ప్రభాతవార్త :** ్ఒ సమ్మక్క -సారక్క పేరుతో గిరిజన విశ్వ విద్యాలం ఏర్పాటు చేయడం చాలా సంతోషాన్నిచ్చింది.. పసుపు రైతులు తమకు పసుకు బోర్డు కావాలని పోరాటాలు, ఉద్యమాలు చేశారు..అది బీజేపీ హయాంలోనే నెరవేరింది..తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు కేంద్రం అంగీరించడం తెలంగాణ జాతి గర్వించదగ్గ విషయం..బీజేపీ కార్యకర్తగా నేను గర్వపడుతున్నా" నని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్‌లోని అమిస్తాపూర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ నేడు ఎలా మారిందో ప్రజలు గమనించాలన్నారు. ఇంత దరిద్రపు ముఖ్యమంత్రిని, మోసపూరితమైన, అబద్దాలు మాట్లాడే ముఖ్యమంత్రిని తాను ఎప్పుడు చూడలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్లు తెలంగాణకు ఖర్చు చేస్తే కేసీఆర్ మాత్రం కేంద్రం ఏమీ ఇవ్వలేదంటూ అబద్దపు ప్రచారం చేస్తున్నారన్నారని చెప్పారు. రూ.1350 కోట్లతో ఎయిమ్స్ హాస్పిటల్ బిల్డింగ్‌కు శంకుస్థాపన సీఎం కేసీఆర్‌కు కార్యక్రమానికి రావడానికి తీరిక లేదన్నారు. రామగుండంలో రూ.6500కోట్లతో తెలంగాణ రైతులకు యూరియా పరిశ్రమ ప్రారంభిస్తే ప్రారంభానికి రావడానికి సీఎంకు తీరిక లేదన్నారు. ఎంఎంటీఎస్ ఫేజ్-2 ప్రారంభిస్తే ప్రధాని వస్తే సీఎంకు తీరికలేదన్నారు. రూ.425కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ఏర్పాటుకు ఫౌండేషన్ వేస్తే కేసీఆర్‌కు తీరికలేదన్నారు. రూ.30వేల కోట్లతో అనేక రైల్వే స్టేషన్లు అభివృద్ధి చేస్తే ముఖ్యమంత్రికి తీరికలేదన్నారు. ముఖ్యమంత్రి మాత్రం ఫాంహౌస్‌లోనే ఉంటాడని, ఆయన మాటలు కోటలు దాటుతాయని, అడుగు మాత్రం ప్రగతి భవన్ దాటదన్నారు. లక్ష కోట్లతో జాతీయ రహదారులు ప్రారంభిస్తే ప్రధాని మోడీ వచ్చినా మన ముఖ్యమంత్రికి మాత్రం తీరిక ఉండదన్నారు. తెలంగాణలో నిజాం, రజాకార్ల పాలన ఉందన్నారు. కాంగ్రెస్ కుంభకోణాల పార్టీ, అవినీతి పార్టీ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలవి కుటుంబ పాలన అని, రెండు పార్టీలకు గురువు మూర్ఖుడు అసదుద్దీన్ ఓవైపీ అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు అమ్ముడుపోతారని, బీఆర్ఎస్‌కు ఓటేస్తే మజ్లిస్‌కు ఓటిసినట్లేనని, ఆ మూడు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనన్నారు. హైదరాబాద్‌లోని గోల్కొండపై కాషాయం జెండా ఎగురవేయాలని, కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పంపించాలన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 02-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
తదియ ఉ.7.36, భరణి సా.6.24,
వర్జ్యం లేదు. దు.మ.12.20-1.08,
2) మ.2.44-3.31
శుభసమయం - లేదు,
రాహుకాలం - ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** వృత్తి,ఉద్యోగాల పరంగా అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ వైపు మొగ్గు చూపుతారు.

**వృషభం :** వ్యాపారస్తులకు ఆర్థిక ప్రయోజనాలు బాగుంటాయి. రహస్య చర్చలు మంతనాలను సాగిస్తారు.

**మిథునం :** మీ మాటలకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన బాధ్యతలను నిర్వహిస్తారు.

**కర్కాటకం :** కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిణమించే సూచనలున్నాయి.

**సింహం :** ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి. నిష్కారణమైన కలహాలకు మౌనమే శరణ్యం.

**కన్య :** ఆవేశానికన్నా ఆలోచనకు ప్రాధాన్యతనిస్తారు. చెల్లింపులను సకాలంలో చెల్లించగలుగుతారు.

**తుల :** రాజకీయ వ్యవహారాలకు అనుకూలంగా ఉంటుంది. వాగ్వివాదాలకు చోటు కల్పించరు.

**వృశ్చికం :** వాయిదా పడుతూ వస్తున్న కార్యక్రమాలు సానుకూల పడే సూచనలున్నాయి.

**ధనుస్సు :** వీసా, పాస్‌పోర్ట్ అంశాలు కలిసి వస్తాయి. ప్రత్యర్థివర్గంపై విజయం సాధిస్తారు.

**మకరం :** వినూత్నంగా ఆలోచనలు సాగిస్తారు. స్థిరాస్తుల తాలూకా వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి.

**కుంభం :** పేరు ప్రఖ్యాతలను కలిగి ఉంటారు. మీలోని ప్రతిభా పాటవాలు వెలుగు చూస్తాయి.

**మీనం :** ఆర్థికస్థితిగతులు మెరుగ్గా ఉంటాయి. భాగస్వామ్య వ్యాపారాలలో పెట్టుబడులు పెడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కుప్పం అభివృద్ధి ప్రదాత చంద్రబాబే: సురేష్‌బాబు

## చంద్రబాబుకు మద్దతుగా వృత్తి నిపుణుల భారీ ర్యాలీ



కుప్పంలో చంద్రబాబుకు మద్దతుగా ర్యాలీ నిర్వహిస్తున్న వృత్తి నిపుణులు

**కుప్పం, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** కుప్పం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ సిఎం చంద్రబాబునాయుడేనని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి డా॥ బిఆర్ సురేష్‌బాబు పేర్కొన్నారు. ఆదివారం కుప్పంలో వైద్యులు, న్యాయవాదులు, మేధావులు, ఐటి రంగంకు చెందిన వారు పెద్ద ఎత్తున చంద్రబాబుకు మద్దతుగా పాతపేట చెరువు కట్టనుంచి బిసిఎన్ రిసార్ట్ దాకా భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన వృత్తి నిపుణుల సంఘీభావ సభలో డా॥ సురేష్‌బాబు మాట్లాడారు. 1989 ప్రాంతంలో కుప్పం అంటే మారుమూల ప్రాంతంగా ఉండేదని ఈ ప్రాంతంలో ఉద్యోగాలు చేయాలంటే కూడా ముందు కువచ్చేవారు కాదన్నారు. కేవలం సింగిల్ రోడ్ ఉండేదన్నారు. అలాంటి కుప్పం నియోజకవర్గంను చంద్రబాబునాయుడు అన్ని విధాలా అభివృద్ధి చేసి కుప్పాన్ని ప్రయోగశాలగా మార్చేశారన్నారు. రోడ్లు, స్కూళ్లు, కళాశాలలు, తాగునీటి ట్యాంకులు, మౌలిక వసతులు ఇలా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఇజ్రాయిల్ టెక్నాలజీని కుప్పం నుంచేప్రారంభించారన్నారు. నేడు కుప్పం ప్రాంతంలో ఎంతోమంది విద్యావేత్తలుగా ఎదిగి వివిధ రంగాల్లో స్థిరపడ్డారంటే అందులో చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. కుప్పానికి చెందిన వారునేడు దేశ, విదేశాల్లో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అందుకు చంద్రబాబు బాట వేశారన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం చంద్రబాబు పరితపిస్తారన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్ట్ చేసి జైలులో వేయించారన్నారు. వైకాపా ప్రభుత్వం చంద్రబాబుపై క క్షతోనే ఇలా చేసిందని ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవడం ఖాయమన్నారు. కుప్పం ప్రజల ముద్దుబిడ్డ అయిన చంద్రబాబుకు కుప్పం ప్రజలు మద్దతుగా నిలవడం హర్షణీయమన్నారు. చెన్నై, బెంగళూరు వంటి నగరాల నుంచి వచ్చి ఈకార్యక్రమంలో పాల్గొనడ ం పట్ల వారిని అభినందించారు. కార్యక్రమంలో కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత గోపీనాథ్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్,మాజీ ఎంపిపి డా॥ వెంకటేష్, డికెపల్లి మణి, జాకీర్, డివి భాస్కర్, బాలాజీ, మునెప్ప, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి ఆందోళనలను ప్రజలు నవ్వులాటగా తీసుకుంటున్నారు: మాజీ మంత్రి పేర్నినాని

### లంచాలు తిని, కంచాలు మోగిస్తారా!



**విజయవాడ,అక్టోబరు1,ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు మొక్కుబడిగా నిర్వహించిన కంచాలు, మోత కార్యక్రమం అపహాస్యంగా మారిందని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) వ్యాఖ్యానించారు. అనేక మంది ఈ కార్యక్రమాన్ని వినోదం కోసమ న్నట్లుగా కామెంట్లు చేసారన్నారు.వీటిని చూసైనా దొంగతనాన్ని గొప్పగా చిత్రీకరించుకోవాలంటే పరిణామాలు ఎలా బెడిసి కొడతాయో టీడీపీ తెలుసుకోవాలన్నారు.ఈ రాష్ట్ర ప్రజలు, ఆఖరి టీడీపీ కార్యకర్తలు స్కిల్ స్కామర్ అని నమ్ముతున్నారన్నారు. ఆది వారం వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నాని మీడియాతో మాట్లాడుతూ చేసిన పాపాలకు చంద్రబాబు శిక్షఅనుభవించక తప్పదన్నారు. కాపులకు రిజర్వేషన్ ఇస్తామని మోసం చేసిన చంద్రబాబు ఆ అంశంపై ముద్రగడ పద్మనాభం దీక్షకు దిగితే ఆయన్ను,ఆయన కుటుంబాన్ని వేధించిన పెద్దశాడిస్టు చంద్రబాబు అన్నారు. చంద్రబాబు జైలుకెళ్తే టీడీపీ నాయకులు ఎవ్వరికి బాధలేదన్నారు.నిరసన కార్యక్ర మాలను కేవలం రాజకీయ కార్యక్రమాలుగా మాత్రమే చేసారన్నారు. లంచాలు తిని కంచాలు మోగిస్తారాఅన్నారు.చంద్రబాబు జనం సొమ్ము తిన్నారని ప్రజలు భావిస్తున్నారన్నారు.అందుకే నిరసన కార్యక్రమాల్లో ఎవ్వరు పాల్గొనడం లేదనన్నారు. చంద్రబాబుపై పెట్టినవి అక్రమకేసులైతే ఎందుకు న్యాయస్థానాలు అనుకూల తీర్పులు రావడంలేదన్నారు..అమరావతి స్కాం,ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కాంలో భారీగా వెనకేసు కున్నారన్నారు.చంద్రబాబు జైలులో ఉంటే లోకేష్ ఢిల్లీ వెళ్ళిపోయారన్నారు. టీడీపీ కార్యకర్తలు కేసులుపెట్టించుకోవాలని లోకేష్ పిలుపు నిచ్చారన్నారు. చంద్రబాబుపై కేసులుఉంటే లోకేష్‌ఎందుకు లాయర్ల చుట్టూ తిరుగుతున్నారని నాని ప్రశ్నించారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే ప్రత్యేక రైళ్లు నవంబర్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 1 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే పలు ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నుంచి నవంబర్ ఆఖరి వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి మంత్రాలయం వెళ్లే నెంబర్ 07411 పాసింజర్‌ను నవంబర్ 30 వరకు, మంత్రాలయం నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07412 పాసింజర్‌ను డిసెంబర్ 01 వరకు పొడిగించారు. అలాగే ప్రతి సోమ, బుధ, శుక్ర, శని, వారాల్లో కాకినాడ టౌన్ నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 07445 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 02 నుంచి నవంబర్ 29 వరకు, ప్రతి మంగళ, గురు, శని, ఆదివారాల్లో లింగంపల్లి నుంచి కాకినాడ టౌన్‌కు వెళ్లే నెంబర్ 07446 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 03 నుంచి నవంబర్ 30 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి అకోల వెళ్లే నెంబర్ 07605 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి నవంబర్ 24 వరకు, ప్రతి ఆదివారం అకోల నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07606 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు పొడిగించారు. ప్రతి శుక్రవారం విజయవాడ నుంచి నాగర్ సోల్ వెళ్లే నెంబర్ 07698 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 06 నుంచి నవంబర్ 24 వరకు, ప్రతి శనివారం నాగర్ సోల్ నుంచి విజయవాడకు బయల్దేరే నెంబర్ 07699 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు పొడిగించారు. ప్రతి శనివారం హైదరాబాద్ నుంచి నర్సాపూర్‌కు బయల్దేరే నెంబర్ 07631 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 07 నుంచి నవంబర్ 25 వరకు, ప్రతి ఆదివారం నర్సాపూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07632 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు, ప్రతి ఆదివారం మచిలీపట్నం-సికింద్రాబాద్- మచిలీపట్నంల మధ్య తిరిగే నెంబర్ 07185/86 ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈ నెల 08 నుంచి నవంబర్ 26 వరకు, ప్రతి సోమవారం హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07643 ఎక్స్‌ప్రెస్‌ను ఈనెల 09 నుంచి నవంబర్ 27 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07644 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 10 నుంచి 28 వరకు పొడిగించారు. ప్రతి గురువారం హైదరాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07509 మరో ఎక్స్‌ప్రెస్ సర్వీసును ఈ నెల 12 నుంచి నవంబర్ 30 వరకు, ప్రతి శుక్రవారం తిరుపతి నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07510 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 13 నుంచి డిసెంబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి ఆదివారం తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07481 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి నవంబర్ 26 వరకు, ప్రతి సోమవారం సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07482 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు, ప్రతి ఆది, సోమ, బుధ, శుక్రవారాల్లో మచిలీపట్నం నుంచి ధర్మవరం వరకు బయల్దేరే నెంబర్ 07095 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 15 నుంచి నవంబర్ 29 వరకు, ప్రతి సోమ, మంగళ, గురు, శనివారాల్లో ధర్మవరం నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 07096 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి నవంబర్ 30 వరకు పొడిగించారు. ప్రతి సోమవారం పూర్ణా నుంచి తిరుపతికిబయల్దేరే నెంబర్ 07609 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 16 నుంచి నవంబర్ 27 వరకు, ప్రతి మంగళవారాల్లో తిరుపతి నుంచి పూర్ణాకు బయల్దేరే నెంబర్ 07610 ఎక్స్‌ప్రెస్‌ను, ఖాజీపేట-తిరుపతి-ఖాజీపేటల మధ్య తిరిగే నెంబర్ 07091/92 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల 17 నుంచి నవంబర్ 28 వరకు పొడిగించారు.

## ఓపెన్‌స్కూల్స్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

**విజయవాడ,అక్టోబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశలో సార్వత్రిక విద్య పీఠంలో (ఓపెన్‌స్కూల్) ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది.2023-24 విద్యాస ంవత్సరానికి గాను ప్రవేశాలకు అనుగుణంగా ఈ నోటిఫికేషన్ జారీ అయింది.ప్రభుత్వం కల్యాణమస్తు,షాదీ తోఫాలకు కనీస అర్హతగా 10వ తరగతిని అమలు చేస్తోంది.పలు ప్రభుత్వం ఉద్యోగాలు,ఉపాధి అవకాశాలకు కనీస అర్హతగా టెన్త్,ఇంటర్‌లను చేసింది.అందువలన ఇటువంటి వారికి అందుబాటులో విధంగా సార్వత్రిక విద్యను గతంలో కన్నా మెరుగ్గా తీసుకుని వచ్చింది.టెన్త్,ఇంటర్‌లో ప్రవేశాలు కల్పిస్తుంది.ఈ కోర్సులకు సంబంధించి టెన్త్‌కు రూ.100 ఇంటర్‌కు రూ.200లు రిజిస్ట్రేషన్ ఫీజుగా నిర్ణయించింది. పదో తరగతి ప్రవేశానికి జనరల్ అభ్యర్థులు రూ.1300లు,మిగతా వారు రూ.900లు,ఇంటర్ ప్రవేశాలకకు జనరల్ కేటగిరి వాళ్ళు రూ.1400లు,మిగతావారు రూ.1100 చెల్లించాల్సి వుంటుంది.ఈ కోర్సులను సంబంధించిన వివరాలను గ్రామ సచివాలయాలు,ప్రభుత్వ పాఠశాలలు, మండల,డివిజన్ విద్యాశాఖాధికారుల కార్యాలయాల వద్ద అందు బాటులో ఉంచుతున్నారు.ఈ కోర్సులకు సంబంధించిన స్టడీ మేటిరియల్,పరీక్షా విధానాలు అడ్మిషన్ల సమయంలో అందజేస్తారు.ఇక ఈ కోర్సులు పూర్తి చేసిన వారు తదనంతరంవిద్యాకోర్సుల చేయడానికి.ఉద్యోగ అవకాశాలు పొందడానికి అర్హులు. సార్వత్రిక విద్యకు సంబంధించి అధ్యయన కేంద్రాలు అందుబాటులో ఉంటాయి.

# పార్టీలకతీతంగా వాడవాడల్లో స్వచ్ఛ భారత్



2కె రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న సత్యనారాయణ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి దివ్య క్షేత్రంలో రాజకీయాలకు అతీతంగా భారత ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు 'స్వచ్ఛభారత్-స్వచ్ఛతహిసేన' కార్యక్రమాలను వాడ వాడల్లో నిర్వహించారు.ఉదయం మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు సారథ్యంలో కాసాగార్డెన్ సెంటర్ నుంచి బైపాస్‌రోడ్డు ఆర్చి వరకు ఏక్ గంట-ఏఖ్ తారీఖ్ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగాజీవించాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు నిచ్చారు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన డివైడర్‌లో పెరిగిన పిచ్చిమొక్కలు, ముళ్ళ పొదలను తొలగించారు. గడ్డి చెత్తా చెదారాన్ని తొలగించారు.ఈ కార్యక్రమాల్లో డిఇఇ లలితా, ఎఇఇ సాయి సింధూ,శానిటరీ ఇన్స్‌పెక్టర్ ఇ.శ్రీనివాసులు, యన్ బాలకృష్ణ, పి.రవికాంత్ పారిశుధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బిజెపి సారథ్యంలో . . .:** శ్రీకాళహస్తిలోని మహిమాన్విత మైన శ్రీకాళహస్తీశ్వరాలయం సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమాలను జిల్లా అధ్యక్షుడు బెస్త చంద్రప్ప సారథ్యం స్వచ్ఛ భారత్-స్వచ్ఛతహి సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిధిగా రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జి కోలా ఆనంద్ హాజరయ్యారు. గాలిగోపురం చుట్టూ పరిసరాలను శుభ్రం చేసారు.జాతి పిత గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ నియోజకవర్గంలో కో కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుప్పాప్రసాద్, రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ కో కన్వీనర్ సొట్ట కుమార్,రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గసభ్యురాలు చాగణం శైలజల సారథ్యంలో కార్యక్రమాలను నిర్వహించారు.పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు సారథ్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. **ఐఐటి సారథ్యంలో సేవలు:** ఏర్పేడులో స్థాపించిన తిరుపతి ఐఐటి సారథ్యంలో ఆదివారం కళాశాల క్యాంపస్, శ్రీకాళ హస్తి రైల్వే స్టేషన్, పరిసరాల్లో సేవా కార్యక్ర మాలను నిర్వహించారు. ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ పర్యవేక్షణ లో సుమారు వెయ్యి మంది విద్యార్థులు, అధ్యాపకులు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మన పరిసరాలుమనం శుభ్రంగా ఉంచుకోవటంలో తప్పు లేదన్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఎదురు చూడక మన పనులు మనం చేసుకోవటం మంచిదన్నారు. విద్యార్థులు చదు వులతో పాటు సామాజిక కార్యక్రమాల్లో భాగస్వాములైతే ఎంతో తృప్తి ఉంటుందన్నారు.సమాజం మనకు ఏం చేసిందనేది కాదు మనం సమాజానికి ఏం చేసామన్నది ప్రశ్నించుకో వాలన్నారు.ఏర్పేడులో ఐఐటి నిర్మాణంతో ఓ కొత్తప్రపం చం వెలసిందని సత్యనారాయణ అన్నారు.ప్రతి అంశంలోనూ ఐఐటిముందుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తిరుపతి ఐఐటికి మంచిపేరు తీసుకురావటానికి ప్రతి ఒక్కరుసహకరించాలని పిలుపు నిచ్చారు.2కే రన్ కార్యక్ర మాలను డైరెక్టర్ సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు.


మంచాలమ్మకు మొక్కులు తీర్చుకుంటున్న జడ్జి రాజశేఖరరావు

## రాఘవేంద్రస్వామి సన్నిధిలో ఎపి హైకోర్టు జడ్జి

**మంత్రాలయం,అక్టోబర్ 1,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై ఏపి హైకోర్టు జడ్జి రాజశేఖర్‌రావు ఆదివారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.వీరివెంట మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి, సిఐ శ్రీనివాసులు,ఎస్ఐ వేణు గోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు సీఎంగా ఉంటే రైతులకు న్యాయం జరిగేది

### ఈ ప్రభుత్వంలో రైతుల కష్టాలు వినేవారు లేరు

### అందుకే చంద్రబాబుకు రైతులు కూడా మద్దతు తెలపాలి

### ఆయన అక్రమ అరెస్టుపై మీరు కూడా పోరాటంలోకి రావాలి

### రైతులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు


రైతులకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి సునీత

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో :** వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల బాధలు పట్టించుకునే వారే లేకుండా పోయారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రామగిరి మండలంలో పంటలను ఆమె పరిశీలించారు. శ్రీహరిపురం గ్రామ సమీపంలో రైతు పొట్టే నాగభూషణం సాగు చేసిన వేరుశనగ పొలాన్ని ఆమె పరిశీలించారు. పంట దిగుబడులు, ధరలు, ప్రభుత్వ సాయం గురించి ఆరాతీశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందకపోయినా,నెలల క్రితం వరకు ధరలు బాగా ఉన్నాయని, కౌలుకు తీసుకుని వేరుశెనగ సాగు చేశామన్నారు. ఇప్పుడు దిగుబడి బాగున్నా ధరలు తగ్గాయని, నాణ్యత కూడా తగ్గిందన్నారు. మరోవైపు ఇన్‌పుట్ సబ్సిడి, క్రాప్ ఇన్సురెన్స్ కూడా సరిగా అందడం లేదని మాజీ మంత్రి సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడి, ఇన్సురెన్స్ కేవలం కొంత మందికి మాత్రమే అరకొరగా ఇచ్చి అందరికీ న్యాయం చేశామంటున్నారని విమర్శించారు. గతంలో చంద్రబాబునాయుడు రైతులకు ఏ కష్టంవచ్చినా ఆదుకునే వారన్నారు. అందుకే రైతులంతా బాబు మరోసారి ముఖ్యమంత్రి కావాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుపై రైతులు కూడా స్పందించాలన్నారు. పొలాల్లో ఉన్న రైతులకు బాబుతోనేను కరపత్రాలను పంపిణీచేశారు. 9261292612కి మిస్డ్ కాల్ ఇచ్చి బాబుకి మద్దతు తెలపాలని రైతులను కోరారు.

ఆయన ఎలాంటి తప్పు చేయకపోయినా అక్ర మంగా కేసులు పెట్టి జైలుకు పంపారన్నారు. 74 ఏళ్ల వయస్సులో ఆయన్ని ఇబ్బదులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి దుర్మార్గ నాయకులపై పోరాడేందుకు రైతులు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# జగన్ పతనం పంచాయతీల నుండే మొదలు

### సైకో పాలనలో గాడితప్పిన గ్రామస్వరాజ్యం

### ఏకగ్రీవ పంచాయతీలకు ఇచ్చిన హామీలు గాలికి

### రేపల్లె టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



**అమరావతి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ పరిపాలనలో మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కుప్పకూలుతోందని, గ్రామాభివృద్ధి గాడితప్పిందని బాపట్ల జిల్లా రేపల్లె తెదేపా ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు..గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, వీధిదీపాల ఆధునీకరణ, మంచినీటి సమస్య పరిషానకరం, క్లోరినేషన్, చివరకు బ్లీచింగ్ చల్లటానికి కూడ పంచాయతీల్లో నిధులు లేని పరిస్థితిని జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారన్నారు. మంచినీటికుళాయిలు చెడిపోతే కనీసం కొత్త ట్యాప్ వేసే పరిస్థితి కూడా లేదని పరిస్థితి గ్రామా ల్లో నెలకొందన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న నిధులను వాటాల ప్రకారం స్థానిక సంస్థలకు అందించాల్సిన వాటిని దారి మళ్లించటం రాజ్యాంగ విరుద్ధమన్నారు. అయినప్పటికీ జగన్‌రెడ్డివైకాపా ప్రభుత్వం రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడి గ్రామీణాభివృద్ధిని క్రమక్రమంగా కుప్పకూలుస్తోందని అన్నారు. రాజ్యాంగం ప్రకారం పంచాయతీలకు చేరాల్సిన ఆర్థిక సంఘం నిధులను ఇతర అవసరాలకు మళ్లించటంతోపాటు పారిశుధ్య సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితిలోకి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టువంటి అధికశాతం పంచాయతీలు వచ్చాయన్నారు. జగన్‌రెడ్డి అధికారాన్ని అడ్డుగాపెట్టుకుని, వ్యవస్థలను పావులుగా వాడుకుని, ప్రతిపక్షాలపై నిర్బంధాలు, ఆంక్షలు విధించి అనేక పంచాయతీలను ఏకగ్రీవంగా గెలుపొందేలా చేశారన్నారు.. ఏకగ్రీవంగా గెలిచిన పంచాయతీలకు జగన్‌మోహన్‌రెడ్డి హామీల వర్షం కురిపించారని, కానీ నేటికీ, ఒక్క హామీ కూడ నెరవేర్చలేదన్నారు.. వైకాపా సర్పంచ్‌లకు ఎదురు ఎవరూ నామినేషన్లు వేయకుండా బెదిరింపులకు పాల్పడి నిరంకుశంగా వైకాపా ప్రభుత్వం వ్యవహరించిందని దుయ్యబట్టారు. కొన్ని పంచాయతీల్లో ఎన్నికలకు అధికారులను అడ్డుపెట్టి ఏకపక్షంఆ వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారన్నారు. వైకాపా నిరంకుశ విధానాలను నిలదీసిన ప్రతిపక్ష నాయకులను చంపటానికి పిల్లసైకోలను జగన్ మోహన్‌రెడ్డి ఉసిగొల్పారన్నారు. జగన్‌రెడ్డి పాలనలో గెలిచిన వైకాపా సర్పం చ్‌లు గ్రామానికి ఏదేదో చేసేద్దాం అని భావించి.. నేడు ఏమీ చేయలేక, గ్రామంలోతలెత్తుకు తిరగలేని పరిస్థితుల్లో ఉన్నారని 'అనగాని' చెప్పారు. సర్పంచ్‌లు వైకాపా నుంచి గెలిచినందుకు గ్రామప్రజల సమక్షంలో చెప్పులతో కొట్టుకుని తమను తాము శిక్షించుకుంటున్నారని తెలిపారు. పారిశుధ్య సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితుల్లో సర్పంచ్‌లే ఇంటింటికీ వెళ్లి చెత్తసేకరించే పరిస్థితిని జగన్‌మోహన్‌రెడ్డితీసుకొచ్చారన్నారు.. కేంద్ర ప్రభుత్వం 14,15వ ఆర్థిక సంఘం నుంచి ఇచ్చిన నిధులు రూ. 8,600 కోట్లను జగన్‌మోహన్‌రెడ్డి దారిమళ్లించారన్నారు.. పంచాయతీలకు బులుగు రంగులు వేసేందుకు,విదేశాలు వెళ్లేందుకు విలాసవంతమైన విమానాలకోసం నిధులు వెచ్చిస్తున్న జగన్ పంచాయతీలకు మాత్రం నిధులు ఇవ్వకపోవటం దుర్మార్గం అన్నారు.. తాడేపల్లి ప్యాలెస్‌కు రోడ్డు వేసేందుకు ఉన్న శ్రద్ధ పంచాయతీల్లో రోడ్లు వేయటంపై లేదన్నారు.. సర్పంచ్‌లకు జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల అమలుపై నోరెత్తిన సర్పంచ్‌లపై వైకాపా నాయకులు నిరంకుశంగా బెదిరింపులకు దిగుతున్నా రన్నారు. తమకు జరిగిన అన్యాయంపై ఏపి సర్పంచ్‌ల సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిలకలపూడి పాపారావు, నరేంద్ర తమ పదవులకు రాజీనామా చేయటం పట్ల తెలుగుదేశం పార్టీ హర్షం వ్యక్తం చేస్తోందన్నారు.. జగన్‌రెడ్డి ఏకపక్ష వైఖరి, నిరంకుశ విధానాలపై సర్పంచ్‌లు తిరుగుబాటు వైకాపా ప్రభుత్వ పతనానికి తొలిమెట్టు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సర్పంచ్‌లు అంతా తమకు జరుగుతున్న అన్యాయంపై జగన్‌రెడ్డిని గళమెత్తి ప్రశ్నించాలని పిలుపునిస్తున్నామని అన్నారు. వైకాపా ప్రభుత్వ నిర్బంధాలు,నిరంకుశ విధా నాలను ఎదిరించి ప్రజాస్వామ్యయుత రాష్ట్రాన్ని నెలకొ ల్పటానికి కంకణబద్ధులు కావాలని కోరుతున్నామని ఎమ్మెల్యే 'అనగాని' పేర్కొన్నారు.


శాన్‌ఫ్రాన్సికోలో ఎన్నారై టిడిపి, జనసేన ఆధ్వర్యంలో 'ఛలో ఇండియన్ కాన్సులేట్' నిర్వహించిన చిత్రం

### అమెరికాలో ఎన్నారై టిడిపి-జనసేన ఆధ్వర్యంలో

## 'ఛలో ఇండియన్ కాన్సులేట్'

### చంద్రబాబు అరెస్టుపై ఖండన

### డిప్యూటీ కాన్సల్ జనరల్ ఆఫ్ ఇండియా, శాన్‌ఫ్రాన్సిస్కోకు వినతి

**అమరావతి, అక్టోబర్ 1, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధ్యక్షుడు, ఎపి మాజీ సిఎం చంద్రబాబునాయుడు అరెస్టును వ్యతిరేకిస్తూ ఇరు తెలుగు రాష్ట్రాలతోపాటు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు జరుగతున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికాలో ఎన్నారై టిడిపి-జనసేన ఆధ్వర్యంలో 'ఛలో ఇండియన్ కాన్సులేట్' కార్యక్రమాన్ని నిర్వహించారు. బే ఏరియాలోని ఎన్నారైలు డిప్యూటీ కౌన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా శాన్‌ఫ్రాన్సిసోకు వినతి పత్రం అందజేశారు.. అమెరికాలోని పలు ప్రాంతాల్లో ఎన్నారైలు పలు రకాలుగా నిరసనలు వ్యక్తం చేవారు. ఇక టిడిపితో జనసేన కూడ పొత్తుపెట్టుకోవటంతో తెలుగు తమ్ముళ్లకు జనసైనికులు కూడ తోడై నిరసనలు చేస్తున్నారు.. ఈ నేపథ్యంలోనే అమెరికాలో ఎన్నారై టిడిపి-జనసేన సంయుక్తంగా ఛలో ఇండియన్ కాన్సులేట్, శాన్ ఫ్రాన్సిస్కొ కార్యక్రమాన్ని నిర్వహించాయి..ఈసందర్భంగా ఎన్నారైలు అందజేసిన వినతిపత్రాన్ని భారత ప్రభుత్వానికి, హోంశాఖా మంత్రికి పంపుతానని డిప్యూటీ కాన్సుల్ తెలిపారు. ఈవారం నిరసనల్లో భాగంగా ఎన్నారై టిడిపి, జనసేన సంయుక్తంగా ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. ఎన్నారై టిడిపి, ఎన్నారై జనసేన నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.'వి స్టాండ్ విత్ సిబిఎన్' అంటూ నినాదాలు చేశారు.'చంద్రబాబుకు మద్దతుగా ఆంధ్రాకు తరలిరావటానికి సంసిద్ధులమవుతున్నాం: టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎపి మాజీ మంత్రి, ఎమ్మెల్సీ నారా లోకేష్ పిలుపు మేరకు ఆదివారం వెరిబీ, మెల్బోర్న్ లో టిడిపి నాయకులు, కార్యకర్తలు మెల్బోర్న్‌లో ఎన్నారై లగడపాటి సుబ్బారావు, చంద్రబాబు అభిమానులు సుమారు 10 నిముషాలపాటు విపరీతంగా శబ్దాలు చేస్తూ విజిల్స్ వేస్తూ చంద్రబాబు అరెస్టును ఖండించారు. జైలులో ఉన్న చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమతమ విధులను పక్కనపెట్టి చంద్రబాబుకు మద్దతుగా ఆంధ్రాకు తరలిరావటానికి సంసిద్ధులమవుతున్నామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఆంధ్రరాష్ట్ర పోరాట స్ఫూర్తితో సాగాలి


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 1 ప్రభాతవార్త బ్యూరో :** ఉమ్మడి మద్రాసు నుంచి తెలుగువారు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం కొనసాగించిన పోరాటస్ఫూర్తితో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి, సామాజిక సాంస్కృతిక వికాసానికై ముందుకు సాగాలని వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం నగరంలో నిర్వహించిన ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ సమాలోచనలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉపకులపతి ఆచార్య కాడా రామకృష్ణరెడ్డి పేర్కొన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన యస్ యస్‌బిఎన్ కళాశాల కరస్పాండెంట్ పియల్‌యస్ రెడ్డి మాట్లాడుతూ అలనాటి త్యాగ పురుషుల ఆశయాల సాధనకు యువత మహత్తరమైన బాధ్యతతో ముందుకు సాగాలని, సరైన విద్యార్జనే అందుకు సాధనమని తెలిపారు. కార్యక్రమ సమన్వయకర్త ఫౌండేషన్‌కార్యదర్శి డా. అప్పిరెడ్డి హరినాథరెడ్డి మాట్లాడుతూ మద్రాసు నుంచి విడివడిన ఆంధ్ర రాష్ట్రమే నేడు మనుగడలో ఉన్నందున అక్టోబర్ ఒకటవ తేదినే రాష్ట్ర అవతరణ దినంగా ప్రస్తుతం ప్రకటించాలని, ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు కారణమైన శ్రీభాగ్ ఒప్పందం పరిగణలోకి తీసుకుని రాయలసీమ ప్రాంతంలో అధికార, అభివృద్ధి వికేంద్రీకరణ ఫలాలతోపాటు, సాగునీళ్లు, విద్యా పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మరోసారి తెలుగుజాతి విడి పోకుండా ఐక్యతతో సాగే పరిస్థి తులు కల్పించాలని సమాలోచనలో సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సమాలోచనలో భాగగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల సమర్పించి ఆయన త్యాగాన్నికొనియాడారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు రవీంద్రరాజు, మనోహర్, రాయలసీమ సమితరాజశేఖర్‌రెడ్డి, పాత్రికేయులు వన్నూర్‌సాబ్, కవులు రచయితలు మధురశ్రీ,మౌలాలి,రియాబ్ అహ్మద్, నబిరసూల్,అధ్యాపకులు రసూల్, ఉపాధ్యాయులు లోకన్న, నాగశేషరెడ్డి, అలీల్, అహ్మద్, కృష్ణవేణి పాల్గొన్నారు.

వార్త

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.

-ఐజక్ గోల్డ్‌బర్గ్

# మాటల్లోనే 'గాంధీయిజం'!

'కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా' అన్నాడో కవి. నిజమే గాంధీ మహాత్ముడు నేడు ఉండిఉంటే ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యం ఇలా ఏరులై పారి ఉండేదా అని అందరిని వేధిస్తున్న ప్రశ్న. సోమవారం అక్టోబరు రెండున దేశవ్యాప్తంగా గాంధీమహాత్ముని జయంతి జరుపుకుంటారు. ఛోటా నాయకుల నుంచి దేశ నాయకుల వరకు ఢిల్లీ, నుంచి గల్లీ వరకు ఎవరి స్థాయిలో వారు శ్రద్ధాంజలి ఘటిస్తుంటారు. ఆయన చూపే మార్గంలో నడవాలని దేశ ప్రజలకు పిలుపునిస్తారు. ఢిల్లీ మహాత్ముని సమాధి వద్దకు ప్రధాన మంత్రి, మంత్రులు, మాజీ మంత్రులు, ప్రతిపక్షనేతలు ఒకరేమిటి అందరూ వెళ్లి మహాత్ముని స్మరించుకొని శ్రద్ధాంజలి ఘటిస్తారు. హైదరాబాద్‌లో బాపూఘాట్‌కు పోయి రాష్ట్ర నాయకులు ఇదే కార్యక్రమాన్ని పెద్దఎత్తున నిర్వహిస్తారు. ఆయనే తమకు ఆదర్శమని, ఆయన చూపిన మార్గంలో నడుస్తున్నామని ప్రజలు ఆ మార్గంలోనే నడవాలని పిలుపునిస్తారు. ఈ ఒక్కరోజు మద్యం సేవించమని ప్రతిజ్ఞ చేసే నేతలు కూడా లేకపోలేదు. దీన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తూనే ఉన్నాం. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా ఒకటి, రెండు రాష్ట్రాలు తప్ప మద్యం విషయంలో మహాత్ముడు ఏం చెప్పాడు, ఏం చేస్తున్నారు? విధానాలు ఎలా రూపొందిస్తున్నారు? ఎలా అమలు చేస్తున్నారో ఒక్కసారి మననం చేసుకుంటే మన నేతల మనసులకే తెలుస్తుంది వాస్తవాలు ఏమిటో. నిజానికి మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం మద్యనిషేధం. ఆనాడు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిందేకాదు ఇతర పార్టీలు కూడా మద్యపానాన్ని దేశం నుంచి పారద్రోలాలనేదే సిద్ధాంతం, నినాదం. ప్రధానంగా అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో ఆమేరకు ఎన్నో తీర్మానాలు కూడా చేశారు. మద్యానికి బానిసలై, అనారోగ్యంపాలై కుటుంబాలు కుటుంబాలే రోడ్డునపడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుండి మద్యాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ కలలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఉన్న ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో దీన్ని అమలు చేశారు. ముఖ్యంగా మద్యపానం వల్ల జరిగే కష్టనష్టాల గురించి ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారుచేసేవారిపై ఉక్కుపాదం మోపడంలో ఆనాటి పాలకులు సమర్థవంతంగా వ్యవహరించారు. అప్పట్లో తాగుబోతులు అంటేనే సమాజంలో ఏమాత్రం గౌరవభావాలు ఉండకపోయేవి. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనున్నా, తాగి పదిమంది లోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులు అంటే ప్రజల్లో ఒకరకమైన హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులు విజయం సాధించారనే చెప్పొచ్చు. తాగుబోతులైన యువకులకు పెండ్లి కావడం కూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఆనాటి స్వచ్ఛంద సంస్థలు, పాలకులు, రాజకీయ పార్టీలు ఎంత త్రికరణశుద్ధిగా పనిచేశారో అర్థం చేసుకోవచ్చు. కానీ మారిన పరిస్థితులు, కలుషితమైన రాజకీయాలు 1960 ప్రాంతంలో నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. మద్య నిషేధం వల్ల ఎంతో ఆదాయం కోల్పోతున్నామనే వాదనను లేవదీశారు. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం వల్ల ఆదాయం అప్పట్లోనే యాభైకోట్ల రూపాయలకుపైగా ఉండడం, ఒకే రాష్ట్రంలో ఒకదగ్గర నిషేధం, మరొకచోట నిషేధం లేకపోవడం వంటి కారణాలు ఎన్నో తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తిపలికారు. దీంతో ఆనాడు రాష్ట్రప్రభుత్వం మద్యం ద్వారా వంద కోట్లకుపైగా ఆదాయాన్ని పెంచుకోగలిగింది. ఇక అంచెలం చెలుగా పెరుగుతూ ఇప్పుడు వేలాది కోట్లకు చేరుకున్నది. అన్నింటికంటే సులభ ఆదాయమార్గంగా పరిణమించింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోయింది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచిపనులు చేసినా, ఎంత డబ్బు వెదజల్లినా సారా, మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. ఒకదశలో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి మద్యం సిండికేట్లు పెరిగిపోయాయి. ఆ తర్వాత నెల్లూరు జిల్లాలో 1990లో బాధిత కుటుంబాలకు చెందిన మహిళలు ఉద్యమించడం వీరికితోడు కొందరు అధికారులు ఆనాడు కీలకబాధ్యతల్లో ఉన్న గవర్నర్ ఆయన సతీమణి లాంటి వారు కూడా మద్యానికి వ్యతిరేకంగా గళంవిప్పారు. తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డి 1994ఏప్రిల్ 1 నుండి సారాను నిషేధించి పాక్షికంగా మద్యానికి అనుమతులు ఇచ్చారు. ఆతర్వాత ఎన్నికల నినాదంగా మార్చుకున్న ఎన్టీఆర్ సంపూర్ణ మద్యనిషేధానికి శ్రీకారం చుట్టారు. ఇక దశల వారీగా తగ్గిస్తామని ఆ తర్వాత నేతలు హామీలిచ్చారు. తగ్గించడం అటుంచి దశలవారీగా పెంచుకుంటూపోతూనే ఉన్నారు. మద్యాదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. మద్యం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. పెరుగుతున్నరోడ్డు ప్రమాదాల్లో యేటా వేలాది మంది అసువులు బాస్తున్న విషయం తెలియంది కాదు. ఆదాయం పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతున్న మాట వాస్తవమే. కానీ ఎన్ని కుటుంబాలు ఈ మద్యం రక్కసి కోరల్లో చిక్కుకొని చితికిపోతున్నాయో ఒక్కసారి ఆలోచించాలి.

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్


# గాంధీజీ మార్గం ఆచరణీయం

**మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్ర్య ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్ర్యం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు.ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానా లు అమలుచేస్తూ,శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపిం చినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు.**



మేకిరి దామోదర్

ప్రపంచాన్ని అత్యంత ప్రభావితం చేసే పేరు ప్రఖ్యాతులు ఆర్జించాడు మహాత్మా గాంధీ. ఇదంతా అధికారంతోనో, ఆస్తిపాస్తులతోనో కాదు. కేవలం తాను నమ్మిన సత్యం, అహింస, సహాయ నిరాకరణ, శాంతిమార్గం ద్వారా భారతదేశానికి బ్రిటిష్ వలసవాదుల నుంచి విముక్తి కల్పించి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సాధించి పెట్టిన మహనీయుడు. మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ 1869 అక్టోబరు 2న గుజరాత్ లోని పోరుబందర్లో జన్మించారు. వీరి తల్లిదండ్రులు కరంచంద్ గాంధీ, పుత్లిబాయ్. గాంధీజీ భార్య కస్తూరిబా. 'నాలో ఏదన్నా పవిత్రత ఉందంటే దానికి కారణం మా అమ్మనే' అన్నాడు గాంధీ. ప్రేమ నిస్వార్థం, త్యాగం వంటి సుగుణాలను గాంధీజీ తన తల్లి నుండి పుణికి పుచ్చుకున్నాడు. వీరు బాల్యంలో రెండు నాటకాలు చూసినందువల్ల వాటి గాఢమైన ప్రభావం వీరిపై పడింది. వృద్ధులైన తల్లిదండ్రులను కావడిలో మోసిన శ్రవణుని భక్తి, సత్యాన్ని రక్షించేందుకు హరిశ్చంద్రుడు పడిన ఎన్నోకష్టాలు గాంధీజీ సున్నితమైన మనసును ప్రభావితం చేశాయి. ప్రాథమిక, మాధ్యమిక విద్యలో గాంధీజీ సాధారణ విద్యార్థి. వీరిలో విశేష గుణాలేమీ లేవు. 13వ యేటనే వీరికి బాల్య వివాహం కస్తూరిబాతో జరిగింది. ఆ తర్వాత చాలా సంపన్న కుటుంబాల పిల్లల్లాగా గాంధీజీ ఇంగ్లాండ్ వెళ్లి బారిష్టర్ చదివినారు. రెండు దశాబ్దాలకుపైగా అక్కడే ఉండిపోయారు. ఓ కంపెనీలో లాయర్ ఉద్యోగం కోసం దక్షిణాఫ్రికాకు వెళ్లాడు. అక్కడి ప్రవాస భారతీయుల హక్కుల కోసం, జాతి వివక్షపై పోరాడినాడు. స్వయంగా వర్ణ వివక్షను ఎదుర్కొని రైలుబోగి నుండి నెట్టి వేయబడిన గాంధీని స్వదేశానికి గోఖలే రప్పించారు.ఆ అవమాన భారం జాతీయ ఉద్యమస్ఫూర్తిని రగిల్చినది. భారత జాతి వీరికి ఘనస్వాగతం పలికింది. దాదా భాయి నౌరోజీ, గోపాలకృష్ణ గోఖలే, తిలక్ తదితరులు గాంధీ కన్నా వయసులో పెద్దవారు. వీరు తమదైన శైలిలో పరాయి పాలనపై స్వతంత్ర ఉద్యమాన్ని నడుపుతున్నారు. అయినా ఉద్యమ సారథ్యం గాంధీకి అప్పగించారు. నెహ్రూ, పటేల్, సరోజినీ, సుభాష్, భగత్, మౌలానా, అంబేద్కర్, లాల్‌బహదూర్ శాస్త్రి తదితరులు ఈయన కన్నచిన్నవారు. ఉద్యమాలలో అతివాద, మితవాద ధోరణుల భిన్న భావజాలలను, రెండు తరాలను కలుపుకొనిపోయే మార్గ నిర్దేశకత్వంతో తనవైపునకు తిప్పుకొని ఆత్మ విశ్వాసంతో తను నమ్మిన సిద్ధాంతాలతో గాంధీజీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినారు. బానిసత్వాన్ని నిరసిస్తూ దేశమంతా పర్యటించి ప్రజల కష్టాలను చూసి చలించిపోయారు.తిండి, బట్ట, గూడు లేని తీరుకు చలించి అర్ధనగ్నంగా వస్త్రాలను ధరించాడు. అహింసనే ఆయుధంగా ఎంచుకొని స్వతంత్ర పోరాటాన్ని సాగించారు. దేశభక్తి జీవితం కంటే గొప్పది మానవత్వం, దేశభక్తి కంటే గొప్పదని భావించి మానవతా వాదంతో ముందుకు సాగినారు. చంపారన్‌లో రైతులకు అండగా నిలిచి రైతు బాంధవుడుగా విజయం సాధించారు. మనిషి ప్రాథమిక అవసరాలు అయిన తిండి, గూడు, గుడ్డ లేకుండా ప్రజలను బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా నడిపించడం సాధ్యంకాదని గ్రహించాడు. స్పష్టత, వనరులను సమకూర్చుకొని స్వపక్షంతోపాటు ప్రత్యర్థుల బలాబలాలు బేరీజు వేసుకుని వాస్తవ దృక్కోణంతో క్షేత్రస్థాయి నుంచి స్వాతంత్ర్యఉద్యమాన్ని సత్యం, అహింస పునాదులపై నిర్మించుకుంటూ ముందుకు సాగినారు. సత్యాగ్రహ ఆయుధంతో రౌలత్ చట్టంపై పోరాడి భారత జాతిని కార్యోన్ముఖులను చేసిన ధీశాలి. ఉప్పుపై పన్నుతో నిప్పులు చెరిగిన మహాత్ముడు దండియాత్రకు పూనుకున్నాడు.



నేడు మహాత్మాగాంధీ జయంతి

గాంధీ అడుగులో అడుగులు కలిపి దేశం మొత్తం 24 రోజుల పాటు సాగించిన పోరాటయాత్రను ప్రపంచ వ్యాప్తంగా 1350 పత్రికలు ప్రచురించాయి. ఈ సత్యాగ్రహాన్ని ప్రజలహక్కు సాధనకు ఒక మైలురాయిగా అభివర్ణిస్తూ ఆ పత్రికలు కీర్తించాయి. ప్రపంచం మొత్తం దృష్టిపడేలా ఈ సత్యాగ్రహం పనిచేసింది. దేశ ప్రజలందరిని స్వాతంత్ర్య పోరాటంలోకి నడిపించాడు.క్విట్‌ఇండియా అంటూ తెల్లదొరలపై 'లాంగ్‌మార్చ్' నిర్వహించి, వాడవాడలా స్వాతంత్ర్య కాంక్షను ఉధృతపరిచిన కర్మయోగిగా కీర్తించబడినాడు. ఆంగ్లేయులారా భారత్ వదలండి అనేది నినాదం అయింది. భారత జాతికి గాంధీజీ 'కరో యా మరో' (చేయి లేదా చావు) సందేశమిచ్చి ఉత్తేజపరిచాడు.ఈ ఆందోళన పూర్తిగా అహింసా మార్గంలో సాగాలని ఆశించాడుగాంధీ. కానీ అలా జరగలేదు. దేశంలో స్వాతంత్ర్య భావన ఉప్పెనలా ఎగిసిపడడంతో వేలాదిగా ప్రజలు బందీలయ్యారు. తుపాకి తూటాలకు బలయ్యారు. లాఠీ దెబ్బలు తిన్నారు.ఇలా బాపూజీ ఆశయాలకు ప్రభావితమైన భరత జాతి యావత్ పరిపూర్ణమైన విశ్వాసంతో ఆయన అడుగుజాడల్లో నడిచి స్వాతంత్ర్య సముపార్జనలో భాగస్వామ్యం కాగలిగింది.భిన్న భావాల సమూహాలు, విభిన్న పరిస్థితులు, అసమానతలు, మత విద్వేషాలు ఉన్న పరిస్థితుల్లో భరతజాతిని ఒక్కతాటిపై నడిపించడం సామాన్యమైన విషయం కాదు.స్వాతంత్ర్య పోరాటంలో గడ్డిపోచలు పేని గట్టి ఏనుగునే బంధించినట్లు బ్రిటిష్ మత్తగజాలను అహింస అనే ఆయుధంతో బాపు ఎక్కడో ఒకమూలనపిలుపునిస్తే, దేశం నలుమూలలా ఆసేతు హిమాచలం భరతజాతి హోరెత్తి పోరాడినారు. అది ఆయన సంఘటిత శక్తికి నిదర్శనం. ఢిల్లీలో గాంధీజీ నిరాహార దీక్షకు కూర్చుంటే గల్లీలోని వారందరూ అన్నం ముట్టుకోలేదు. 'గాంధీ మార్గం' అనేది నాలుగు అక్షరాల పదం కాదు.అక్షరాల అగ్నిపథం. నమ్మిన సిద్ధాంతం పట్ల నిబద్ధతే ఆయనను మహాత్ముని చేసింది. సూర్యుడు అస్తమించని బ్రిటిష్ రాజ్యమని బీరాలు పలికిన వారికి పడమట దారిచూపిన దృఢసంకల్పం గాంధీజీది.ఆ సంకల్ప స్ఫూర్తితో,ఆత్మవిశ్వాసంతో తరతరాల భరత జాతి నరకయాతనను తీర్చినారు. భరతమాత తలరాతను మార్చి విధాతగా వెలుగొందాడు. భారతదేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు సిద్ధించిన అనంతరం కూడా ఎటువంటి పదవులను ఆశించలేదు. భారత జాతిపిత'గా పిలుస్తారు. ఆయన చివరకు గాడ్సే చేతిలో 1948 జనవరి 20న నేలకొరిగారు. సత్యశోధన ఆత్మకథతో తన జీవితం తెరిచిన పుస్తకం అని ప్రపంచం ముందు ఉంచారు. తన జీవితంలో మొత్తంగా 2,338 రోజులు అంటే ఆరు సంవత్సరాల నాలుగు నెలలు జాతి బానిసత్వ విముక్తి కోసం జైలుజీవితం గడిపారు. మార్టిన్‌లూథర్, నెల్సన్ మండేలా, దలైలామా, ఒబామా ఇలా పలువురికి ఆయన మార్గదర్శి.'ఇలాంటి వ్యక్తి ఈ భూమండలంపై మన మధ్య నడయాడాడంటే భావితరాలు నమ్మవు' అని ఐన్‌స్టీన్ అన్నారు. వీరికి 11భాషల్లో అద్భుత ప్రతిభ ఉంది.గాంధీ గారి బొమ్మతో ప్రపంచవ్యాప్తంగా 80 దేశాలో 250 స్టాంపులు ఉన్నాయి. 70కిపైగా దేశాలలో ఆయన విగ్రహాలు ఉన్నాయి. మన దేశంలో 75ఏళ్ల స్వాతంత్ర్య వజ్రోత్సవాలను జరుపుకున్నాం.నాటి సంఘటనలను వారి, త్యాగాలను స్మరించుకోవడం అభినందనీయమే. కానీ ప్రపంచ దేశాలను ప్రభావితం చేసిన గాంధీజీ మార్గాన్ని ఆచరిండచంలో మన పాలకులు, పాలితుల్లోస్ఫూర్తికొరవడుతుంది. నేడు దేశంలోని తాజా పరిస్థితులు. నాడు మన మహాత్ముడు అర్థ రాత్రి మగువ నడిస్తే,అదే స్వాతంత్ర్యం అన్నాడు. నేడు నవ భారతంలో పట్టపగలే మగువను నగ్నంగా నడిపిస్తున్న ఉదంతాలు చూస్తుంటే మీరు చెప్పిన మూడు కోతుల నీతికథ వీరి వికృత చేష్టల ముందు చిన్నబోతుంది.. అర్థరాత్రే కాదు కదా! పట్టపగలే మగువే కాదు మాన్యులు కూడా బాట నడవరు పూట గడవదు భద్రత లేకుండా! అని సగటు భారతీయుడు ఆవేదన చెందుతున్నాడు. దీనిని సమిష్టి బాధ్యతతో నిర్మూలించుకోవాల్సి ఉంది. ప్రజలందరికీ సమాన స్వేచ్ఛ, బలవంతులకు, బలహీనులకు సమాన అవకాశాలు ఉండడం లేదు. జాతి నేతలు కాంక్షించినట్లు స్వేచ్ఛా, స్వాతంత్ర్య ఫలాలు సామాన్యులకు అందివచ్చాయా అంటే? లేనే లేదు.ప్రజాస్వామ్యంలో ప్రజల భాగస్వామ్యం వర్ధిల్లుతుందాఅంటే? కానేకాదు. ఆదాయంలో అసమానతలు ఆకాశాన్నంటుతున్నాయి. మనదేశం అన్ని రంగాల్లో చిన్నదేశాల కన్నా వెనుకబడిపోతుంది. ఎందరో సమరయోధుల బలిదానాలతో ఒనగూడిన స్వాతంత్ర్య ఫలాలను విశాల ప్రజానీకానికి చేరవేయడంలో, వారి ఆకాంక్షలను నెరవేర్చడంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. గాంధీజీ కలలు గన్న స్వతంత్ర్యం కేవలం రాజకీయమైనది కాదు. కొత్త భావాలతో సరికొత్త సమసమాజాన్ని సృష్టించాలనుకున్నాడు.ఆ మహనీయుడి ఆత్మవిశ్వాసంతో కూడిన శాంతిమార్గంలో ఈ జగత్తును పూర్ణత్వం వైపు నడిపించాలన్న సందేశస్ఫూర్తితో నేటిపార్టీలు పాలనావిధానాలు అమలుచేస్తూ,శాంతిసౌభాగ్యాలతో కూడిన సమసమాజంస్థాపించినప్పుడే వారికినిజమైన నివాళులు అర్పించినవారవుతారు. ●

# కౌలు రైతులకు భద్రత కల్పించాలి



తండ ప్రభాకర్ గౌడ్

వ్యవసాయం కౌలు రైతు పాలిట శాపంగా తయారైంది. ఒకవైపు అనావృష్టి మరో వైపు అతివృష్టి. కౌలు రైతుల కష్టాన్ని కన్నీటిపాలు చేస్తోంది. సాగు బడికి ఎలాంటి ప్రభుత్వాల సాయం లేకున్నా అప్పోసప్పో చేసి పంట సాగుచేసి ఎదుగుతున్న దశలో వరదలు, ప్రకృతి విపత్తులు రైతుల ఆశలను ఆవిరి చేస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో పంటలు నీట మునగడం, నేలలు కోతకు గురవటం, మళ్లీ సాగు చేయడానికి పెట్టుబడి లేకపోవడంవల్ల కౌలు రైతు నిరాశ చెందుతున్నాడు. సకాలంలో ప్రభుత్వాల సాయం అందకపోతే కౌలు రైతు పరిస్థితి ప్రమాదంలో పడుతుంది. దేశంలోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ వ్యవసాయ ఉత్పత్తిలో కౌలు రైతులు కీలక పాత్ర వహిస్తున్నారు. భూ యజమాని నుండి భూమిని ఒప్పందం ప్రకారం సాగుకు తీసుకొని సొంతపెట్టుబడితో రిస్క్‌తో కౌలు రైతులు సాగు చేస్తున్నారు.ఒక అంచనా ప్రకారం భారతదేశంలోని రైతులలో 20శాతం మంది కౌలు రైతులే. ఆంధ్రప్రదేశ్‌లో 24 లక్షల మంది, తెలంగాణలో 22 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారు. కౌలుదారుల రక్షణ చట్టం1950, లైసెన్స్‌డ్ సాగుదారులచట్టం 2011 కౌలుదారుల రక్షణకై అనేకచర్యలు సూచించినా అవేవీ వీరి బాధలను దూరం చేయలేకపోతున్నాయి. కౌలు రైతులలో మూడు వంతులలో రెండువంతులు ఉండే వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాల, రైతులు తగినంత పెట్టుబడి సాయంలేక వరుణుడి కరుణాకటాక్షాలపై ఆధారపడి సాగు చేస్తూ పత్తి, మిర్చి,వరి, మొక్కజొన్న లాంటి పంటలను అధికంగాసాగు చేస్తున్నారు. ఎన్నోఏళ్లుగా సాగుచేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందడం లేదు.భూ సమస్యలు పెరిగినా నేటి పరిస్థితుల్లో యజమానులు రాతపూర్వక అగ్రిమెంటులు లేకుండా జాగ్రత్త పడుతూ కొద్ది సంవత్సరాలకే మరొకరికి కౌలుకిస్తూకౌలు రేట్లు పెంచుతున్నారు. సాగుదారులుగా ఎలాంటి పత్రాలు లేకపోవడం వల్ల బ్యాంకులనుండి రుణాలు, పంట నష్టపరిహారం, సబ్సిడీలు లాంటివి కౌలు రైతులకు అందడంలేదు. అదేవిధంగా కేంద్ర, రాష్ట్రాలు అందిస్తున్న పంటసాయం నేరుగా భూ యజమానులకే అందుతుండడం వల్ల కౌలుదారులు నిస్సహాయులుఅవుతున్నారు. పెట్టుబడి కోసం ప్రైవేట్ వడ్డీ వ్యాపారులు, విత్తన కంపెనీలు, ఎరువులు, పురుగుమందుల దుకాణ యజమానులనాశ్రయించి నష్టపోతున్నారు. నకిలీ విత్తనాలు,ప్రకృతి విపత్తులు వీరిని దారుణంగా దెబ్బతీస్తున్నాయి. అరకొరగా ప్రభుత్వం అందించే పంట నష్టపరిహారం వీరికి అందడంలేదు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించే సమయంలో కొనేవారు లేకపోవడం, తక్కువ మద్దతు ధర, అకాల వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తడం,కాటాలో మోసం, ఆలస్యంగా డబ్బులు ఇవ్వడం వంటి సమస్యలు వల్ల కౌలు రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఒకసారి కౌలు ధారయితే ఇక జీవితాంతం కౌలుదారే అన్నమాట నిజమయ్యేలా పరిస్థితులు నేడు దాపురిస్తున్నాయి. వ్యవసాయం లాభసాటిగా లేక కౌలురైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కౌలు రేట్లు తరి భూమికి 25వేల రూపాయలు, కుష్కి పది నుండి 20వేల రూపాయలు చేరుకోవడం, కౌలు భూమి కోసం పోటీ పెరగడం, ప్రకృతి వైపరీత్యాలు, నకిలీ ఎరువులు, నకిలీ విత్తనాల సమస్య, వయస్సు భారం, కోతుల బెడత తదితర కారణాలవల్ల వీరికి అవస్థలు తప్పడం లేదు. కౌలుదారుల రక్షణకై ప్రభుత్వాలు ఇప్పటికైనా పటిష్టకార్యాచరణ రూపొందించాలి. సమగ్ర క్షేత్రస్థాయి పంటల సర్వే చేసి కౌలురైతుల వివరాలు సేకరించి ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదుచేయాలి. దీని ఆధారంగా వ్యవసాయ అధికారులు తహసిల్దార్లు, పరిశీలించి, రైతు గుర్తింపు కార్డులు జారీచేయాలి.ఈ కార్డు ఆధారంగా రైతుబంధు, కిసాన్ సమ్మాన్, రైతు భరోసాలాంటి పంట సాయం పథకాలను కౌలుదారులకు ఇవ్వాలి.ప్రతి సంవత్సరం ఈ వివరాలను అప్డేట్ చేస్తూ ప్రకృతి విపత్తులు సంభవించిన పక్షంలో పంట నష్టపరిహారం వీరికే నేరుగా అందేలా చేయాలి. కౌలు కార్డు ఆధారంగా బ్యాంకులు, సహకార పరపతి సంఘాల ద్వారా పంట రుణాలు ఇవ్వాలి. కౌలుదారులు మరణిస్తే ఐదు లక్షల బీమా చెల్లించాలి. పంటల బీమా వర్తింపచేస్తూ మద్దతు ధరకు కౌలు రైతు ధాన్యం విక్రయించుకునే అవకాశం కల్పించాలి.కౌలుదారులను ఐదు సంవత్సరాలకు ముందే తొలగించే భూ యజమానులపై తహసీల్దారులు తగిన చర్యలు తీసుకోవాలి. చట్టం ప్రకారం కౌలుకి ఇవ్వడం నిషేధం అన్న విషయాన్ని భూ యజమానులకు తెలియపరిచి ప్రభుత్వం నిర్ణయించిన కౌలు పరిమితినిదాటి అధిక కౌలు వసూలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. కౌలు అగ్రిమెంట్లు తప్పనిసరిగా రిజిస్టర్ చేసేలా ఒక పోర్టల్ రూపొందించి అవగాహన కల్పించాలి. దున్నేవాడిదే భూమి అన్న చట్టం స్ఫూర్తి అమలు కాకపోయినా కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలి. ●

# బిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడే మహిళలకు ఆనందం!

కైలసాని శివప్రసాద్

చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే బిల్లు గత ఇరవైఏడు సంవత్సరాలుగా దేశంలోని మహిళలను ఊరిస్తూ వస్తుంది. 128వ రాజ్యాంగ సవరణ ద్వారా శాసనసభ, లోక్ సభలలో 33శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పించే చారిత్రాత్మకమైన మహిళా బిల్లు 'నారీ శక్తి వందన్' పేరుతో పార్లమెంటులో అత్యధిక ఓట్లతో ఆమోదించబడటం గొప్ప పరిణామం. మహిళా బిల్లుపై పార్లమెంటులో సుదీర్ఘంగా ఎనిమిది గంటలపాటూ చర్చ జరిగింది. ఈచర్చలో అన్నిరాజకీయపార్టీలకు చెందిన అరవై మంది సభ్యులు తమ అభిప్రాయాలనుసభకు తెలియచేయడం గమనార్హం. అనంతరం జరిగిన ఓటింగ్‌లో పాల్గొన్న 456 మంది సభ్యులలో 454 మంది బిల్లుకు అనుకూలంగా ఓటువేయడం విశేషం.కేవలం యం.ఐ.యంకు చెందిన ఇద్దరు సభ్యులు మాత్రమే బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేశారు. తదనంతరం రాజ్యసభకు వెళ్లిన మహిళా బిల్లు అక్కడ పెద్దల ఆమోదం పొందడంలో ఎటువంటి ఆటంకాలు ఉండవని పార్లమెంటులో జరిగిన ఓటింగ్ సరళి తేటతెల్లం చేస్తుంది. మహిళాబిల్లు కార్యరూపం దాల్చి దశాబ్దాల తమ కలసాకారం అవుతున్న సమయంలో హర్షాతిరేకలు వ్యక్తం చేస్తుందనుకున్న మహిళాలోకం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం ఆశ్చర్యకరం. విద్యావంతులు, ఉద్యోగస్తులు, గృహిణులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు ప్రస్తుతం యన్.డి.ఎ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా బిల్లుపై హర్షం వ్యక్తం చేస్తూనే బిల్లు ఆచరణ విషయంలో అనేక అనుమానాలు వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. గతంలో వలే ప్రస్తుత బిల్లు మహిళలను మభ్యపెట్టేదేనని కొంత మంది మహిళలు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తుండగా మరికొంత మంది గృహిణులు మాత్రం 'వంటింటి ఓట్లుపొందే ఎత్తుగడ'గా ఈ బిల్లును అభివర్ణిస్తుండడం చర్చనీయాంశం. మూడుదశాబ్దాలుగా మహిళా బిల్లు విషయంలోదేశంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు అవలంభించిన అవకాశవాద రాజకీయ నేపథ్యం, ప్రస్తుత బిల్లు కార్యాచరణకు నిర్దేశించిన కాలపరిమితితో కూడిన నియమాలు, అధికారంలోకి వచ్చిన తొమ్మిదిసంవత్సరాలు బిల్లుపై నోరు మెదపకుండా ఎనిమిది నెలలో సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో హడావిడిగా ప్రత్యేక సమావేశాలు ఏర్పరచిమహిళా బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన వైనాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు ఈ విధమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది.



1996లోయునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి చెందిన అప్పటి ప్రధాని దేవెగౌడ మొట్టమొదటి పర్యాయం మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ఆ సమయంలో బిల్లు పార్లమెంటు ఆమోదం పొందకపోవడంతో 1998,1999,2002, 2003 సంవత్సరాలలో కూడా అప్పటి ప్రధాని వాజ్‌పేయి నాయకత్వంలో మహిళాబిల్లు పార్లమెంటులో ప్రవేశపెడితే తిరస్కరణకు గురైంది. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం 2010లో మహిళా బిల్లు ప్రవేశపెట్టగా ఆ బిల్లు సభ ఆమోదం పొంది లోక్‌సభకు పంపడం జరిగింది.లోక్‌సభలో 2014 వరకు నాలుగు సంవత్సరాలు మహిళాబిల్లు అటకెక్కడం జరిగింది. మహిళాబిల్లు పార్లమెంటులో మొట్టమొదటి పర్యాయం ప్రవేశపెట్టిన 1996 నుంచి నేటి వరకు గడచిన 27 సంవత్సరాలలో 17 సంవత్సరాలు బిజెపి ఆధ్వర్యంలోని యన్.డి.ఎ అధికారంలో ఉండగా 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుపిఎ ప్రభుత్వం అధికారం అనుభవించింది. ఈ పరిణామం క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రస్తుత యన్.డి.ఎ ప్రవేశపెట్టిన మహిళా బిల్లు ఆచరణ విషయంలో మహిళలు వ్యక్తం చేస్తున్న అనుమానాలు సమంజసమైనవే అని కచ్చితంగా చెప్పవచ్చు. అదే విధంగా పార్లమెంటు ఆమోదం పొందిన ప్రస్తుత మహిళాబిల్లు జనగణన నియోజకవర్గాల పునర్విభజన తరువాత మాత్రమే ఆచరణలోకి వస్తుందని బిల్లులో పొందుపరచడంతోపాలు లోక్‌సభలో ఈవిషయాన్ని స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ స్పష్టంచేశారు. దీని ప్రకారం 2027తర్వాత దేశంలో రాబోయే ఎన్నికల సమయంలోనే మహిళా బిల్లు ఆచరణలోకి వచ్చే అవకాశం ఉంది. ఈ పరిణామం ప్రామాణికంగా బిల్లు ఆచరణలోకి తెచ్చే విషయంలో బిజెపి చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుంది. రాజ్యసభలో పూర్తిస్థాయిలో మెజారిటీ లేకున్నా దశాబ్దాలు దేశాన్ని పట్టి పీడించిన ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్ వంటిఅనేక సున్నితమైన సమస్యలను ఉభయసభల ద్వారా ప్రధాని మోడీ నాయకత్వంలోని యన్.డిఎ ప్రభుత్వం సులభంగాపరిష్కరించింది. ఆ సమయంలో ప్రధానినరేంద్రమోడీ సమర్థవంతమైన నేతగా కీర్తి ప్రతిష్టలు సంపాదించారు.అదే సమర్థవంతమైన ప్రధాని నాయకత్వంలోని యన్.డి.ఎప్రభుత్వం 2024ఎన్నికలు నుంచే ఆచరణలోకి తెచ్చేఅవకాశం ఉన్నా 207తరువాత వచ్చే ఎన్నికలనుంచే మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చేటట్లు ఎందుకు రూపొందించారో మేధావులకు సైతం అంతుచిక్కడంలేదు. ఏదిఏమైనా మహిళాబిల్లు ఆచరణలోకి వచ్చినప్పుడేమహిళలు ఆనందపడే అవకాశం,తద్వారా బిల్లు ప్రవేశపెట్టిన పార్టీకి లబ్ధిచేకూరే అవకాశం ఉంటుంది. ●

# ప్రజావాక్కు

## మౌలిక రంగాలపై దృష్టిసారించాలి

దేశ అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3 శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3శాతం నుండి 4.3 శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది.అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీ కరిగిపోయాయి.

-కె. రామ్ కిశోర్, వరంగల్

## బీటీ రోడ్లు నిర్మించాలి

యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామం నుంచి నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి (జాతీయ రహదారి-65) వరకు రెండు దశాబ్దాల క్రితం బీటీ రోడ్డు నిర్మించారు. పదేళ్ల క్రితం నుంచి పూర్తిగా ఈ రోడ్డు ధ్వంసమై,కంకర తేలి ప్రయాణాలకు ఇబ్బందిగా మారింది. ఈ దారిలోదాదాపు 8గ్రామాల ప్రజలు హైదరాబాద్, చౌటుప్పల్ కు వెళ్లడానికి అనుకూల మార్గంగా ఉంది. అంతేకాకుండా చుట్టుపక్కల కర్మాగారాల్లో, జీఎంఆర్ టోల్‌గేట్ పంతంగి వద్ద పనిచేయడానికికార్మికులు ఎంతోమంది వెళ్తుంటారు. ఈ రోడ్డులో ఒకానొక సమయంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ద్విచక్ర వాహనదారులు కిందపడి తీవ్రగాయాలైన సందర్భాలూ ఉన్నాయి.రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వం గత యేడాది రూ.1.46 కోట్ల నిధులు మంజూరు చేసింది. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు అడిగినా సమస్యను తీర్చడం లేదు.

-టి. గణేష్, యాదాద్రిజిల్లా

## ధరలు పెంచడమే అభివృద్ధా?

రైతులు పండించిన పంటలు వడగళ్ల వానతో నష్టం జరిగితే మేమున్నామని ముందుకువచ్చి గిట్టుబాటు ధరలకు ప్రభుత్వమే కొనప్పుడు పప్పు దినుసులు వేరుశనగనూనె మొదలైన నిత్యావసర వస్తువుల ధరలుఎందుకు పెరుగుతున్నాయి. ఉత్పత్తి తగ్గి దిగుబడి లేకుండాపోయినప్పుడే వాటికి ధరలు పెరుగుతాయి. అటువంటి సమయంలో అవసరమైన నిత్యావసర పంటలను ప్రభుత్వం ఎందుకు ప్రోత్సహించడం లేదు. అభివృద్ధి పేర ప్రభుత్వ ఖజానా ఖాళీ చేయడమే తెలుసు.

-జి.అశోక్, నల్గొండ జిల్లా

## ప్రశ్నించడం నేర్చుకోవాలి

అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్ళ తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటి వారిని చిన్న చూపుచూస్తారు. వాళ్లు మంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు.అందుకే ప్రశ్నించేచోట ప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరినీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు తెలుసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## యువతకు అవకాశం ఇవ్వాలి

ఇటీవల కాలంలో కొంతమంది రాజకీయ నాయకులు ఎప్పుడూ తామెగెలిచి దేశాన్ని,రాష్ట్రాలని పాలించాలనుకోవడం అవివేకం. ఎందుకంటే పూర్వకాలంలో మనదేశాన్ని చక్రవర్తులు, రాజులు పాలించారు.శ్రీరామచంద్రుడు రామరాజ్యాన్నిస్థాపించాడు. కానీ ఆయన శాశ్వతంగా ఏలలేదే! అలాగే ధర్మరాజు పాలించాడు ఆయన శాశ్వతంగా పాలించలేదు.ఎంతో మంది రాజులు పాలించారు. ఆ తరువాత ముస్లింరాజులు పాలించారు. వారు శాశ్వతంగా లేరు. ఆ తరువాత బ్రిటిష్ వారి పరిపాలన వచ్చింది. స్వాతంత్ర్యపోరాటం నడిపి మన వాళ్లు ప్రజాస్వామ్యాన్ని తెచ్చుకున్నారు. స్వాతంత్ర్య కాలం నుంచి ఎంతో మంది ప్రధానులు మనదేశాన్ని పాలించారు. కొత్తనీరు వచ్చి పాతనీరు పోతుంది. అలాగే దేశంలో, రాష్ట్రంలో నాయకత్వ మార్పు సహజమే.

-ఎస్.రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

## వన్యప్రాణులను కాపాడాలి

వన్యప్రాణులు ప్రకృతి సంపదలో ఒకభాగం. వన్యప్రాణులు అనగా వన్యప్రాణులను మాత్రమే కాకుండా పక్షులు, కీటకాలు మొక్కలు, సూక్ష్మజీవులతోసహా అన్ని పెంపుడు జంతువులను కూడా కలిగి ఉంటుంది. ఈభూమిపై ఆరోగ్యకరమైన పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి అన్ని జీవరాశులను మానవుల వలె ముఖ్యమైనదిగా పరిగణించాలి. కాబట్టి వన్యప్రాణులను కాపాడుకోవాలి.

-డి. రాంచందర్‌రావు, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఎనిమిదోనెలలోనూ 1.40 లక్షల కోట్లు దాటిన జిఎస్టీ వసూళ్లు

## సెప్టెంబరులో 1.48 లక్షల కోట్ల పరోక్ష పన్నుల రాబడి

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** పరోక్షపన్నుల వసూళ్లలో 11శాతం వృద్ధిని నమోదుఅయింది. స్థూలంగా జీఎస్టీ రాబడులు సెప్టెంబరునెలలో 1,47,686 కోట్లవరకూ ఉన్నాయి.




ఈమొత్తంలో సిజిఎస్టీ 25,271 కోట్లుకాగా ఎస్జీఎస్టీ 31,813 కోట్లుగా ఉంది. ఇక ఐజిఎస్టీ 80,464 కోట్లుగా ఉందని పరోక్ష పన్నుల బోర్డు ప్రకటించింది. ఐజిఎస్టీలో 41,215 కోట్లవరకూ దిగుమతులపైనే సేకరించారు. సెస్‌రూపంలో 10,137కోట్లు వసూలు కాగా ఈమొత్తంలో దిగుమతులపై విధించిన సుంకాలు 856 కోట్లవరకూ ఉంది. కాగా ప్రభుత్వం 31,880 కోట్లరూపాయలు సిజిఎస్టీకి, 27,403 కోట్లుఎస్జీఎస్టీకి ఐజిఎస్టి వసూళ్లనుంచి కేటాయింపులుచేసింది. మొత్తంకేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల్లో రెగ్యులర్ సెటిల్‌మెంట్లకింద సెప్టెంబరులో 57,151 కోట్లు సిజిఎస్టీకి, 59,216 కోట్లు ఎస్జీఎస్టీకి కేటాయించారు. అదే గత ఏడాది సెప్టెంబరునెల వసూళ్లతోపోలిస్తే 26శాతంపెరిగాయి. ఆనెలలో దిగుమతి వస్తువులపై 39శాతం ఎక్కువ చ్చాయి. దేశీయ లావాదేవీలపరంగా గత ఏడాదిసెప్టెంబరుకంటే 22శాతం అదనంగా రాబడులు వచ్చాయి. గడచిన ఏడునెలలుగా జీఎస్టీ వసూళ్ల 1.4 లక్షలకోట్ల మార్కును దాటుతూ వచ్చాయి. ఇపుడు సెప్టెంబరులోకూడా అదే మొత్తాన్ని బ్రేక్‌చేసాయి. 2022 సెప్టెంబరువరకూ జీఎస్టీ రాబడులు 27శాతంపెరిగాయి. ఆగస్టు నెలలో మొత్తం 7.7 కోట్ల బిల్లులు జారీ చేసారు. జులై నెలతోపోలిస్తే 7.5శాతం ఎక్కువగా ఉంది. గత ఏడాది జులైనెలలో 7.5 కోట్ల బిల్లులు జారీచేస్తే ఈ ఏడాది ఆగస్టునెలకల్లా 7.7 కోట్లకు పెరిగాయి. ఒక్కకరోజులోనే 49,453 కోట్లు వసూళ్ల అయ్యాయి. సెప్టెంబరు 20వ తేదీ అత్యధికంగా రికార్డుస్థాయిలో వసూళ్ల అయ్యాయి. 8.77 చలాన్లను దాఖలుచేసారు. ఆ తర్వాత జులై 20వ తేదీన ఒక్కరోజే57,846 కోట్లు వసూలుచేసారు. ఆనెలలో 9.58 లక్షల చలాన్లను జారీచేసారు. జీఎస్టీ పోర్టల్ ఎలాంటి సాంకేతికలోపాలు లేకుండా సజావుగా సాగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరునెలలో 1.1 కోట్ల ఈవే బిల్లులు ఈ ఇన్వాయిస్‌లు జారీచేసారు. మొత్తం 72.94 లక్షల ఇ-ఇన్వాయిస్‌లు 37.74 లక్షల ఇ-వే బిల్లులు జారీచేసారు.

# ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో మహిళాభ్యర్థులను పెంచుతాం

## ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన కాంగ్రెస్



**రాయపూర్, అక్టోబరు 1:** ఛత్తీస్‌ఘర్ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికల్లో ఈసారి ఎక్కువస్థానాల్లో మహిళా అభ్యర్థులను పోటీకి దించుతామని కాంగ్రెస్ పార్టీప్రకటించింది. ప్రసుప్తత అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 13 మంది మహిళా ప్రతినాధులు ఉంటే 58 మందిపురుష ఎమ్మెల్యేలున్నారు. మొత్తం 90 సీట్ల అసెంబ్లీలో 71 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకే ఉన్నారు. డిప్యూటీ సిఎం టిఎస్ సింగ్‌దేవ్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్రంలోని 11 లోక్‌సభ నియోజకవర్గాలపరిధిలో ప్రతి నియోజకవర్గానికి ఇద్దరు మహిళా అభ్యర్థులను పోటీకి పెడతామని ప్రకటించారు. పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే మాత్రం ఇదంతా ఎన్నికల స్టంట్ అని పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు హడావిడిగా మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకువస్తే మహిళల ఓట్లన్నీ తమకే వచ్చేస్తాయని ప్రధానిమోడీ ఆయన ప్రభుత్వం కలలు కంటోందని ఎద్దేవాచేసారు. సంక్షేమ అభివృద్ధిపథకాలుచేపట్టిన కాంగ్రెస్ పార్టీనే మళ్లీ ఛత్తీస్‌ఘర్‌లో అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలకు వస్తున్న ఛత్తీస్‌ఘర్‌లో ప్రచారాన్ని ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్‌ప్రారంభించారు.

# తప్పులు చేస్తే పర్యవసానం ఎదుర్కోనాల్సిందే

## జార్ఖండ్ గవర్నర్ రాధాకృష్ణన్

**రాంచి, అక్టోబరు 1:** ఉద్దేశ్యపూర్వకంగా తప్పులుచేసినట్లయితే ఎవ్వరయినా పర్యవసానాలు ఎదుర్కోనాల్సిందేనని జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఒకరు చేసిన తప్పులకు వారే సమస్యలు ఎదుర్కోనాల్సి ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ గనుల లీజు వ్యవహారంలో గవర్నర్ పరోక్ష వ్యాఖ్యలుచేసారు. వ్యవస్థీకృత నేరాలు, మావోయిస్టుల విజృంభణపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. జైలు నుంచే నేరస్తుల ముఠాలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, ఇలాంటి వ్యక్తులచేతుల్లో సెక్యూరిటీ సిబ్బంది కూడా చనిపోతున్నారని, ఎర్రసైనికులమంటూ విశృంఖలంగా వ్యవహరిస్తున్నట్లు గవర్నర్ ఆందోళన వ్యక్తంచేసారు. ఎవ్వరైనా సరే వారు చేసిన తప్పులకు పర్యవసానాలను భరించాల్సి ఉంటుందని, సున్నితమైన అంశాలను విద్వేషంగా మార్చకూడదని అన్నారు. ముఖ్యమంత్రి తన హోదాను అడ్డుపెట్టుకుని గనులశాఖ లీజును తనకే కట్టబెట్టుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. బిజెపి నేత మాజీ సిఎం రఘుబర్‌దాస్ సోరెన్ వ్యవహారంపై తీవ్రంగా ధ్వజమెత్తారు. రాజ్యాయంగంలోని 192వ అధికరణం కింద వెంటనే ఆయన్ను పదవినుంచి తొలగించాలని సూచించారు. బిజెపి రాష్ట్రయూనిట్ ఆధ్వర్యంలో ఫిర్యాదులు చేసారు. అప్పటి గవర్నర్ రమేష్‌బైస్‌కు, కేంద్ర ఎన్నికల కమిషన్‌కు కూడా ఫిర్యాదులు చేసారు. ఇందుకు సంబంధించి మనీలాండరింగ్ దర్యాప్తును కూడా ఈడీ శాఖ చేపట్టింది. ఎన్నికల సంఘం తనముందున్న గవర్నర్ రమేష్ బైస్‌కు సీల్డ్‌కవరు పంపినట్లయితే తాను పరిశీలించలేదని, సరైన సమయంలోనే ఈ అంశాన్ని పరిశీలిస్తానని చెప్పారు. సమగ్రపరిశీలన తర్వాతమాత్రమే నిర్ణయం ప్రకటించ గలుగుతామన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న సీఎం 50శాతం రిజర్వేషన్ల పరిమితిని అధిగమించకూడదని, సూచించారు. ఎస్సీ ఎస్టీ ఒబిసిలకు 77శాతం ప్రభుత్వ రిజర్వేషన్లు కల్పించడంపై ఆయన సోరెన్‌కు చురకలు వేసారు. రిజర్వేషన్లకు తాను వ్యతిరేకిని కానని, సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం వెళ్లాలని కోరారు.



సుప్రీంకోర్టు 50 శాతానికి మించ కూడదని సూచిస్తే తనవద్దకు వచ్చిన బిల్లు 77శాతం రిజ ర్వే షన్లను సూచిస్తోందని ఈ బిల్లును తాను ఆమోదిస్తే రాజ్యాంగ పదవిలో తాను ఉన్నట్లు ఎలా అవుతుందన్నారు. రాష్ట్రంలో 22 జిల్లాల్లో మావోయిస్టుల ప్రాబల్యం తగ్గిందని, మరో రెండుజిల్లాల్లోను కట్టడి కార్యాచరణ అమలుచేయాల్సి ఉందన్నారు. రాజధాని రాంచిలోకూడా ఒక షాప్‌కీపర్‌ను కాల్చివేసారని, ఇలాంటి చర్యలవల్ల ప్రజల్లో భయాందోళనలు మరింతపెరుగుతాయన్నారు. రాజ్‌భవన్ బిల్లులను అడ్డుకుంటున్నదన్న వాదనలను ఆయన వ్యతిరేకించారు. ఎక్కుశాతం బిల్లులను అదేరోజు క్లియర్‌చేసామని లోపాలు, సందేహాలు నివృత్తిచేసుకోవాల్సిన వాటిని మాత్రమే పెండింగ్‌లో ఉంచామన్నారు.

# లండన్ నుంచి భారత్‌కు వస్తున్న ఛత్రపతి 'పులిపంజా'

**ముంబయి,అక్టోబరు 1:** ఛత్రపతి శివాజీ వినియోగించినపులిపంజా(వాగ్‌నఖ్)ను 350 సంవత్సరాల తర్వాత భారత్‌కు తిరిగి రప్పిస్తున్నారు. బీజాపూర్ సుల్తానేట్‌లోని జనరల్ అఫ్జల్‌ఖాన్‌ను ఓడించేందుకు శివాజీ మహారాజ్ 1659లో ఈ పులిపంజాను ఉపయోగించారని చరిత్ర చెపుతోంది. అయితే ఈ పులిపంజా లండన్ మ్యూజియంలో నెలకొంది. ఛత్రపతి శివాజీ 350 పట్టాభిషేకోత్సవం రోజును



పురస్కరించుకుని మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పులిపంజాను లండన్‌నుంచి రప్పిస్తోంది. లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్‌మ్యూజియంలో ఈ పులిపంజాను భద్రపరిచారు. శివాజీ పట్టాభిషేకోత్సవం సందర్భంగానిర్వహించే ఎగ్జిబిషన్‌లో ఈ పంజాను ప్రదర్శించనున్నారు. మహారాష్ట్ర సాంస్కృతికశాఖ మంత్రి సుధీర్ ముంగంటివార్ ఇందుకోసం లండన్‌కు చేరుకుని మ్యూజియం ప్రతినిధులతో సంప్రదింపులు జరిపారు. అంతేకాకుండా ఈ ఆయుధం తిరిగి ఇచ్చే ఒప్పందంపైనా సంతకాలుచేసిన తర్వాత తీసుకుని వస్తారని తేలింది. నవంబరులో ఈ పులిపంజాను తీసుకువస్తామన్నారు. దక్షిణముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ మ్యూజియంలో ఈ పులిపంజాను నిక్షిప్తంచేస్తారు. 1659లో ప్రతాప్‌ఘడ్‌లోజరిగిన యుద్ధంలో మరాఠాలు విజయం సాధించారు. అప్పుడే ఛత్రపతి శివాజీ మహారాష్ట్రలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారని మంత్రి ముంగంటివార్ తెలిపారు. మరాఠాలు ఆదిల్‌షాహి శక్తులను ఓడించారని, దీనితో శివాజీకి సైనిక వ్యూహాల్లో మంచి పట్టు ఉందని నిరూపణ అయిందన్నారు. ప్రతాప్‌ఘర్ కోట వద్దనే అఫ్జల్‌ఖాన్‌ను శివాజీని అంతమొందించారని, అత్యంతశక్తివంతమైన శతృవును అంతమొందించడంద్వారా శివాజీ గ్రామీణప్రజలకు అజాతశతృవుగా మారినట్లు తెలిపారు. అఫ్జల్‌ఖాన్ శివాజీ మహారాజ్‌ను వెనుకనుంచి పొడిచారని, అత్యంత రాక్షసప్రవృత్తికలిగిన అఫ్జల్‌ఖాన్‌ను శివాజీ మహారాజ్ ఈ పులిపంజాను ఉపయోగించి అంతంచేసారని ముంగంటివార్ తెలిపారు. శక్తికి మారుపేరుగా ఇపుడు ఈ పులిపంజా మహారాష్ట్రకు తెస్తున్నామని శివాజీ మహారాజ్ 350వ పట్టాభిషేకోత్సవం సందర్భంగా ఈ పులిపంజాను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. ఈ పులిపంజా ఆనాటిదేనా కాదా అని శివసేన థాకరే నేత ఆదిత్యథాకరే ప్రశ్నలు సంధించారు. ఈ పులిపంజా వాస్తవికతపై జోరుగా విమర్శలు కూడా వచ్చాయి.

చరిత్రకారుడు ఇందర్‌జీత్‌సావంత్‌కూడా విక్టోరియా మ్యూజియం వెబ్‌సైట్‌లో ఈ పులిపంజాను శివాజీ మహారాజ్ వినియోగించలేదని ప్రస్తావించారని అన్నారు.





# ప్రజా ఉద్యమంగా మారుతున్న 'స్వచ్ఛతా హీసేవా'

## ఏక్‌ఘంటా శ్రమదాన్‌లో పాల్గొన్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** స్వచ్ఛతా హీ సేవ కార్యాచరణ రానురాను ప్రజా ఉద్యమంగా మారకుతోందని ప్రధానిమోడి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సుమారు 32 కోట్లమంది పాల్గొన్నారని, గతనెల 15నుంచి 29వరకూ జరిగిన ఈ



కార్యక్రమంలో ప్రతినిత్యం 2.3 కోట్లమందికి తగ్గకుండాప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు. శ్రమదానంలోనే 15కోట్లమంది పౌరులు పాల్గొన్నారని, 3.68 లక్షలకుపైగా స్వచ్‌భారత్ కార్యకలాపాలు నిర్వహించగలిగారని, దీనిపై పరిశుభ్రతపై భారత పౌరులు పూర్తి అవగాహనతో ఉన్నారనిమోడీ పేర్కొన్నారు. ఈ పిలుపును అనుసరించే ఒకటవ తేదీ ఒక గంటపాటు ఒకరివెంట ఒకరు స్వచ్ఛతా హీ సేవలో పాల్గొనాలని ప్రధాని పిలుపునిచ్చారు. చీపురు చేతబట్టి ఫిట్‌నెస్ ఇన్‌ఫ్లుయెన్సర్ అంకిత్ బైయిన్‌పూరియాతో కలిసి ప్రధానిమోడీ శ్రమదాన్‌లో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన నాలుగు నిమిషాల వీడియోను అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసారు. స్వచ్ఛతపై దృష్టిసారిస్తుండగదా అంకిత్ బైయిన్‌పురియాతో కలిసి తానుకూడా పాల్గొన్నానని, పరిశుభ్రతకు మించి ఫిట్‌నెస్, శ్రేయస్సును కూడా మిళితంచేసామని అన్నారు. ప్రధాని పిలుపును అనుసరించి కేంద్ర మంత్రులు సైతం ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. గృహనిర్మాణం పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖప్రకారం ఈ మెగా డ్రైవ్‌లో దేశవ్యాప్తంగా 9.20 లక్షలకుపైగా ట్వీట్లు వచ్చినట్లు తేలింది. మన్‌కీబాత్ ఇటీవలి ప్రసారవాహికలో మోడీ పౌరులందరూ స్వచ్ఛతకోసం ఒక గంట శ్రమదాన్ లేదా స్వచ్ఛంద శ్రమకోసం కృషి చేయాలనిపిలుపునిచారు. ఇదే మహాత్మాగాంధీకి ఇచ్చే స్వచ్ఛంజలి అని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అహ్మదాబాద్‌లో స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొంటే బిజెపి అధినేత జెపినడ్డా ఢిల్లీలోని ఝుండేవాలన్ ప్రాంతంలో పాల్గొన్నారు. యుపిలోని సీతాపూర్‌లో యోగి ఆదిత్యనాథ్ శ్రమదాన్‌లో పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్‌కెసింగ్ మాట్లాడుతూ దేశాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఈ సంకల్పం తీసుకున్నా మన్నారు. గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ అహ్మదాబాద్‌లో స్వచ్ఛ తా హీసేవలో పాల్గొన్నారు. బిజెపి ఎంపి దినేశ్‌శర్మ, వైమానికదళం చీఫ్ ఎయిర్‌మార్షల్ విఆర్‌చౌదరి ఢిల్లీలోను పాల్గొన్నారు. ఢిల్లీమున్సిపల్‌కార్పొరేషన్ దేశ రాజధాని అంతటా 500 ప్రదేశాల్లో స్వచ్ఛత డ్రైవ్‌లను నిర్వహించారు. విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ వంటి క్రికెటర్లుకూడా ఏక్‌తారీఖ్ ఏక్‌ఘంటా ఏక్‌సాథ్‌కోసం కలిసి రావాలని పరిశుభ్రత పట్ల సంకల్పం మరింత బలోపేతంచేసేందుకు పౌరు లందరూ ఉద్యమంగా తరలిరావాలని పేర్కొన్నారు. లక్నోలో నిర్వ హించిన పాల్గొన్న డిప్యూటిసిఎం బ్రజేష్ పాఠక్ మాట్లాడుతూ దేశ వ్యాప్త కార్యాచరణ విజయవంతం అయిందన్నారు. దేశంలోని 22 వేల మార్కెట్‌ప్రాంతాలు, పదివేల జలనవనరులు, ఏడువేల బస్సుల్లో స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. వెయ్యికిపైగా గోశాలలు, 300 జంతుప్రదర్శనశాలలు వన్యప్రాణుల సంరక్షణ కేంద్రాలు ఈ ఏక్‌ఘంటా శ్రమదాన్‌లో పాల్గొన్నట్లు పట్టణాభివృద్ధిశాఖ ప్రకటన విడుదలచేసింది.

# 65కు పెరిగిన పాక్ ఆత్మాహుతి దాడుల మృతులు

**కరాచి, అక్టోబరు 1:** బెలూచిస్తాన్, ఖైబర్‌ఫక్తూన్‌క్వాల్లో జరిగిన రెండు ఆత్మాహుతి దాడుల్లో మృతుల సంఖ్య 65కి పెరిగింది. బెలూచిస్తాన్ పేలుడుకు సంబంధించి అప్పటికప్పుడే ఎఫ్‌ఐఆర్‌నమోదుచేసినట్లుభుత్వం ఎవల్లడించింది. 60 మందికిపైగా మృతిచెందగా 60 మందికి తీవ్రగాయాలయ్యాయి. మహ్మద్‌ప్రవక్త జయంతి సందర్భంగా మదినీ మసీదు వద్ద జరిగినప్రదర్శన లక్ష్యంగా ఈ ఆత్మాహుతి దాడిజరిగింది. రెండో బాంబును ఖైబర్ ఫక్తూన్‌క్వాలోని హాంగు వద్ద



పేల్చారు. పోలీస్‌స్టేషన్‌వద్ద ఉన్న మసీదు లక్ష్యంగా ఈ దాడిజరిగింది. ఐదుగురు చనిపోగా 12 మంది గాయపడ్డారు. మసీదు పైకప్పు పూర్తిగా ధ్వంసం అయింది. ముస్తాంగ్ పేలుడులో 60 మంది చనిపోయారని, మరో 25 మందిని డిశ్చార్జిచేసినట్లు సివిల్ ఆసుపత్రి అధికారులు తెలిపారు. తెహ్రీక్‌ఇ తాలిబన్ పాకిస్థాన్ టిటిపి గ్రూప్ పనే అయి ఉంటుందని అధికారులు చెపుతున్నారు. ఈనెలలోనే జరిగిన మరో దాడిలో 11 మంది చనిపోయారు. జ్యూయి ఎఫ్ నేత హాఫీజ్ హందుల్లాకు తీవ్ర గాయాలయ్యాయి. అంతకుముందు ఒక బస్టాండ్‌లో సెక్యూరిటీ అధికారిని హత్యచేసారు. గుర్తుతెలియని దుండగులు కిల్లీసార్ కరేజ్‌ప్రాంతంలో పోలియో వ్యాక్సినేషన్ కేంద్రంపై దాడిచేసారు. మస్తుంగ్ సరిహద్దుల్లోనే ఈ కేంద్రం ఉంది. ఈ దాడిలో పోలీస్ అధికారి ఒకరు చనిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. బెలూచిస్తాన్, ఖైబర్‌ఫక్తూన్‌క్వా దాడుల్లో భారత్ నిఘా సంస్థ 'రా' హస్తం ఉందని పాకిస్తాన్ అంతర్గాత వ్యవహారాలమంత్రి సర్ఫరాజ్ బుగిటి ఆరోపించారు. ముస్తాంగ్ ఆతాన్మఉతి దాడివెనుక ఉన్న శక్తులను దేశంలోని పౌర, సైనిక ఇతర సంస్థలు మొత్తం కలిసి ఎదు ర్కొంటాయని, ఈ దాడుల వెనుక రా హస్తం ఉందని ఆరోపించారు. అయితే ఆరోపణలకు ఆధారాలు మాత్రం వెల్లడించలేదు.



# తోటమాలిగా రాష్ట్రానికి సుపరిపాలన తెచ్చా

## రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్

**జైపూర్, అక్టోబరు 1:** రాజస్థాన్‌లో తమ ప్రభుత్వం తోటమాలి తరహా స్వచ్ఛ హరిత సుపరిపాలన అందిస్తోందని రాష్ట్రముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ అన్నారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలే మళ్లీ కాంగ్రెస్‌ను గెలిపిస్తాయని మళ్లీ అధికారం చేపట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. రాజస్థాన్ ఎన్నికలకు ఒక చరిత్ర ఉందని, అధికారంలో ఉన్న ప్రభుత్వాలకే ప్రజలు పట్టం కడతారని ఈసారి కూడా తామే అధికారంలోకి వస్తామన్నారు. అశోక్‌గెహ్లోత్ మాట్లాడుతూ మళీన లపౌరులు తమకే పట్టం కడతారన్నారు. ఐదేళ్ల పాలనలో తామేమేమి చేసామో ప్రజలందరికీ తెలుసునన్నారు. 200 సీట్ల అసెంబ్లీలో ఈసారి మెజార్టీ స్థానాలు గెలిచేందుకు తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు దోహదంచేస్తాయన్నారుర. 2018లో కాంగ్రెస్ పార్టీ వందస్థానాలు గెలిచిందని, ఒక్కస్థానం మెజార్టీ తగ్గింది. ఎన్నికల కమిషన్ ఈ రాష్ట్ర ఎన్నికలను అక్టోబరులో నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. హరిత విప్లవంతో రాష్ట్రంలో మరింత పరిశుభ్రత మెరుగుపరుస్తామన్నారు. మంత్రులు అందరూ ఖాదీ దుస్తులు ధరించి ఒక్కొక్కరరూ మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈప్రాజెక్టు కోసం రాష్ట్రప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వినియోగిస్తోంది. గ్రీన్ రాజస్థాన్ విజయవంతం కోసం ఈపథకంలో పైలట్‌ప్రాజెక్టుగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాజస్థాన్‌లో 7.08శాతం మాత్రమే హరిత వాతావరణం ఉందని, అదే జాతీయ సగటు 23.28శాతంగా ఉందని తేలింది. ప్రాంతాలవారీగా అటవీ కవరేజి మారుతోంది. కరౌలిలో 38.30శాతం ఉద్దని, చురులో 0.42 శాతం మాత్రమే ఉందని గుర్తు చేసారు. రాజస్థాన్‌లో తోటమాలి తరహాలోనే సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు. తన కులప్రస్తావనను కూడా తెచ్చిన గెహ్లోత్ సాంప్రదాయంగా తాము తోటమాలి వృత్తిలే ఎక్కువ స్వీకరిస్తారని, ముఖ్యమంత్రిగా ఇపుడు రాష్ట్రానికి తాను తోటమాలిగానే ఉన్నట్లు తెలిపారు. ఒకరాష్ట్ర ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి తోటమాలిగా తనే అవుతానన్నారు. రాజస్థాన్‌లో విభిన్న కులాలున్నాయని, ఈ సమాహారంలో బ్రాహ్మిన్, వైశ్య, దళిత్, వెనుకబడిన తరగతులు, ముస్లింలు కూడా ఉన్నారని, పూదోటల మాదిరిగానే రక రకాల పువ్వులున్నట్లు సమాజంలో విభిన్న రకాల మతాలు కులాలున్నా యని గుర్తుచేసారు. మాలీ తెగ ఒబిసి కులానికి చెందినదని చెప్పిన గెహ్లోత్ కాంగ్రెస్ పార్టీకి ఈ తెగ ఇతోధిక సేవలందించిందన్నారు. రాజస్థాన్‌లో అధికారంలో కొనసాగిన నలుగురు ముఖ్య మంత్రులు కూడా ఒబిసి కులానికి చెందినవారేనని పేర్కొన్నారు.

# ఐదుశాతం పెరిగిన వైమానిక ఇంధన ధరలు

## రూ.209 పెరిగిన వాణిజ్య సిలిండర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** దేశవ్యాప్తంగా వైమానిక ఇంధన ధరలను ఐదుశాతం పెంచుతూ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. జులై నుంచి వరుసగా నాలుగుసార్లు ఈ ఇంధనధరలు పెంచారు. అలాగే వాణిజ్యసిలిండర్‌ధరలను కూడా 209 రూపాయలుచొప్పున పెంచారు. అయితే వంటగ్యాస్ ఎల్పీజీ సిలిండర్లధరలను మాత్రం ఎలాంటిమార్పులుచేయలేదు. 14.2 కిలోల సిలిండర్‌ధరలు 903గానే ఉంచాయి. హోటళ్లు, రెస్టారెంట్లు వంటి సంస్థల్లో ఉపయోగించే సిలిండర్లకు రూ.209 పెంచాయి. దేశ రాజధానిలో ఈసిలిండర్ ఇపుడు 1731.50 రూపాయలుగా ఉంది. ముంబయిలో 1684, చొప్పున ఉన్నాయి. ఆదివారంనుంచి జెట్‌ఇంధనం అంటే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్‌ను ఐదుశాతంపెంచారు. అదేవిధంగా దేశ ఆర్థిక రాజధానిగా ఉన్న ముంబయి, కోల్‌కత్తా, చెన్నై నగరాల్లో కూడా ఈ పెరుగుదల కనిపిస్తున్నది. కోల్‌కత్తాలో 1636, చెన్నైలో 1695 రూపాయలు చొప్పున పెంచినట్లు తేలింది. ముంబయిలో 1684 రూపాయలుగా విక్రయిస్తున్నారు. ఇక గృహావసరాల సిలిండర్లు ఢిల్లీలో 903, కోల్‌కత్తాలో 929, ముంబయిలో 902.50, చెన్నైలో 918.50 రూపాయలుగా అమలవుతున్నాయి. వీటికి స్థానిక పన్నులు కూడా అదనంగా తోడవుతాయి. ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడవుతున్న బ్రాండ్లలో ఇండేన్ గ్యాస్‌తే ఆగ్రస్థానంగా ఉంది. అలాగే ఎల్పీజీ పరంగా ప్రపంచ వ్యాప్తంగా ఇండియన్ ఆయిల్‌కంపెనీ రెండో అతిపెద్ద కంపెనీగా ఉంది. మొత్తం ఆరుసైజుల్లో ఈ సిలిండర్లను ఐఒసి విక్రయిస్తోంది. 5 కిలోలు, 14.2 కిలోల సిలిండర్లే ఎక్కువగా గృహవసారాలకు వస్తున్నాయి. 19 కిలోలు, 47.5 కిలోలు, 425 కిలోల జంబో సిలిండర్లుకూడా పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు విక్రయిస్తారు. ఇటీవలే ఐదు కిలోలు, పదికిలోల సిలిండర్లను ఫైబర్ తయారీ సిలిండర్లలో విక్రయిస్తోంది. ఇక ఏటిఎఫ్ పరంగాచూస్తే ఐఒసి ఈధరలను అక్టోబరునెలలో ఐదుశాతంపెంచింది. ఆదివారంనుంచి ఢిల్లీలో కిలో లీటరు 1.18 లక్షలు, కోల్‌కత్తాలో 1.26 లక్షలు, ముంబయి, చెన్నైలలో ఈ ధరలు 1.10 లక్షలు, 1.22 లక్షలుగా ఉన్నాయి. దేశీయ ఎయిర్‌లైన్స్ల అంతర్జాతీయ రూట్లలో ఉన్న సంస్థలు కిలోలీటరుధరలు 1081.95 డాలర్లు ఢిల్లీలోను, 1120.56 డాలర్లు కోల్‌కత్తాలోను, 1080.51 ధరలు ముంబయిలోను, 1077.68 డాలర్లు ముంబయిలోను విక్రయిస్తున్నారు.



# భారత్‌లో అఫ్ఘాన్ దౌత్యకార్యాలయం మూసివేత


## కేర్‌టేకర్ హోదాలో భారత్ పర్యవేక్షణ

**న్యూఢిల్లీ,అక్టోబరు 1:** భారత్‌లో ఏర్పాటుచేసిన ఆఫ్ఘనిస్తాన్ దౌత్యకార్యాలయం కార్యకలాపాలను సస్పెండ్ చేసింది. సిబ్బంది, వనరుల కొరతతో పాటు దేశ ప్రయోజనాలను తీర్చలేకపోతున్నదని తాలిబన్‌ప్రభుత్వం భారత దౌత్యకార్యాలయాన్ని సస్పెండ్‌చేస్తున్నట్లుప్రకటించింది. దీనితో రెండేళ్లుగా మూతపడిన ఈ కార్యాలయాన్ని కేర్‌టేకర్ హోదాలో భారత్ పర్యవేక్షిస్తోంది. ఆఫ్ఘనిస్తాన్‌లో ఎన్నికైన ప్రజాప్రభుత్వాన్ని కూలదోసి తాలిబన్ అధికార పగ్గాలుచేపట్టినప్పటినుంచి ఈ రాయబార కార్యాలయం మూతపడింది. భారత్ తాలిబన్‌ప్రభుత్వాన్ని గుర్తించడంలేదని ప్రకటించినప్పటి నుంచి ఈ ఎంబసీ మూతపడింది. ఆనాటి ఆఫ్ఘన్ అధ్యక్షుడు అష్రాఫ్‌ఘనీ ఆధ్వర్యంలో నియమించిన దౌత్యవేత్త, సిబ్బంది కార్యకలాపాలను కొనసాగించారు. అయితే ఘనీ 2021లోనే కాబూల్‌నుంచి విదేశాలకు వెళ్లిపోయారు. ఈ ఏడాది తొలినాళ్లలో ఎంబసీ అధికార కుస్తీలో సవాళ్ల ఎదుర్కొన్నది. తాలిబన్‌లు నియమించిన ఛార్జ్ డ అఫైరిస్‌నియామకంలో వివాదం నెలకొంది. అప్పటివరకూ ఉన్న మముంద్‌జే స్థానంలో తాత్కాలిక వ్యక్తిని నియమించారు. ఈవివాదం రాజుకోవడంతో ఎంబసీ తర్వాత ఎలాంటి నాయకత్వ మార్పులు లేవని ప్రకటన విడుదలచేసింది. 2020నుంచి వాణిజ్య కౌన్సిలర్‌గా ఖాదిర్‌షా కొనసాగిన తర్వాతనుంచి బయలుదేరింది. ఆతర్వాత భారత విదేశాంగశాఖకు లిఃతపూర్వకంగా తాలిబన్ ప్రభుత్వం ఖాదిర్‌షాను దౌత్యవేత్తగా నియమించిందని లేఖరాసింది. భారత్‌నుంచి తగినంత మద్దతు లభించడంలేదని దీనివల్ల మరింతగా సేవలందించలేకపోతున్నా మని తెలిపింది.

# తుర్కియే పార్లమెంటువద్ద ఆత్మాహుతి దాడి

## ఇద్దరు అధికారులకు గాయాలు

**అంకారా, అక్టోబరు 1:** తుర్కియే రాజధాని అంకారాలో పార్లమెంటు భవనం సమీపంలో పేలుళ్ల సంభవించాయి. ఇద్దరు దుండగులు ఒక వాణిజ్యవాహనంలో ఉదయం 9.30 గంటలప్రాంతంలో అక్కడకు వచ్చారని, అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ జనరల్ డైరెక్టరేట్‌సెక్యూరిటీప్రవేశద్వారం వద్దకు చేరుకున్నారని, అక్కడే బాంబు దాడికిపాల్పడినట్లు ప్రభుత్వం ప్రకటన విడుదలచేసింది. ఇద్దరిలో



ఒకరు తనను తాను పేల్చేసుకున్నాడని, ఆ తర్వాత రెండో ఉగ్రవాదిని మాత్రం కాల్చివేసినట్లు మంత్రిత్వశాఖ సోషల్‌మీడియాలో పేర్కొంది. ఈ దాడుల్లో ఇద్దరు అధికారులకు స్వల్పగా యాలయ్యాయి. ఈ భవనంలోనే అనేక మంత్రిత్వశాఖలు కూడా ఉన్నాయి. టర్కీ పార్లమెంట్‌కూడా ఈ కాంప్లెక్స్‌లోనే నడుస్తుంది. ఆదివారం ఈ భవనాన్ని ప్రారంభించాల్సి ఉంది. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్‌ప్రసంగం తర్వాత ఈ కాంప్లెక్స్‌ను తెరుస్తారు. ఉగ్రవాదాన్ని, ఉగ్రవాదులను ఎన్నటికీ ఉపేక్షించబోమని తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ హెచ్చరించారు. పేలుడు జరిగిన ప్రాంతాన్ని అంతర్గత వ్యవహారాల మంత్రి యెర్లిఇకాయా సందర్శించారు. గాయపడిన అధికారులను అంకారా వర్సిటీ వైద్య బోధనాసుపత్రిలో చికిత్సకు చేర్పించినట్లు తెలిపారు. తుర్కియే పార్లమెంటు వద్ద జరిగినపేలుళ్ల నిస్సందేహంగా ఉగ్రవాదుల పనేనని పాక్ తాత్కాలికప్రధానిఅన్వరుల్ హక్ కాకకర్ పేర్కొన్నారు. ఈ దాడిపట్ల సౌదీ ప్రభుత్వం కూడా స్పందించింది. తుర్కియేకు తమ సంపూర్ణమద్దతు అందిస్తామని, ఉగ్రనిర్మూలనలో తోడుగా ఉంటామని ప్రకటించింది. పేలుడు జరిగిన కొన్ని గంటల తర్వాత తుర్కియే పార్లమెంటు సమావేశాలు యధావిధిగాప్రారంభం అయ్యాయి.

# దేశంలో కరోనా తాజా కేసులు - 56 మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 56 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,838కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,366మంది కోలుకోగా 440మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,601కి చేరాయి.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## సీఎం అవినీతి మకిలి అందరికీ అంటించాలని చూస్తున్నారు - మాజీ మంత్రి పితాని సత్యనారాయణ



ప్రభాతవార్త నరసాపురం : రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అనేది మనుగడలో లేకుండా పోతుందని ప్రశ్నించే వ్యక్తులను పోలీసు శక్తితో ముఖ్యమంత్రి అనచి వేస్తున్నారని మాజీ మంత్రి దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు పీతాని సత్యనారాయణ పితాని సత్యనారాయణ అన్నారు రాష్ట్రంలో ఎవరిని అరెస్టు చేసిన తమ ఉద్యమం కొనసాగిస్తామని మరింత బలపరుస్తామన్నారు మంత్రుల గురించి మాట్లాడుతూ కొందరు చేసిన ప్రమాణాలను నైతికతను పూర్తిగా వదిలివేసి మాట్లాడుతున్నారని విమర్శించారు చంద్రబాబు అరెస్టును ఆయన ఖండించారు పొత్తూరు రామరాజు రవీంద్రనాథ్ ఠాగూర్ కొల్లు పెద్దిరాజు పాలూరు బాబ్జి జక్కం శ్రీమన్నారాయణ సంకు భాస్కర్ భూపతి నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు

## పాలకొల్లులో అల్లు జయంతి



పాలకొల్లు ప్రభాతవార్త : వెండి తెరపై ఐదు దశాబ్దాల పాటు నవ్వులు పండించిన హాస్యనటుడు అల్లు రామలింగయ్య జయంతిని చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు అల్లు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సంఘ అధ్యక్షులు సెడగం సురేంద్ర ప్రధాన కార్యదర్శి కొమ్ముల దినేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛభారత్ లో నవ సైనిక్ కేడెట్స్



నరసాపురం ప్రభాతవార్త : స్థానిక శ్రీ వై యన్ కళాశాలలో సెవెంత్ ఆంధ్రా నేవల్ యూనిట్ వారి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఆల్ ఇండియా నవ సైనిక్ శిక్షణా శిబిరంలో కేడేట్స్ రేపు గాంధీ జయంతిని పురస్కరించుకుని శాంతి ర్యాలీ చేస్తూ వెళ్లి గోదావరి ఏటి గట్టున స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంప్ కమాండెంట్ జి. భరత్ భూషణ్ మాట్లాడుతూ, "అక్టోబర్ 1వ తేది స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ పిలుపు మేరకు మన చుట్టూ ఉన్న ప్రాంతం స్వచ్ఛతగా అనగా పరిశుభ్రంగా ఉంచి మంచి ఆరోగ్యం వంతులుగా ఉండాలని, వ్యక్తిగత శుభ్రత పరిసరాల శుభ్రత విద్యార్థి దశ నుండి పాటి%శీ%చి ప్రజలలో అవగాహన కల్పిస్తే, ఏపీ స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా మారి ప్రమాదకరమైన వ్యాధుల నుండి మనం మన చుట్టూ ఉన్న ప్రాంత ప్రజలను కాపాడడం జరుగుతుందని" తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛత సేవే అభిమతమని, ప్లాస్టిక్ సంచులు వద్దు గుడ్డ సంచులను వాడాలని నినాదాలు చేశారు. ప్లాస్టిక్ వాడకంపై ప్రమాదాలను గురించి కేడేట్స్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.పి.వి అప్పారావు, కళాశాల వైస్-ప్రిన్సిపల్స్ డా.చింతపల్లి కనకారావు, బెజవాడ వెంకటరత్నం, కళాశాల డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, సబ్ లెఫ్టినెంట్ రమణ రామారావు, సబ్ లెఫ్టినెంట్ జి. సునీత పాల్గొన్నారు.


## ధ్యానం ద్వారా ఆత్మ జ్ఞాని కావాలి

అత్తిలి -అక్టోబర్ 1( ప్రభాత వార్త ):సద్గురువులు అందించే జ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తణుకు నకు చెందిన పిరమిడ్ మాస్టర్ పి .మణికుమార్ అన్నారు .అత్తిలి దాసం ప్రసాద్ గృహం వద్ద పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ మూవ్మెంట్ ఆధ్వర్యంలో ధ్యానంపై శిక్షణ ఇచ్చారు .ధ్యానం కుదరాలంటే ప్రతి ఒక్కరు శాఖాహారులు కావాలన్నారు .అమెరికా వంటి దేశాలలో 25 శాతం శాఖాహారులుగా మరారన్నారు .కొన్ని దేశాలలో ధ్యానం నిమిత్తం వారి మతాలను కూడా స్వచ్ఛందంగా వదులుకున్నారని అన్నారు .ప్రతి ఒక్కరు ఆత్మ స్వరూపులుగా బావించాలన్నారు .ఒక్కొక్క యుగంలో ఒక్కొక్క పరమ గురువులు ఉద్భవించారని చెప్పారు .కలి యుగంలో శంకరాచార్యులు , గౌతమ బుద్ధుడు , పత్రీజీ మహర్షి పరమ గురువులుగా గుర్తింపు పొందారన్నారు .లోకంలో ఏది శాశ్వితం కాదని గుర్తించి వర్తమానంలో జీవించాలన్నరు .ధ్యానం లో ఎరుక కల్గి ఉండటం ముఖ్యమన్నారు .ధ్యాని గురువు స్థాయికి ఎదిగి ఆత్మ జ్ఞానులు కావాలన్నారు. కార్యక్రమంలో అత్తిలి పిరమిడ్ మాస్టర్ పంజా ప్రసాద్ దాసం ప్రసాద్ , మణిక్యాలరావు , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూరు లో స్వచ్ఛత హై సేవ కార్యక్రమం లో మంత్రి కారుమూరి

అత్తిలి - అక్టోబర్ 1( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం వేల్పూరు గ్రామంలో జరిగిన స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి రోడ్లు శుభ్ర పరిచారు. గాంధీజీ సూచించిన స్వచ్ఛ సేవను ప్రతీ ఒక్కరు అలవర్చుకోవాలని కోరారు .సబ్ డివిజన్ కార్యాలయం వద్ద తణుకు ట్రాన్స్కో సబ్ డివిజన్ కార్యాలయం వద్ద ట్రాన్స్కో డిప్యూటీ డీఈ సిహెచ్ .రామకృష్ణ ఆధ్వర్యంలో స్వచ్ఛత హై సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాధ్ ,వైసీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య , , చిట్టూరి సుబ్బారావు చౌద. జక్కంశెట్టి రాజేంద్ర ప్రసాద్ , ప్రత్యేకాధికారి సలాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## వెంకట్రాయపురం పాఠశాల లో స్వచ్ఛతే సేవ కార్యక్రమం



అత్తిలి -అక్టోబర్ 1( ప్రభాత వార్త ):ప్రతి విద్యార్థి చదువుతోపాటు సమాజ సేవా కార్యక్రమంలో పాల్గొని దేశాభివృద్ధికి కృషి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెదపాటి గోపాలకృష్ణ ప్రసాద్ తెలిపారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు తణుకుమండలం , వెంకట్రాయపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి , పొడి చెత్తను తొలగించి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాలకృష్ణ ప్రసాద్ , అమ్మాజీ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 383 వ రోజుకు చేరిన అన్న కాంటీన్





అత్తిలి -అక్టోబర్ 1( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ గారి ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నకాంటీన్ 383వ రోజు క చేరుకుంది. ఉనికిలి కి చెందిన నెక్కంటి ఆనంద్ , సుబ్బమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు,మాజీ ఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి, మండల టిడిపి కార్యదర్శి ఆల్తి సత్యన్నారాయణ, బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,కొరిపల్లి ప్రసాద్, కందుల చైతన్య,వర్రీ శ్రీను, గొనగాల సూర్యరాజు, చేకూరి రవి,కొరిపల్లి విజయకుమార్,కొత్తపల్లి సెషవిరి తులసే చిరంజీవి, చిట్టాల పార్వతి, బడేటి సత్రామూర్తి,మన్యం దానయ్య , తదితరులు పాల్గొన్నారు.

## చిన్న తిరుపతి లో స్వచ్ఛభారత్ వైపు ఓ అడుగు ముందుకువేద్దాంఅంటున్న నేతలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మన భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోడీ.పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చిన్న వెంకన్న సన్నిధి వద్ద నుండి పంచాయతీ ఆఫీస్ వరకు జడ్పిటిసి మండల గ్రామ అధికారులు, నాయకులతో కలిసి రోడ్లను శుభ్రపరుస్తు అనంతరం గ్రామాల్లోపరిశుభ్రతగురించి గ్రామస్తులకు వివరించారు. మన గ్రామాలను మనమే శుభ్రపరచుకోవాలని తెలిపారు. స్థానిక సర్పంచ్ కుంటం స్వర్ణలత సతీష్ ,ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూలు,ఇ ఆర్ డి ఓ.సుబ్బారాయన్,ఎంపీడీవో తిరుమలరావు,ఎమ్మార్వో సతీష్,నూవ ర్నెంట్ వెంకటేశ్వరరావు,మండల స్థాయి అధికారులు,పంచాయితీ సెక్రటరీ వెంకటేశ్వరరావు, డిజిటల్ అసిస్టెంట్ ఆఫీసర్ కార్తీక్, వెల్ఫేర్ అసిస్టెంట్ పురుషోత్తం,కొమ్ముగూడెం సచివాలయ సెక్రటరీ ఆకుల రాణి,డిజిటల్ అసిస్టెంట్ రఘునందన్, వెల్ఫేర్ అసిస్టెంట్ సాదిక్,చిలుకూరి నాగ సుబ్రహ్మణ్యం, నడికట్టి సీతారామాంజనేయులు, (చిన్న )సిబ్బంది వాలంటీర్లు, అంగన్ వాడిటీచర్లు,ఆయాలు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా మార్ట్ ను ప్రారంభించిన మంత్రి కారుమూరి



అత్తిలి -అక్టోబర్ 1( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గం వేల్పూరు గ్రామంలో డ్వాక్రా మహిళల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "మహిళా మార్ట్" ను రాష్ట్ర పౌరసరఫరాల , వినియోగదారుల వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ప్రారంభోత్సవం చేసారు. మహిళలు పెట్టుబడిపెట్టి తక్కువధరలకు నిత్యవసరవస్తువులు విక్రయించటం అభినందనీయమని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. 17వేలమంది 210 రూపాయలు వంతున 34 లక్షల 16 వేలు పెట్టుబడి పెట్టటం అభినందనీయమన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు . కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు వంక రవీంద్ర నాధ్, డీఆర్డీఏ పిడి ఎంఎస్ ఎస్ వేణుగోపాల్ డీపీఎం ఎం. శ్రీనివాసరావు ఎపిఎం ఏ .రామకృష్ణ , ఎంపిడిఓ .కె .కిరణ్ కుమార్ ప్రత్యేకాధికారి ఎస్.శ్రీనివాసరావు , ఎంపిపి .రుద్రు ధనరాజు , జెడ్పిటిసి ముళ్ళపూడి అన్నపూర్ణాదేవి , నున్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణ స్వచ్ఛత లక్ష్యం - కలెక్టర్ ప్రశాంతి









భీమవరం:ప్రభాతవార్త : స్వచ్ఛత హి సేవ కార్యక్రమం స్ఫూర్తితో పరిసరాల పరిశుభ్రత పై పూర్తి అవగాహన కలిగి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రజలను కోరారు. ఆదివారం స్థానిక అభిరుచి హోటల్ పక్కన ఉన్న గొల్లవాని తిప్ప కెనాల్ కు ఇరువైపులా ఉన్న గట్ల పై ఉన్న చెత్తను తొలగించేందుకు కళాశాల విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, వివిద శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి స్వయంగా శ్రమదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా దేశ ప్రధాని,రాష్ట్ర ప్రభుత్వం పిలుపుతో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం నేడు చేపట్టడం జరిగిందన్నారు. దేశం, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో నూరు శాతం పరిశుభ్రత లక్ష్యంగా ఒక రోజు ఒక గంట స్వచ్ఛతా కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛందంగా చేపట్టడం జరిగిందన్నారు. చెత్తను తొలగించడానికి, తగ్గించడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, దీనిపై ప్రజలలో పూర్తి అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశం అన్నారు. మన ఇంటి తో పాటు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచినప్పుడే ఆయా ప్రాంతాలు రోగ కారకాలకు దూరంగా ఉంటాయన్నారు. కొంతమంది వారి ఇంటిలోనీ చెత్తను కాలవల్లో, డ్రెయిన్లులో వేయడం వలన త్రాగు జలాలు కలుషితంగా మారి ప్రాణాంతకమైన రోగాలకు కారణం అవుతున్నాయని, ఈ విషయాన్ని ప్రజలు మదిలో ఎప్పుడు గుర్తించుకుని, చెత్తను ఇంటి వద్దకు వచ్చిన పారిశుద్ధ్య కార్మికులకు మాత్రమే అప్పగించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, పారిశ్రామిక ప్రాంతాలలో స్వచ్ఛత కార్యక్రమాన్ని కంటికి కనిపించేఅంత స్పష్టంగా నిర్వహించి సంబంధిత ఫోటోగ్రాఫ్స్ ను వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు రోడ్డు ఊడవడం లేదు, డ్రైన్ క్లీన్ చేయడం లేదు అనే ముందు ఒక్క క్షణం ఆలోచించి మనం చెత్తను డ్రైన్ లో వేయడం, రోడ్డుమీద పారబోయడం మానుకోవాలని తెలిపారు. ప్లాస్టిక్ వలన అనర్థాలు ఏమిటో ప్రతి ఒక్కరికి తెలిసినను దాని నుండి దూరంగా ఉ ఒడటం లేదని, సింగిల్ ప్లాస్టిక్ యూసేజ్ ని ఖచ్చితంగా మానుకోవాలని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ను దూరం పెట్టి, పర్యావరణహితానికి దోహదపడేవి వినియోగించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం భీమవరం మండలంలోని కొవ్వాడ అన్నవరం పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి అక్కడ చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక మండల అధికారులకు సూచనలు జారీ చేశారు. గ్రామాలలో స్వచ్ఛతకు గ్రామ ప్రజలను కూడా భాగస్వామ్యం చేయాలని, స్వచ్ఛతపై వారికే అవగాహన కలిగేలా వారిని కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్రేరేపించాలన్నారు అప్పుడే గ్రామాల పరిశుభ్రతతోపాటు, జల వనరులు కలుషితం కాకుండా నిరోధించగలమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనరు యం శ్యామల, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, తహశీల్దారు వై. రవి కుమార్, యంపిడివో కె.వెంకట లక్ష్మి, మున్సిపల్ ఇంజనీరు పి త్రినాథ రావు, బివిరాజు కళాశాల ప్రిన్సిపాల్ ఐఆర్ కె రాజు, వైస్ ప్రిన్సిపాల్ సి హెచ్ వి సత్యనారా యణ, వార్డు సచివాలయం సిబ్బంది, పురపాలక సంఘం సిబ్బంది, వార్డు వాలంటీర్లు, పట్టణ పలు కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వేల్పూరు లో సుందరయ్య స్తూపం ఆవిష్కరణ



అత్తిలి -అక్టోబర్ 1( ప్రభాత వార్త ): నాడు సుందరయ్య తన ఆస్తిని పేదలకి పంచిపెడితే నేటి పాలకులు ప్రజల సంపదను దోసుకుంటున్నారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు విమర్శించారు. వేల్పూర్ బైపాస్ రోడ్ లో నిర్మించిన స్వాతంత్ర సమరయోధులు పుచ్చలపల్లి సుందరయ్య స్మారక స్థూపాన్ని ఆయన ప్రారంభించారు. స్మారక సభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బల్ల చినవీరభద్రరావు అధ్యక్షత వహించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ పేదలపై భారాలు మోపుతూ కార్పొరేట్లకు కోట్లు దోసి పెడుతున్న పరిస్థితి ఉందన్నారు. సుందరయ్య పార్లమెంట్లో ప్రజల సమస్యలను లేవనెత్తి బయట ప్రజా పోరాటాలు నిర్వహించేవాడన్నారు . సిఐటియు జిల్లా కార్యదర్శి పి వీ ప్రతాప్, ఐలు జిల్లా కార్యదర్శి కామన మునీ స్వామి , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ ,జిల్లా ఉపాధ్యక్షులు కౌరు పెద్దిరాజు, కే సోమరాజు లు పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు శ్రామిక మహిళ జిల్లా నాయకులు ఏ అజయ్ కుమారి, జగ్గం శెట్టి వెంకటలక్ష్మి ,మండల కార్యదర్శి దొంగల నాగేశ్వరరావు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షు కార్యదర్శులు షేక్ వలి ,బి చైతన్య ప్రసాద్, వాసా వెంకటేశ్వరావు, పూతినీడి పద్మ, కరేళ్ల అర్జున్, వాసా పోసియ్య, కర్ణాటపు నరసింహారావు, చీడపల్లి రామకృష్ణ మాట్లాడారు.

## స్వచ్ఛత అనేది అందరి బాధ్యత అది నిరంతర ప్రక్రియ ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాదరాజు



నరసాపురం: ప్రభాతవార్త :స్వచ్ఛభారత్ అనేది అందరి బాధ్యత,నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు... జాతిపిత మహాత్మా గాంధీ154 వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపు మేరకు నరసాపురం పట్టణంలో ఆదివారం ఉదయం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమమును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.పట్టణంలో థామస్ బ్రిడ్జి వద్ద నుండి రుస్తుం బాధ బల్లకట్టు వంతెన వరకు జాతీయ రహదారి ఇరుపక్కల ఉన్న చెత్త చెదారం వేరే కార్యక్రమంలో ఆయన అందరితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను స్వయంగా తీయడం జరిగింది. ముఖ్యంగా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా చేయాలని అందరినీ ఉత్తేజపరిచారు. స్వయంగా పరిశుభ్రత కార్యక్రమంలో పాలుపంచు కున్నారు .చీపురు పట్టుకుని శుభ్రం చేశారు. నరసాపురం ప్రధాన కాలువ గట్టు ఒడ్డున పాడవేసిన ప్లాస్టిక్ గ్లాసులను గమనించిన ఆయన వాటిని శుభ్రంగా తీయడం జరిగినది .వీటికి కారకులైన షాపులు వారికి నోటీసులు ఇచ్చి డస్ట్ బిన్నులు ఏర్పాటు చేయవలసిందిగా మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ తన జీవితాంతం పారిశుద్ధ్యనికి అపారమైన ప్రాధాన్యతను ఇచ్చేవారని ఆయన అన్నారు. వారి పనులను ఆయనే స్వయంగా చేసుకునేవారని అన్నారు.ఆయన కన్న కళలను గ్రామ స్వరాజ్యమును మనం పాటించాలని చెప్పారు. ఆజాదిక అమృత కార్యక్రమంలో భాగంగా గత నాలుగు సంవత్సరాలుగా భారత ప్రధాని పిలుపుమేరకు స్వచ్ఛత సేవా కార్యక్రమాలను మన రాష్ట్రంలో నిర్వహించుకోవడం. జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమం కు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.ఈ కీలకమైన పరిశుభ్రత కార్యక్రమంలో పరిశుభ్రమైన దేశాన్ని నిర్మించే ఈ ప్రయత్నంలో మనమందరం భాగస్వాములై పట్టణము వార్డు గ్రామాల్లో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో విజయవంతం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనరు డా . కె వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డు చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ వార్డు కౌన్సిలర్లు, కేసరి గంగరాజు, సిర్రా కాంతమ్మ, కావలి నాని, మల్లాడి బుజ్జి, బర్రె శంకర్, గోరి సత్తిబాబు,1, నుండి 15, క్లస్టర్ల సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బంది ,పట్టణ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నాం : ఆళ్ల నాని



**ప్రభాతవార్త-ఏలూరు :** సమాజంలో అన్ని వర్గాల సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. దేవాంగ సంక్షేమ సంఘం, నూర్ భాషా సంక్షేమ సంఘం నాయకులు ఆళ్ల నానిని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. తమ సమస్యలపై విజ్ఞాపనపత్రం అందించారు. ఈ మేరకు స్పందించిన ఆళ్ల నాని వారి సంఘాలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణ నిమిత్తం దేవాంగ సంఘానికి స్థలాలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ పరిధిలో శుభకార్యాలకు, తదితర కార్యక్రమాలకు అనువుగా ఆయా వర్గాలకు సామాజిక భవనాల నిర్మాణం కోసం స్థలాలు కేటాయిస్తున్నామని అన్నారు. నవరత్నాలతో వివక్షకు తావు లేకుండా అర్హులందరికీ పథకాలు అందిస్తున్నామని అన్నారు. ప్రజలందరికీ మంచి చేస్తున్న తమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. తమ విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం స్థలాలు మంజూరు చేసిన ఆళ్ల నానికి ఆయా సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, షేక్ సత్తార్, గాజుల బాజి, అలంకార్ సుభాని, బాషా, ఫరీద్ బళ్ళా రవి కుమార్, బి.పూర్ణ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రజల ఆరోగ్యంకోసం అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎవరి గ్రామాలను వారే పరిశుభ్రంగా ఉంచాలని జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఝాన్సీరాణి అన్నారు. మండలంలోని లక్కవరం మేజర్ పంచాయతీలో ఆదివారం జరిగిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో శ్రమదానం చేశారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరిగింది. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఎంపీడీవో విజయప్రసాద్, సర్పంచ్ గల్లా వెంకటరమణ, ఎంపీపీ కొదమ జ్యోతి, మండల పరిషత్ ఏవో చుక్కా గోపాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి పగడం నాగేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ సునీల్‌కుమార్, వైసీపీ నాయకులు వందనపు సూర్యప్రకాశరావు, దల్లి నాగేశ్వరరావు (మెంబర్0, నిమ్మ గుర్నాథరావు, చిల్ల దుర్గారెడ్డి, మల్లెలి సూరి, పంచాయతీ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## వృద్ధుల పరిరక్షణ చట్టం అమలుపర్చాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : వృద్ధుల పరిరక్షణ చట్టం–2007ను అమలుపర్చాలని సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుకునూరి రామచంద్రరావు డిమాండ్ చేశారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక బాపూజీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ వృద్ధులను, వారి కుటుంబాలను సమాజం ఆదరించాలని, వృద్ధుల పరిరక్షణ చట్టం –2007ను అమలుచేయాలని, వృద్ధులంటే వృద్ధులు కాదనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామచంద్రరావు, కుప్పాల కోటేశ్వరరావు, రాయనేని భాస్కరరావు, బోడా సత్యనారాయణ; కోడూరి ఆంజనేయ శర్మ, లంక రఘురామ్, డీవీవీఎస్.నారాయణ, వెంకన్న, భాస్కరరావు చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రదర్శన...మానవహారం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నుంచి మసీదు సెంటర్ వరకు ర్యాలీ, అనంతరం మానవహారం కార్యక్రమాలను నిర్వహించనున్నామని కమిషనర్ పి.భవానీప్రసాద్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అందరూ పాల్గొనాలని కోరారు.

## జంగారెడ్డిగూడెంలో ఇండియన్ స్వచ్ఛత లీగ్



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం పరిధిలో ఆదివారం అన్ని సచివాలయాల పరిధిలోని వార్డుల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్, గ్రామీణ సంయుక్తంగా ఇండియన్ స్వచ్ఛత లీగ్ 2.0 సంబంధించి ఉదయం 10 నుంచి 11 గంటల వరకు పలు ప్రదేశాలను పరిశుభ్రపర్చారు. స్వచ్ఛందంగా శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శనలు జరిగాయి. పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు సచివాలయాల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారని కమిషనర్ భవానీప్రసాద్ తెలిపారు.

## వైసీపీ మండల అధ్యక్షులు వీరే...!





జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరు జిల్లాలో వైసీపీ మండల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఏలూరు జిల్లాలోని ఏలూరు, దెందులూరు, కైకలూరు, ఉంగుటూరు, చింతలపూడి, నూజివీడు, పోలవరం నియోజకవర్గంలోని మండలాలు, పట్టణాలకు అధ్యక్షులను నియమించారు. చింతలపూడి నియోజకవర్గంలో చింతలపూడి పట్టణానికి కొప్పుల నాగు, చింతలపూడి మండలానికి జగ్గవరపు జానకీరెడ్డి, కామవరపుకోట టౌన్, మండలానికి మిడతా రమేష్, జంగారెడ్డిగూడెం పట్టణానికి అచ్యుతరామయ్య (అచ్చిరాజు), మండలానికి వామిశెట్టి హరిబాబు, లింగపాలెం మండలానికి కొఠారి మోహన్‌లను నియమించారు. పోలవరం నియోజకవర్గంలోని టి.నర్సాపురం మండలానికి రామభద్రరాజు (శ్రీనురాజు), నరసింహరాజు (కుకునూరు), అల్లూరి రత్నాజీరావు (బుట్టాయగూడెం), చందా ప్రసాద్ (జీలుగుమిల్లి), బుగ్గా మురళీకృష్ణ (పోలవరం), గొడ్డేటి నాగేశ్వరరావు (కొయ్యలగూడెం), డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ (వేలేరుపాడు)లను నియమించారు. ఏలూరు జిల్లాలో మండల అధ్యక్ష పదవి పొందిన వారిలో ఏకైక మహిళ జగ్గవరపు జానకీరెడ్డి ఉండటం విశేషం. ఈమె ప్రస్తుతం చింతలపూడి ఏఎంసీ చైర్‌పర్సన్‌గా, చింతలపూడి మండల అధ్యక్షురాలిగా ఉన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి సీనియర్ నాయకులు చిటికెల అచ్యుతరామయ్యకు పదవి లభించగా, మ ండల అధ్యక్షుడిగా వామిశెట్టి హరిబాబు రెండవసారి అధ్యక్ష పదవిని అలంకరించనున్నారు. నూతనంగా పదవులు పొందిన వారిని ఆదివారం పలువురు వైసీపీ నాయకులు అభినందించారు.

## రిటైర్డ్ ఎస్ బి ఐ మేనేజర్ ను సత్కరించిన లయన్స్ క్లబ్



అత్తిలి –అక్టోబర్ 1( ప్రభాత వార్త ):అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ దినోత్సవం సందర్భం గా రిటైర్డ్ ఎస్బి ఐ మేనేజర్ బండి గంగాధరరావును సత్కారించారు .క్లబ్ సభ్యులు బి .రజని , సుజాత , శీతల వెంకటనారాయణ యాతం రాంబాబు , వర్ధినీడి శివ పి .సోమసుందర్ తదితరులు పాల్గొన్నారు .

## మహా పాదయాత్రకు బైక్ పైతరలివెళ్లిన ఆరిమిల్లి

అత్తిలి –అక్టోబర్ 1( ప్రభాత వార్త ):మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నియోజకవర్గ ఇన్చార్జిలతో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో చేపట్టిన పాదయాత్రలో తణుకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. తణుకు నియోజకవర్గం నుంచి ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు తాడేపల్లిగూడెం వరకు బైక్ ర్యాలీగా వెళ్లి తాడేపల్లిగూడెం చంద్రబాబు నాయుడు అరెస్ట్ ఖండిస్తూ మహా పాదయాత్రలో పాల్గొన్నారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించిన మహా పాదయాత్ర లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విధులను నిర్వహిస్తున్న కానిస్టేబుల్ పై దాడి ముద్దాయి అరెస్టు.



ఆగిరిపల్లి అక్టోబర్ 1 ప్రభాతవార్త.: స్థానిక గౌడ బజారులోని వినాయకుడి నిమజ్జన గ్రామోత్సవం నిర్వహిస్తూ ఉండగా ఆదివారం రాత్రి రెండు గంటల సమయంలో డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ నరేంద్ర ఊరేగింపు త్వరగా కానివ్వండి ఇప్పటికే ఆలస్యమైంది అని అనటంతో ఉలాస రామకృష్ణ అనే వ్యక్తి లావు పాటికర్రతో నరేంద్ర తలపై ఎడమవైపు కొట్టగా కానిస్టేబుల్ అక్కడే రక్తపు గాయాలతో క్రిందపడిపోయి స్పృహ కోల్పోవడం జరిగింది. నరేంద్రను విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి పోలీసులు వైద్యం నిర్వహిస్తున్నారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ఎస్పీ ఆదేశాల మేరకు హైదరాబాదు పంపడం జరిగింది. ఎస్పీ మేరీ ప్రశాంతి ప్రతిష్టాత్మకంగా తీసుకొని డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ పర్యవేక్షణలో నూజివీడు సీఐ బాల సురేష్ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్సై చంటిబాబు సిబ్బంది సహాయంతో ప్ర త్యేక బృందాలు ఏర్పాటు చేసి ముద్దాయిని చాకచక్యంగాపట్టుకొని అరెస్ట్ చేశారు. చట్టాన్ని ఎవరైనా చేతిలోకి తీసుకుంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై రోడ్డు సీట్లు ఓపెన్ చేస్తామని అశోక్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.



పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల అరెస్ట్ తాడేపల్లి గూడెం లో నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెష్ట్ ను నిరసిస్తూ జరగుతున్న ర్యాలి కార్యక్రమానికి పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్ నుండి పాదయాత్రగా బయలుదేరి నడుస్తున్న శాసనసభ్యులు డా.నిమ్మల రామానాయుడును అడ్డుకుని అరెస్టు చేసిన పోలీసులు. అరెస్టులు తెలుగుదేశం శ్రేణులు ఖండించారు. పాలకొల్లు ప్రభాతవార్త

## లక్కవరంలో భర్తపై భార్య దాడి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని లక్కవరంలో ఆదివారం బాకి ఏడుకొండలు (43)పై భార్య, భర్త తలపై గుణపంతో బలంగా మోదడంతో తీవ్రంగా గాయపడ్డారు. లక్కవరం పోలీస్ స్టేషన్ పక్కనే జరిగిన ఈ సంఘటనతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆసుపత్రికి తరలించారు. దాడి చేసిన భార్య అక్కడ నుంచి పరారైనట్లు స్థానికులు చెబుతున్నారు. లక్కవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## స్వచ్ఛ...ఇలింద్రపర్రు దిశగా అడుగులు వేయాలి



పెనుమంట్ర అక్టోబర్–01, ప్రభాతవార్త: స్వచ్ఛ...ఇలింద్రపర్రు దిశగా అడుగులు వేయాలని పెనుమంట్ర ఎంపీపీ ఎంపీపీ కర్రి వెంకట నారాయణ రెడ్డి (వాసు రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ఎస్ ఇలింద్రపర్రు గ్రామపంచాయతీ పరిధిలోని హై స్కూల్ ఏరియా మరియు గ్రామపంచాయతీ వద్ద స్వచ్ఛత–హీ–సేవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వాసు రెడ్డి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, శ్రమదాన పిలుపునిచ్చారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్తాచెదారం కాలువలలో రోడ్లపై పడవేయకుండా పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటె చెత్తా,చెదారంతో దోమలు, పెరిగి అనారోగ్య వాతావరణం ఏర్పడు తుందన్నారు. పరిసరాల పరిశుభ్రతతో అంటు వ్యాధులను తరిమి కొట్టి ప్రతీ ఒక్కరూ ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించు కోవాలన్నారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, మరియు ఎంపీటీసీ సభ్యులు ,గ్రామ పెద్దలు, గ్రామ కన్వీనర్లు, గ్రామ నాయకులు, గ్రామ సచివాలయం వాలంటీర్స్ మరియు గ్రామ సచివాలయం సిబ్బంది, జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, డ్వాక్రా సిఏలు, గ్రామ ప్రజల సహకారంతో 150 మందితో ఈ శ్రమదాన కార్యక్రమం విజయవంతం చేయడమైనది. అనంతరం రహదారులకు ఇరువైపులా చెత్తాచెదారం తొలగించారు. అలాగే పెనుమంట్ర లో సర్పంచ్ తాడి పర్తి ప్రియాంక, నెగ్గిపుడి లో సర్పంచ్ మామిడి శెట్టి ధనలక్ష్మి ఆధ్వర్యంలో వార్డు నెంబర్ లు గుత్తుల సాల్మన్ దొర, కొవ్వూరి సీత ఈ కార్యక్రమం చేపట్టారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం కొనసాగాయి. ఈ దీక్షలు పట్టణ పార్టీ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఆధ్వర్యంలో జరిగాయి. పలువురు నాయకులు దీక్షల్లో కూర్చొన్నారు. దీక్షాదారులకు పట్టణ పార్టీ అధ్యక్షుడు రావూరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి తూటికుంట రాము, బొబ్బర రాజ్‌పాల్, చెరుకూరి శ్రీధర్, చిట్రోజు తాతాజీ, చేను ప్రసాద్, షేక్ నజీర్, షేక్ యాకూబ్ తదితరులు పూలదండలను వేసి దీక్షను ప్రారంభించారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన వారిలో పెనుమర్తి రామ్‌కుమార్, సూర్యశ్రీనివాసరావు, గుళ్ళపూడి శ్రీదేవి, సూరిబాబు తదితరులు ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రతకై కదిలిన అధికార యంత్రాంగం

### -స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేసిన కలెక్టర్ వెంకటేష్, అధికారులు



ప్రభాతవార్త–ఏలూరు : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని నినాదంతో రోడ్లను శుభ్రపరిచేందుకు అధికార యంత్రాంగం కదిలింది. తాము నివసిస్తున్న నివాసాలతో పాటు విధులు నిర్వహిస్తున్న కార్యాలయాలు ప్రజలు నడిగాడే బహిరంగ ప్రదేశాల్లో ఇస్తానుసారం చెత్తాచెదారం పార వేయకుండా ప్రతి ఒక్కరు వ్యక్తిగత బాధ్యత కలిగి ఉండాలని నినాదాన్ని ప్రజలకు చేరవేసే విధంగా జిల్లా కలెక్టర్ నుండి కిందిస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి ఆదివారం జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సేవా కార్యక్రమంలో ప్రజలను సైతం భాగస్వాములను చేస్తూ వారిలో చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నాన్ని జిల్లా యంత్రాంగం నిర్విఘ్నంగా పూర్తి చేసింది. జిల్లాలో అనేక ప్రాంతాల్లో ప్రజల భాగస్వామ్యంతో పరిసరాలను పరిశుభ్రపరిచే కార్యక్రమంలో అధికారులు ఆదివారం నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగానే ఆదివారం ఏలూరు రూరల్ మండలం మల్కాపురంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులతో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జలశక్తి, హౌసింగ్, అర్బన్ వ్యవహారాల మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో 2023 సెప్టెంబర్, 15వ తేదీ నుండి 2023 అక్టోబర్,2వ తేదీ వరకు దేశంలోని అన్ని గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలందు "స్వచ్ఛతా హి సేవ" కార్యక్రమంలో భాగంగా ఆదివారం మల్కాపురం గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, గ్రామస్తులతో కలిసి శ్రమదానం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే పట్టణాలు, గ్రామాలు ఆరోగ్యవంతంగా పరిఢవిల్లుతాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయాలను



ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, డిపిఓ తూతిక విశ్వనాథ్ శ్రీనివాస్, డివిజనల్ పంచాయతీ అధికారి చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముదినీ సింగ్, తాహాశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ప్రణవి, గ్రామ సర్పంచ్ పి సునీత, వివిధ శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఆది వారం 19వ రోజు పాలకొల్లులో స్వర్ణకారులు సంఘం ఆధ్వర్యంలో బాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ, పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్ దగర ఉన్న శిబిరం వద్ద స్వర్ణ కారులు అందరూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభాతవార్త పాలకొల్లు

## సమాచార శాఖ కార్యాలయంలో స్వచ్ఛతా హి సేవ



ప్రభాతవార్త–ఏలూరు : ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతతకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు అన్నారు. స్థానిక జిల్లా సమాచార పౌరసందాధికారి కార్యాలయంలో ఆదివారం 'స్వచ్ఛతా హి సేవ ' కార్యక్రమంలో భాగంగా సిబ్బంది 'శ్రమదానం' కార్యక్రమం జరిగింది. సిబ్బంది అందరూ కార్యాలయం పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటె చెత్తా, చెదారంతో దోమలు, పెరిగి అనారోగ్య వాతావరం ఏర్పడుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ప్రతీ ఒక్కరూ ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది సిహెచ్.దుర్గాప్రసాద్, డి.సౌరిప్రసాద్, టి.బాబురావు, పి.సాగర్, మల్లీశ్వరి, ఎస్.గంగాధర్, పి.శారద, రేష్మ, ప్రభృతులు పాల్గొన్నారు.

## కొత్త సత్యనారాయణమూర్తి కి సేవా రత్న అవార్డు



పెనుమంట్ర, అక్టోబర్–01, ప్రభాతవార్త: విద్యా, సామాజిక, సేవా ఆధ్యాత్మిక రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న మానవతా జిల్లా కార్యదర్శి కొత్త సత్యనారాయణమూర్తికి పాలకొల్లు ఆయుర్వేద జ్యోతి మాసపత్రిక మరియు ఆరంభ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత నేత్రన్ దుర్గేష్ ఆధ్వర్యంలో కొత్త కి సేవ రత్న అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవతా రాష్ట్ర కన్వీనర్ కోడూరి రాధా పుష్పవతి, గమిని రాంబాబు, పెనుమంట్ర జడ్పిటిసి కర్రి గౌరీ సుభాషిని వేణుబాబు, కలిదిండి రామచంద్ర రాజు, మానవతా పెనుమంట్ర మండల ప్రెసిడెంట్ బాణాల శ్రీనివాసరావు, సెక్రెటరీ బండి ప్రసాద్, ట్రెజరర్ శ్రీనివాసుల మురళీకృష్ణ, దొంగ జయ దుర్గారావు, చిర్ల వంశీ, కడలి వెంకటేశ్వర్లు, సత్తి సుబ్బన్న రెడ్డి, కర్రి వేణుబాబు, డాక్టర్ రామచంద్రారెడ్డి, సాల్మన్ దోర తదితరులు పాల్గొన్నారు.

## ఘనం గా గణేష్ నిమజ్జనోత్సవం

అత్తిలి –అక్టోబర్ 1( ప్రభాత వార్త ):తణుకు కుమ్మర్లవీధి గణేష్ ఉత్సవ కమిటీ – క్రేజీ బాయ్స్ యూత్ మెంబర్స్ ఆధ్వర్యంలోగణేష్ నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు . మంతెన రమేష్, దుర్గాప్రసాద్, రేలంగి రాజు, ఆనందం శ్రీనివాస్, గంటా ప్రసాద్, బండి సతీష్, రోనంకి రమేష్, గరిమెళ్ళ పవన్ కుమార్, ఈగల సత్యనారాయణ, దీపక్, వీరా, సత్య, జయంత్, మోహన్,శివ, ప్రీతం, బొమ్మాటి చిన్నా, గల్లా సాయి తేజ, దండా రాము, కమరేష్, సూరజ్, రిషికేష్ సాయి, వర్షిని, గీత తదితరులు పాల్గొన్నారు.

## గుర్వాయిగూడెంలో టీడీపీ అర్ధనగ్నప్రదర్శన



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జంగారెడ్డిగూడెం మండల టీడీపీ ఆధ్వర్యంలో గుర్వాయిగూడెం పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన రిలే నిరాహారదీక్షల్లో టీడీపీ నాయకులు అర్ధనగ్నప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ గత 19 రోజులుగా దీక్షలు కొనసాగుతున్నాయన్నారు. దీక్షా శిబిరాన్ని బొమ్మాజీ అనిల్, సొంగా రోషన్‌కుమార్, ఆకుమర్తి రామారావు, పెనుమర్తి రామ్‌కుమార్, కొడవటి సత్తిరాజు తదితరులు సందర్శించారు.

## రౌడీషీటర్లకు ఎస్సై కౌన్సిలింగ్

**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు ఆదివారం జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై మల్లిఖార్జునరెడ్డి స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజాశాంతికి భంగం కలిగించేలాగా ఎవరైనా ప్రవర్తించిన యెడల వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## పశువుల రవాణాలో తగు జాగ్రత్తలు పాటించాలి



**జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త :** చింతలపూడి ఏఎంసీ మార్కెట్ పరిధిలోని జంగారెడ్డిగూడెం మార్కెట్ సబ్ యార్డులో జరుగుతున్నఉ పశువుల సంత నుంచి కొనుగోలు చేసిన పశువులు, అమ్మకాలు, కొనుగోళ్లలో ఏ విధమైన అవక తవకలు జరగడం లేదని ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకీరెడ్డి స్పష్టం చేశారు. జంగారెడ్డిగూడెం మార్కెట్ యార్డు వద్ద అధికారులు, పశువుల క్రయ, విక్రయదారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకీరెడ్డి మాట్లాడుతూ ఒక పత్రికలో వచ్చిన వార్తాంశాలు అవాస్తవమని ఖండించారు. గత 30 ఏళ్ళ నుంచి ఇక్కడ పశువుల సంత జరుగుతుందన్నారు. ఈ వ్యాపారంలో పాలకవర్గం పాత్ర ఉందన్న విషయం అవాస్తవమన్నారు. ఆమె విక్రయదారులకు పశువుల కొనుగోలు, అమ్మకాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఏవైనా ఆరోపణలు వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏఎంసీ కార్యదర్శి షేక్ మెహరాజ్ పాషా మాట్లాడుతూ విక్రయదారులందరూ ఒక సంఘంగా ఏర్పడి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మకాలు, కొనుగోలు చేయాలని, సక్రమంగా పశువులను రవాణా చేయాలన్నారు. ఆర్‌టీవో ఎండీ మదని, పశువైద్య శాఖ ఏడీ డాక్టర్ పీవీఎన్.శేఖర్‌దొర, లక్కవరం వెటర్నరీ డాక్టర్ మండవ భీమేశ్వరరావులు మాట్లాడుతూ క్రయ, విక్రయదారులకు తగు సూచనలు వివరించారు. కొందరు వ్యాపారులు అబ్బులు, మంగారావులు మాట్లాడుతూ యార్డులో తీసుకోవలసిన సౌకర్యాలు వివరించారు. సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ హఫీ జున్నీసా బేగం తదితరులు ఉన్నారు.

## పేరుపాలెం బీచ్ లో ఇద్దరు యువకులు గలంతు మృతదేహాలు లభ్యం

మొగల్తూరు అక్టోబర్ 1 ప్రభాతవార్త :మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో ఆదివారం సెలవు దినం కావడంతో మొగల్తూరు మండలం రామన్నపాలెం గ్రామం పంచాయతీ ఆకన వారి తోట గ్రామానికి చెందిన ఎనిమిది మంది పేరుపాలెం బీచ్ కు స్నేహితులతో కలిసి వెళ్లారు అక్కడ కొంతసేపు బీచ్ ఆవరణలో చరదగా గడిపి కొంతమంది సముద్ర స్నానం చేస్తుండగా ముగ్గురు యువకులు సముద్ర హలలు లాక్కునిపోవడంతో ఒకరు హలలు నుండి తప్పించుకొని ఒడ్డుకు చేరుకొన్నాడు మిగతా ఇద్దరూ అనగా ఆకన శ్రీనివాస్ కూమారుడు ఆకన సత్యప్రసాద్ ,ట24ఊ కోమ్ముల బుజ్జిగారి కూమారుడు కోమ్ముల శ్రీరామూర్తి ట22ఊ ఇద్దరు గలెంతై మృతి చెందారు ఒకరు మృతి దేహం ఒడ్డుకు చెరింది మరో మృతిదేహంకోసం అదికారులు వేతుకుతున్నారు ప్రస్తుతం మృతిదేహన్ని నరసాపురం ప్రభుత్వ హస్పిటల్ కి తరలించారు మిగతా మృతిదేహం దోరికే రెండు కలిపి ఫోస్టుమార్టం చేస్తారనిఅధికారులు తగలిపారని స్థానిక తెలిపారు దినిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

## చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ...,



పెనుమంట్ర, అక్టోబర్–01, ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో రాష్ట్రం ఒక్కసారిగా ఉలిక్కిపడే విధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ పాదయాత్రకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో ఆచంటలో జరిగిన పాదయాత్రకు పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ ఆదేశాలతో ఆచంట ఎంపీపీ శ్రీమతి దిగమర్తి సూర్యకుమారి రాష్ట్ర బీసీ సాధికారిక డైరెక్టర్ గుడాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పోలీసులు ఈ పాదయాత్రని అడ్డుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ పోలీసులు ప్రయత్నం విఫలమైందని చెప్పవచ్చు. ఎన్ని ఆటంకాలు అడ్డంకులు సృష్టించినా వాటికి సైతం లెక్కచేయకుండా ఒకేసారి పెద్ద ఎత్తున పాదయాత్రలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం : కమిషనర్ వెంకటకృష్ణ

ప్రభాతవార్త–ఏలూరు : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం ఏలూరు నగరంలోని కోటదిబ్బ సచివాలయం పరిధిలో గల తాసిల్దార్ కార్యాలయం వద్ద స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను బాధ్యతగా స్వీకరించాలని అప్పుడే రాబోయే భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని అందించగలుగుతామన్నారు. పరిసరాల పరిశుభ్రతల భాగంగా ప్రజలు ప్లాస్టిక్ నిరోధానికి కూడా తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఇప్పటికే ప్లాస్టిక్ ను నిషేధించిన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా జూట్ వస్తువులు, పేపర్ తయారీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నామని ప్రజలు కూడా



వీటి నివారణకు సహకరించాలని కోరారు. పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రజల కూడా తమ బాధ్యతలను గుర్తించి ఇష్టానుసారంగా రోడ్లపై చెత్త పార వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే చెత్తను వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఆఫీసర్ సోమశేఖర్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాలతి, వార్డ్ కార్పొరేటర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ఐ లక్ష్మణ్ బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్స్, సెక్రెటరీలు, వాలంటీర్స్ పాల్గొన్నారు.

## చిన్న తిరుపతి వెంకన్న సన్నిధిలో జాతీయ బీసీ మహిళ అధ్యక్షురాలు పద్మలత



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ సన్నిధికి శనివారం ఉదయం జాతీయ బీసీ మహిళ అధ్యక్షురాలు అనుసూరి పద్మలత విచ్చేసి స్వామి వార్లను పద్మావతి అలివేలు మంగమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు చే వేద ఆశీర్వచనాలు పొంది స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు. ఈ క్రమంలో బీసీ నాయకులు పరసా వీర్రాజు, మిడత చందు, పి శ్రీనివాస్, చిట్టి బొమ్మ వరప్రసాద్, మండల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### మండల వైసిపి పార్టీ అధ్యక్షులుగా నియమితులైన కొటారి మోహన్రావును సన్మానించిన వైసీపీ నాయకులు



లింగపాలెం ప్రభావం వద్ద అక్టోబర్ 1: లింగపాలెం మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు గా నియమితులైన కొఠారి మోహన్ గారిని సన్మానిస్తున్న ఏపీ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, జడ్పీటీసీ హరినాధ్ రాజు , రెడ్డిన శ్రీను , ఇనుగంటి సతీష్ , పొదిల బాబురావు, భూపతి పుల్లయ్య, పింగుల రాజు , గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### నరేంద్ర మోడీ సేవపక్ష ఉత్సాహం



చింతలపూడి ప్రభాకర్ అక్టోబర్ 1: ప్రియతమ నరేంద్ర మోడీ జీ సేవాపక్ష ఉత్సాహం కార్యక్రమంలో భాగంగా అక్టోబర్ ఒకటో తారీఖున స్వచ్ఛభారత్ ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు కార్యక్రమం పిలుపు ఇచ్చిన సందర్భంగా ఈరోజు చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ గారు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొనటం అయింది. ఈ కార్యక్రమంలో సిరంగు ప్రసాద్ గారు తమ్మారెడ్డి గారు తోట వెంకట నారాయణ గారు దూదిగం రామ్మోహన్ రావు గారు మరియు టౌన్ ప్రధాన కార్యదర్శి బర్మా శశి మొదలగు కార్యవర్గ సభ్యులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

### ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అన్న ప్రసాదం వితరణ

నిడదవోలు అక్టోబర్ 1 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో మండపేట మండలం పులగుర్త గ్రామానికి చెందిన ఇటీవల స్వర్గస్తులైన పట్టపగలు మంగ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులచే అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సింగవరం వాస్తవ్యులు కీర్తిశేషులు ఉదయగిరి సత్యనారాయణ మూర్తి భార్య నారాయణమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ నిర్వహించినట్లు సత్యసాయి నిత్యాన్న సేవా పథకం నిర్వాహకులు తెలిపారు.

### స్వచ్ఛ భారత్ తోనే అభివృద్ధి సాధ్యం




గణపవరం ప్రభాతవార్త అక్టోబర్ 1: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు నియోజవర్గం గణపవరం మండలం అధ్యక్షులు కొయ్యల వెంకట సుబ్బారావు అధ్యక్షతన జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ కూనిరెడ్డి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో గణపవరం మండలం కాశిపాడు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోట నాగేశ్వరరావు ఎంపీటీసీ జంపన రమేష్ రాజు గారు పంచాయతీ సెక్రెటరీ రామారావు ఎనర్జీ ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈదుపల్లి వెంకన్న బాబు పాల్గొన్నారు. కునిరెడ్డి సోమేశ్వరం మాట్లాడుతూ ప్రతి గ్రామం స్వచ్ఛభారత్ పాటించినప్పుడే భారతదేశం ముందుకు వెళుతుందని ప్రపంచ దేశాల ముందు భారతదేశము అగ్రగామిగా ఉండటానికి భారత ప్రధాని మోడీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు ప్రతి ఒక్కరు ఆయన ఆదర్శంగా తీసుకుని స్వచ్ఛభారత్ లో పాల్గొనాలని పిలుపునిచ్చారు

# నిడదవోలులో వయోవృద్ధులకు ఘన సత్కారం



నిడదవోలు అక్టోబర్ 1 (ప్రభాతవార్త) :తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో " ప్రపంచ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం " స్థానిక శ్రీ రొంగల అమ్మిరాజు సత్యవతి మున్సిపల్ బిసి కమ్యూనిటీ హాల్ నందు సంఘ అధ్యక్షులు అడపా సూర్యచంద్రరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జి. శ్రీనివాస్ నాయుడు , విశిష్ట అతిథిగా మున్సిపల్ చైర్మన్ శ్రీ భూపతి ఆదినారాయణ పాల్గొని ప్రసంగించారు. సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘానికి అన్ని విధాల సహకరిస్తామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కొండా నిర్మల తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మదన్మోహన్ రెడ్డి కార్యదర్శి కళ్యాణ దుర్గారావు జిల్లా గౌరవాధ్యక్షులు గొన్నాబత్తుల రామారావు , పొన్నా సుబ్రహ్మణ్య శర్మ కొత్తపల్లి నాగేశ్వరరావు , కార్యదర్శి ఆరుగొల్లు వెంకటేశ్వర్లు , దారపురెడ్డి సూర్యచంద్రరావు పాల్గొన్నారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మెల్యే మరియు మున్సిపల్ చైర్మన్ గారి చేతుల మీదుగా 80 సంవత్సరాలు నిండిన 9 మంది వయోవృద్ధులను ఘనంగా సన్మానించారు. తదుపరి అద్దాల పెద దుర్గారావు , బొక్క వెంకటేశ్వరరావు, కొండ నాగమణి, మరియు సాయి గణేష్ క్లాత్ షోరూం,కొత్తపల్లి నాగేశ్వరరావు గార్ల ఆర్థిక సహకారంతో వందమంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో చిట్టిబాబు కీర్తి ఆంజనేయులు ఎంపీ కృష్ణయ్య ఎండి షరీఫ్ పుల్లారి రామ్మూర్తి గాజుల సత్యనారాయణ బలగం అప్పారావు పాలా భాస్కరరావు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# మన పరిసరాలను మనమే శుభ్రం చేసుకోవాలి



జీలుగుమిల్లి, అక్టోబర్-01, ప్రభాతవార్త: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పై కూడా ప్రజల బాధ్యతగా ఉండాలని ఎంపీపీ కోర్స పోచమ్మ, స్థానిక సర్పంచ్ చిర్రి జగదాంబ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రం జీలుగుమిల్లిలో స్వచ్ఛతా-హీ-సేవ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఎంపీపీ పోచమ్మ, సర్పంచ్ జగదాంబ ఆధ్వర్యంలో వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఓగంట పాటు శ్రమదాన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. పరిసరాల శుభ్రంగా ఉంటేనే ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుందర్ సింగ్, ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీవో కే ఆర్ ఎస్ కృష్ణ ప్రసాద్, సూపరిండెంట్ మంగతాయారు పరిసరాలను తమ సిబ్బందితో కలిసి శుభ్రంగా చేశారు. అంతకు ముందు ముగ్గురు సీనియర్ ఓటర్లను తాసిల్దార్ సుందర్ సింగ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి అశోక్, సచివాలయ కార్యదర్శి తాటి లక్ష్మీ ప్రసన్న, వెల్ఫేర్ అసిస్టెంట్ కన్నయ్య, డిజిటల్ అసిస్టెంట్ వసుంధర తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హి సేవ శ్రమదానంలో రాష్ట్రంలో ప్రథమంగా నిలిచిన ఏలూరు



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన "స్వచ్ఛతా హి సేవ" శ్రమదాన కార్యక్రమంలో రాష్ట్రంలో ఏలూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలోని 735 గ్రామాల్లో శ్రమదానం కార్యక్రమం కింద ర్యాలీలు, శ్రమదానం వంటి 1470 కార్యక్రమాలను నిర్వహించాలనే లక్ష్యానికి 1996 కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నూరుశాతం పైగా లక్ష్యాలను సాధించి రాష్ట్రంలో ఏలూరు జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన ప్రతిఒక్కరికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అభినందనలు తెలిపారు. ఏక్ తారిక్%--%ఏక్ గంటా%--%ఏక్ సాత్ కింద "స్వచ్ఛతా హి సేవ" %--% "స్వచ్ఛ పక్వాడ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో భాగస్వాములైన జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఇతర సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాను అన్నిరంగాల్లో ముందడుగు వేసేందుకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇప్పటికే గత ఈ నెల 15 నుంచి 30 వరకు స్వచ్ఛతా హి సేవా-2023 కార్యక్రమాల అమల్లో కూడా రాష్ట్రంలోనే ఏలూరు జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. జిల్లాలో 11 వేల 328 కార్యక్రమాలు స్వచ్ఛతా హి సేవా కింద పూర్తిచేయగా 4 లక్షల 47 వేల 522 మంది వ్యక్తులు 21 లక్షల 67 వేల 677 గంటల పాటు పనిచేయడంతో ఏలూరు జిల్లాకు మొదటి స్థానం లభించింది. స్వచ్ఛతా హి సేవా కార్యచరణలో భాగంగా 9 వేల 602 చిత్రాలు సంబంధిత పోర్టల్లో అప్ లోడ్ చేయబడ్డాయి.

# పాఠశాల లలో స్వచ్ఛత- శ్రమదానం



వీరవాసరం, ప్రభాతవార్త, అక్టోబర్1: కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని రాయకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా- శ్రమదానం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. దానిలో భాగంగా పాఠశాల పరిసరాలను ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి పరిశుభ్రం చేశారు. ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇల్లు, పాఠశాల మరియు పరిసరాలు పరిశుభ్రత పట్ల చిన్ననాటి నుండే బాధ్యత, అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆదివారం అయినప్పటికీ మహిళా ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఉపాధ్యాయులు స్వచ్ఛతా కార్యక్రమం తో పాటు కొబ్బరి మొక్కను పాఠశాల పరిసరాలలో నాటడం జరిగింది. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రాయకుదురు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గెద్దం భారతి భాస్కరరావు ఆధ్వర్యంలో స్వచ్ఛత - పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.

# చలో తాడేపల్లిగూడెం...



చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ 1 :నారా చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్ట్ కు నిరసనగా టీడీపీ కేంద్ర కార్యాలయం పిలుపు మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా,తాడేపల్లిగూడెం లో మహా పాదయాత్రకు చింతలపూడి మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలపడానికి బయలుదేరిన మాజీ కన్వీనర్ జగ్గవరపు. ముత్తారెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, పట్టణ టిడిపి అధ్యక్షులు పక్కాల వెంకటేశ్వరరావు బోడా నాగభూషణం రాజారెడ్డి నాగరాజు తదితరులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తా : గారపాటి చౌదరి వెల్లడి




ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు రెండో డివిజన్లోని బావిశెట్టివారి పేటలో గల శ్రీ భూలోకమ్మ తల్లి అమ్మవారి సంబరాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జిల్లాలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తు తపన ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గారపాటి చౌదరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నిమ్మల శ్రీను, సభ్యులు మేకల సీతయ్య, బావిశెట్టి నందకుమార్, గుండు శివాజీ, సంకాబత్తుల నాగరాజు, పల్లంట్ల పరమేశ్వరరావు, పల్లంట్ల శ్రీనివాసరావు, పల్లంట్ల జ్యోతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 2024లో వై ఎస్ సి పి పార్టీని బలోపేతం చేస్తాను.



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 1.... లింగపాలెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా కొఠారి మోహన్ రావు గారిని జిల్లా పార్టీ కార్యాలయం అధికారికంగా ప్రకటించడం జరిగింది, కొఠారి మోహన్ రావు, మాట్లాడుతూ నన్ను నమ్మి నాపై ఇంత పెద్ద బాధ్యత అప్పగించినందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి, ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు కి, చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా కి, నా హృదయపూర్వక ధన్యవాదాలు, అలాగే వచ్చే ఎలక్షన్ 2024లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి అఖండ మెజారిటీతో గెలిపించి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి కానుకగా ఇస్తానని తెలియపరిచారు, అలాగే మండల నాయకులు మరియు నియోజకవర్గ నాయకులు జిల్లా నాయకులు మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కష్టపడే వారిని గుర్తించి, మోహన్ రావుకి బాధ్యతలు అప్పగించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో, లింగపాలెం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొటారి మోహన్రావు, జడ్పిటిసి హరినాథ్ రాజు, ఆంధ్రప్రదేశ్ లీడ్ క్యాప్ డైరెక్టర్ సొంగ సందీప్, మాజీ ఏఎంసి డైరెక్టర్ మేడవరపు అశోక్ బాబు, కామవరపుకోట మండల జడ్పిటిసి కడిమి రమేష్, మాజీ సొసైటీ చైర్మన్ ఏపూరి సూరిబాబు, బోగోలు పంచాయితీ ఎంపీటీసీ ఇనుగంటి సతీష్ బాబు, రంగాపురం సొసైటీ చైర్మన్ రెడ్డి నా, శ్రీను, సింగగూడం పంచాయతీ ప్రెసిడెంట్ కోటగిరి దిరాజ్ కృష్ణ (చిన్న బాబు) సింగ గూడెం ఎంపీటీసీ హరీష్ రావు, ధర్మాజీగూడెం సొసైటీ చైర్మన్ ఉప్పలపాటి ప్రసాదు, కలరా గూడెం ఎంపీటీసీ ఓబుల్నేని ప్రభాకర్, లింగపాలెం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కాకాని, ముడిచెర్ల పంచాయితీ మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, ఎడవల్లి పంచాయితీ ఎంపీటీసీ చెలికాని సిట్టియ గారు, కొణిజర్ల పంచాయతీ ప్రెసిడెంట్ నూజివీటి ఏడుకొండలు, ఆశన్నగూడెం పంచాయతీ మాజీ జెడ్పిటిసి కట్ట సత్యనారాయణ, నరసన్న పాలెం పంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు చల్లగుళ్ల రాంబాబు, తోచలక రాయుడుపాలెం వైస్ ప్రెసిడెంట్ మధుబాబు, ప్రెసిడెంట్ పింగుల శోభారాణి హృదయ రాజు, ఎంపీటీసీ పొదిలా మరియమ్మ బాబురావు, పాచానగారం పంచాయతీ సచివాలయా కన్వీనర్ కటికనేని రఘుబాబు, సింగగూడం వైఎస్ఆర్సిపి నాయకులు పురుషోత్తం, లింగపాలెం పంచాయితీ వైఎస్ఆర్సిపి నాయకులు పత్రి రెడ్డి శశిధర్ రెడ్డి, (వాసుబాబు) , చిలుకూరి రఘునాథరెడ్డి, ఎంపీటీసీ చెప్పుల శివాజీ, సింగగూడెం సొసైటీ డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వరరావు, సింగగూడెం మాజీ పంచాయతీ ప్రెసిడెంట్ సేవ రాజేష్,భూపతి పుల్లయ్య, ఇజ్జి గాని సూరిబాబు, పింగుల శ్రీకాంత్, సెన్ను శివయ్య, ముడిచెర్ల వైఎస్ఆర్సిపి నాయకులు ప్రసాద్ రెడ్డి, బాపిరెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి సన్నిధిలో భక్తుల సందడి



నిడదవోలు అక్టోబర్ 1 (ప్రభాతవార్త) : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు అమ్మవారిని ప్రత్యేక అలంకరణ లో భక్తులు దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావు శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి సైతం పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు అమ్మవారి ఆలయం భక్తులతో కటకట లాడింది. ఆదివారం ఆదాయం వివరములు. దర్శనం : 25,100/-..అన్నదానం:2,391/-ప్రసాదం వలన: 20,750/ - ఇతరటికెట్స్: 56,858/- మొత్తము. : 1,05,099/- ఆదాయం లభించినట్లు కార్య నిర్వహణ అధికారి బల్ల నీలకంఠం తెలిపారు. భక్తులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా ధర్మకర్తలమండలి సభ్యులు గాజుల రంగారావు, శ్రీ అయినీడి వెంకట కృష్ణ, శ్రీ రేలంగి మారుతి శివ భాస్కర్ రావు, శ్రీ ఎస్.వి కె. ఎ.శర్మ ప్రధాన అర్చకులు పర్యవేక్షించారు.

# విద్యా గణపతి ఆలయంలోభారీ అన్న సమరాధన



పెనుమంట్ర, అక్టోబర్-01, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు కాలువ వీధి శ్రీ విద్యా గణపతి ఆలయం దగ్గర ఆదివారం భారీ అన్న సమారాధన జరిగింది. సుమారు ఐదు వేల మంది పైగా స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు. అనేక మంది దాతలు ఈ అన్న ప్రసాదానికి విరాళాలు ఇచ్చారు. వీరికి విద్యా గణపతి ఆలయ కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. ఈ అన్న ప్రసాదం 11 రకాల వంటకాలుతో వడ్డించారు. మార్టేరు పంచ గ్రామ పరిధిలో ప్రతి సంవత్సరం ఇదే భారీ అన్న సమరాధనగా పేరు పొందుతుందని కమిటీ సభ్యులు కొవ్వూరి బ్రహ్మేశ్వర రెడ్డి తెలిపారు.చిర్ల విశ్వనాధ రెడ్డి మరియు వారి కుమారులు విద్యా గణపతి ఆలయంనకు ఇచ్చిన 18 కేజీల లడ్డును వేలంపాటలో పులవర్తి సతీష్,సత్తి ప్రభాకర్ రెడ్డి దక్కించుకొన్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండ ఆలయ కమిటీ సభ్యులు దగ్గర నుండి అన్ని ఏర్పాట్లు చూసుకున్నారు.

# బీసీలను గుండెల్లో పెట్టుకున్న జగన్



కాళ్ల అక్టోబర్ 1, (ప్రభాతవార్త) : బీసీలను గుండెల్లో పెట్టుకున్న జగన్మోహన్ రెడ్డికి బీసీలాంతా కలిసికట్టుగా ఉండి మరొక్కమారు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు ఎన్.మారిష్ తెలిపారు. మండలంలోని బొండాడలో నియోజకవర్గ బీసీ సంఘ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పివిఎల్ నరసింహారాజు మాట్లాడుతూ జగన్ పాలనలో బీసీలకు పెద్ద పీట వేశారని, అభివృద్ధి జరగలేదని చెబుతున్న టిడిపి నాయకులు గ్రామాల్లో అభివృద్ధి,పాఠశాలల అభివృద్ధి చూడాలని హితవు పలికారు. మహిళా సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు వేముల బేబీ రాణి మాట్లాడుతూ బీసీలు జడ్జిలుగా ఉండాటనికి పనికిరారని చంద్రబాబు నాయుడు అన్నారని గుర్తుచేశారు. అటువంటి చంద్రబాబు నేడు బీసీలగుర్చి మాట్లాడ్డం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ పిల్లంగోళ్ల లక్ష్మి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డికి బిసి లంతా అండగా ఉన్నారన్నారు. బీసీలను మోసం చేసిన చరిత్ర చంద్రబాబుది అయితే, బీసీలకు పెద్ద పీట వేసి వారి అభివృద్ధికి కృషి చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు ఎస్ వెంకటచార్యులుమాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో బీసీలకు ప్రత్యేక స్థానం కల్పించినట్లు చెప్పారు. టీడీపీ బీసీ లను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్ప వారి అభివృద్ధికి ఏమాత్రం చేయలేదని ఎద్దేవా చేశారు. ఎన్టీఆర్ హయాంలో బీసీలకి ప్రత్యేక స్థానం కల్పించారని గుర్తుచేసుకున్నారు. కానీ చంద్రబాబు హయాంలో బీసీ లకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో బీసీలను మంత్రులుగా, రాజ్యసభ సభ్యులుగా, ఎమ్మెల్యేలుగా, ఏఎంసి చైర్మన్లు గాతదితర నామినేటే పదవుల్లో బీసీలకు ప్రత్యేక స్థానం ఇచ్చారని గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకుల కల్లబొల్లి కబుర్లు నమ్మవద్దని హితవు పలికారు. బీసీలంతా కలిసికట్టుగా ఉండి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈసందర్భంగా నియోజకవర్గ, మండలస్థాయి లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని వారికి నియామక పత్రాలు అందించారు.నియోజకవర్గ అధ్యక్షుడుగా మన్నే నాగరాజు, కాళ్ళ మండలాధ్యక్షుడుగా పొట్నూరి రామారావు, ఉండి మండలానికి అంగర రాంబాబు, ఆకివీడు మండలానికి నున్న గణపతి, పాలకోడేరు మండలానికి అధ్యక్షుడుగా బొక్కా రాంబాబులకు నియామకపత్రాలు అందించారు.

**పివియల్ గెలుపు.. బిసిల గెలుపు**

ఉండి నియోజకవర్గంలో పివియల్ నరసింహారాజు గెలుపుని బీసీల గెలుపుగా భావించుకోవాలని రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు ఎన్. మారిష్ పిలుపునిచ్చారు. బీసీలంతా ఐక్యంగా ఉండి నియోజకవర్గంలో పివీఎల్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. అనంతరం బీసీ సంఘం రాష్ట్ర నాయకులను, పివీఎల్ నరసింహారాజును, పిల్లంగోళ్ళ శ్రీలక్ష్మిని జిల్లా అధ్యక్షుడు వెంకటాచార్యులు మన్నే నాగరాజు ఆధ్వర్యంలో దుస్సాలువాలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాధరాజు, జిల్లా సర్పంచ్ల ఛాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయ్, వీరమల్లు మోహనరావు ( బోసు) కటిక శ్రీదేవి, కోడె రాంబాబు, జి.ధనుంజయ, బదుగు బాలాజీ, మన్నే పోతురాజు, మహ్మద్ జిక్కి, బోధనపు కన్నయ్య, కందుల హనుమ, మందపాటి రవి, నియోజకవర్గ స్థాయి బీసీ నాయకులు, గ్రామ పెద్దలు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో తనదైన ముద్రతో మెరిసిన ఏలూరు జిల్లా

## నేడు పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు : డిపిఓ శ్రీనివాస్



ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు జిల్లా ప్రతిభ రాష్ట్రస్థాయిలో మరోసారి మెరిసింది. తనదైన శైలిలో మిగతా జిల్లాలతో పోటీపడి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచి తనకంటూ ప్రత్యేకత చాటుకుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుతో దేశమంతా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు గత సెప్టెంబర్ 15న ప్రారంభమై అక్టోబర్ 1న జాతిపిత మహాత్మా గాంధీకి 155వ జయంతి నివాళులు అర్పిస్తూ ముగిసాయి. గత 15 రోజులుగా జిల్లాలో గ్రామీణ ప్రాంతంలో ఉన్న 547 పంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటుగా పరిసరాల పరిశుభ్రతపై అనేక ప్రజా అవగాహనా కార్యక్రమాలు జిల్లాలో పంచాయతీ శాఖ ద్వారా జరిగాయి. దానిలో భాగంగా అధికారులు ప్రజలతో ర్యాలీలు, మానవహారాలు, డ్రైనేజీ పరిశుభ్రం, ఆరోగ్యంపై అవగాహన, అక్షరమాల కార్యమాలు జరిగాయి. మరి ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమమే ప్రధానంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లాలో జగనన్న స్వచ్ఛ సంకల్పంలో సేవలందిస్తున్న 1385 మంది క్లాప్ మిత్రాలకు వేతన బకాయిలు చెల్లించడం, అలాగే వారితో కాఫీ విత్ క్లాప్ మిత్రాస్ అనే వినూతనమైన కార్యక్రమం నిర్వహించి జిల్లాను రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచా ప్రభుత్వం మన్ననలు పొందడం ఇలా అనేక కార్యక్రమాలకు ఏలూరు జిల్లా వేదిక అయ్యింది. దీనిలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు మేరకు విభాగలలో 11328 కార్యమాలు చేయడం, రికార్డు స్థాయిలో 447522 ప్రజలు పాల్గొని 2167677 గంటల వరకు పనిచేయడం, 9602 వివిధ కార్యక్రమాల ఫోటోలు ఆన్లైన్ లో పొందుపర్చడం ఇలా నాలుగు విభాగాలలో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవడంతో జిల్లా ప్రజలకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధికారులను అభినందించింది కార్యక్రమాలలో భాగస్వాములైన జిల్లా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు సహకారం ఇలాగే కొనసాగుతే ఏలూరు జిల్లాని "చెత్త రహిత జిల్లాగా" మార్చచ్చని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అసాభావం వ్యక్తం చేసారు.

-నేడు జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు :-

జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతిని పురసహకరించుకుని జిల్లా వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని దానికనుగుణంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ను ఆదేశించారు. దానిలో భాగంగా నేడు ద్వారక తిరుమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య పరీక్షల కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించ నున్నారని డిపిఓ శ్రీనివాస్ అన్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నేడు సోమవారం జగనన్న స్వచ్ఛ సంకల్పంలో పనిచేస్తున్న 1385 మంది క్లాప్ మిత్రలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ఉదయం గం 9 నుండి ప్రారంభమై ఈ ఆరోగ్య శిబిరాలకు పంచాయతీ కార్యదర్శులు వారి పరిధిలో ఉన్న పారిశుధ్య కార్మికులకు పి.హెచ్.సీ వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించదరు. వైద్య పరీక్షలు అనంతరం మెరుగైన వైద్యం అవసరమనుకుంటే వైస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స కూడా అందించనున్నామని డిపిఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.

# పరిశుభ్రతే సేవ అనే బాపూజీ కలను సాకారం చేయాలి : తపన చౌదరి



**ప్రభాతవార్త-ఏలూరు :** పరిశుభ్రతే సేవ అనే బాపూజీ యొక్క బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి మోడీ పిలుపు మేరకు ఆదివారం ఉదయం ఏలూరు వసంత మహల్ సెంటర్ అసెంబ్లీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో గారపాటి పాల్గొన్నారు. బిజెపి నాయకులతో కలిసి గారపాటి చౌదరి చీపురు పట్టుకొని అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహం చుట్టూ ఉన్న మొక్కలను తొలగించి పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు. మొక్కుబడిగా కాకుండా బిజెపి పరిసర ప్రాంతాలు శుభ్రమయ్యాయి. ఈ సందర్భంగా గారపాటి మహాత్మా గాంధీ స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ అభియాన్ పరిశుభ్రత ప్రతి ఒక్కరి పార్కులు, వీధులు, బస్టాండ్ వంటి వాటిలో కనీసం ఒక గంట పరిశుభ్రం జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కిషోర్, ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాది రాంబాబు, ఏలూరు అసెంబ్లీ కో-బర్మా లక్ష్మణరావు, వీరవల్లి శ్రీనివాస్, నడపన దానభాస్కర్, బిజెపి నాయకులు రేఖపల్లి ప్రసన్నకుమార్, ముద్దాడి జ్యోతి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ కలను సాకారం చేయాల్సిన సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ప్రధాని నరేంద్ర లోని పొట్టి శ్రీరాములు పార్క్ వద్ద బిజెపి ఏలూరు సీతారామాంజనేయ చౌదరి ముఖ్య అతిథిగా చెత్తను ఊడ్చి పరిసరాలను శుభ్రం చేశారు. విగ్రహాన్ని నీటితో శుభ్రంగా కడిగి పూలమాల వేసి నాయకులు గంటకు పైగా చేసిన శ్రమదానంతో సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ జాతిపిత బాధ్యతని, మన చుట్టూ ఉన్న బహిరంగ ప్రదేశాలు, చేయాలనే ఉద్దేశంతో ప్రధాని నరేంద్ర మోడీ గాంధీ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సిహెచ్.విక్రమ్ కన్వీనర్ బాడిత నారాయణరావు, మండల అధ్యక్షులు

# బాల్యం నుంచే క్రాస్‌చెక్..



వేగంగా సాగే ప్రయాణంలో దారిలోని గతుకులేవీ పెద్దగా కనిపించవు. అదే దారిలో రెండోసారి వెళ్లినప్పుడు మాత్రం ఒక్కొక్కటిగా స్పష్టంగా తెలుస్తాయి. అందుకే 'కొన్ని విషయాల్లో వెనక్కి తిరిగి చూసుకోవడం చాలా అవసరం' అంటుంటారు. అదే విధంగా పరీక్షలు రాసే పిల్లలు రాసిన సమాధానాల్ని ఒకసారి క్రాస్‌చెక్ చూసుకుంటే మంచిది. లేదంటే, అక్కడో తప్పు ఇక్కడో తప్పు తొర్లిపోయి మార్కులు తగ్గే అవకాశం ఉంది. ఎంత బాగా చదివిన పిల్లలైనా, ప్రశ్నపత్రం చూడగానే వేగంగా జవాబులు రాసుకుపోయే క్రమంలో చాలా తప్పులే దొర్లుతాయి. భావమే ప్రధానంగా రాసే వేగంలో అక్షరదోషాలు దొర్లడం సహజం. జవాబుల్లో ఎంత విషయం ఉన్నా, అక్షర దోషాలు మూల్యాంకనం చేసేవాళ్లను ఇబ్బంది పెడ తాయి. ఫలితంగా ఎంత కష్టపడి రాశానని అనుకున్న మార్కులు మాత్రం పడవు. తప్పు లు అంటే మరీ అంత పెద్ద తప్పులే కానవసరం లేదు. చిన్న చిన్న అక్షర దోషాలు కూడా మొత్తం అర్థాన్నే మార్చేస్తాయి. కొన్నిసార్లయితే ఒక ప్రశ్నకు రాయాల్సిన విషయం మరో ఆన్సర్‌లోకి వచ్చి వాలిపోతుంది. కొంతమంది పిల్లలేమో నాలుగు ప్రశ్నలకు జవాబు రాయాల్సి ఉన్నా మూడిటికే రాసి ' అన్నీ రాసేశాం' అనుకుంటారు. ఇది మరీ నష్టదా యకం. అందువల్ల సమాధానాలన్నీ రాసిన తర్వాత మొత్తంగా ఒకసారి రీ చెక్ చేసుకోవడం మేలు. దానివల్ల తొలి విడతలో దొర్లిన తప్పులు మలివిడతలో దొరికిపోతాయి.

అయితే 'ఆన్సర్లన్నీ రాయడానికే టైమ్ సరిపోదు. ఇక క్రాస్ చెక్ చేసుకోవడం సాధ్యం? అన్న ప్రశ్నతలెత్తుతుంది. అలాంటప్పుడు పరీక్షల్లో 15 నిమిషాల ముందే ఆన్సర్స్ రాయడం పూర్తిచేసేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవలి. ఈ ప్రణాళికను అమలు చేసే తొలి ప్రయత్నం కొంత కష్టమే అనిపించవచ్చు. కానీ, ఆ తర్వాత అదే అలవాటవుతుంది. ఒక్కో ప్రశ్నకు 5 నిమిషాల చొప్పున సమయాన్ని మిగుల్చుకోగలిగితే 15 నిమిషాలు సులభంగా మిగులుతాయి. అయితే కొంత ముందు నుంచే సాధన చేస్తే, వార్షిక పరీక్షల నాటికి ఆ విద్య బాగానే అబ్బుతుంది. ఎంత కష్టపడి చదివారు. పరీక్షల్లో ఎంత వేగంగా రాసారన్నదే కాదుగా! తప్పులు లేకుండా ఎంత చక్కగా రాసారన్నది కూడా ముఖ్యం! నిజానికి ఈ క్రాస్ చెక్ చేసువడం వల్ల చదవడంలో పడ్డ కష్టానికి తగ్గ మార్కులు లభిస్తాయి. పైగా ఈ ధోరణితో మునుముందు జీవితంలో కూడా ఎక్కువ తప్పులు దొర్లకుండ జాగ్రత్త పడగలుగుతారు. అందుకే బాల్యం నుంచే క్రాస్‌చెక్‌ను పిల్లలకు నేర్పించడం తల్లిదండ్రులు ఒక పనిగా పెట్టుకోవాలి. ❑

# పరుగు వెనుక పర్యావరణహితం !



**పెద్ద చదువు, మంచి ఉద్యోగం! తనకు పేరు, ఇంట్లోవాళ్లకి సౌకర్యం.. మరి సమాజాని కేంటి? ఇదే ఆలోచించారు గీతా బాలకృష్ణన్. యాభయ్యేళ్ల వయసులో వేల కిలోమీటర్లు పరుగుదీస్తున్నారు. ఆమె పరుగుతో ప్రజలకేం లాభమంటారా? అయితే ఆమె కథేంటో తెలుసుకుందాం...**

గీత... స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఈమెది కోల్‌కతా, మొదట్నుంచీ మంచి విద్యార్థి. దీంతో పెద్ద సంస్థల్లో ఉద్యోగ అవకాశాలొచ్చాయి. కానీ అవేమీ ఆవిడను ఆకర్షించలేక పోయాయి. దీంతో ఉద్యోగం కాదని 'ఆల్టర్నేటివ్ మెథడ్స్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్' కోర్సులో చేరారు. ఇది గీతకు బాగా నచ్చింది. ఓ ఎన్‌జిఓతో కలిసి తక్కువ ఖర్చు, పర్యావరణహిత పద్ధతుల్లో నిర్మాణాలు చేపట్టడం మొదలుపెట్టారు. అందరినీ ఈ బాటలో నడిపించాలని ఔత్సాహికులకు శిక్షణ ఇచ్చారు. ఈ క్రమంలో నేతకారుల కష్టాలను చూసినావిడ 'ద్వారక' పేరుతో వారికి వృత్తి నైపుణ్యాలతోపాటు మార్కెటింగ్ అవకాశాలూ కల్పించారు.

**విద్యార్థుల కోసం......** ఏటా పెద్ద సంఖ్యలో విద్యార్థులు జాబ్ మార్కెట్‌లోకి వస్తున్నారు. కానీ ఉద్యోగాల్లో చేరేది కొందరే. పుస్తక పరిజ్ఞానానికీ, పరిశ్రమ అవసరాలకీ మధ్య అంతరమే ఇందుకు కారణ మని గ్రహించారు. గీత వాళ్లకోసం 2002లో 'ఎథోస్' ప్రారంభించారు. విద్యార్థులు ఆర్కిటెక్చరల్, ఇంజినీరింగ్ నిపుణులకు ఒకచోటికి చేర్చే వేదిక ఇది. దీనిద్వారా విద్యార్థులకు వారి రంగాల్లో నూతన పోకడలు తెలుసు కోవడంతోపాటు, సందే హాలనూ తీర్చుకునే ఏర్పాటుచేశారు. తద్వారా చదువవ్వడంతోనే ఉద్యోగాల్లో కుదురుకునే వీలు కల్పించారు. స్టూడెంట్లకు పుస్తక పరిజ్ఞా నం మాత్రమే సరిపోవడం లేదని భావించిన ఆమె కొన్నేళ్లక్రితం 'ఏస్‌ఎడ్జ్' ప్రారంభించి.. నామ మాత్రపు ఫీజుతో నిపుణుల ఆధ్వర్యంలో కోర్సులను అందిస్తున్నారు. ఆ కొద్ది మొత్తం కూడా డబ్బు కట్టామన్న బాధ్యత కోసమే అంటారామె.

**ఈ పరుగేంటి?** 2022.. 75వ స్వాతంత్ర్య వేడుకల రోజే ఎథోస్ 20వ వార్షికోత్సవాన్ని జరుపుకొంది. అప్పుడే కోల్‌కతా నుంచి ఢిల్లీకి పరుగు పెట్టాలని నిర్ణయించుకున్నారు గీత. 53 ఏళ్ల వయసులో సాహసాలు అవసరమా అన్నారంతా. 'సాహసం, రికార్డుల కోసం కాదు. పల్లెలకు వెళ్లండి. ఏ కాలమైనా హాయిగా, ప్రశాంతంగా అనిపిస్తుంది. ఇప్పటికీ సంప్రదాయ పద్ధతిలో కట్టే నిర్మాణాలూ అందుకు కొంత కారణమే. అభివృద్ధి పేరుతో సంబరం పడుతున్నాం కానీ సగం కాలుష్యానికి నిర్మాణ రంగమూ ఓ కారణం. అందుకే పర్యావరణ సమస్యలు, సామాజిక మార్పుతోపాటు డిజైనింగ్‌లో మార్పుల కారణంగా దేశంలో ఎలాంటి మార్పుల తేవచ్చో అవగాహన కల్పించాలనుకున్నా. అంటారీమె. గత ఏడాది 1700 కి.మీ. పరుగుతీసిన ఆమె తాజాగా భారత్, బంగ్లాదేశ్‌ల మధ్య 306 కి.మీ. పరుగుదీశారు. ఇరుదేశాల మధ్య సంప్రదాయ కట్టడాలు, వాటి ప్రత్యేకతలపై అవగాహన కల్పించడం దీని వెనుక ఉద్దేశమట. అవసరాలకు తగ్గ నిర్మాణాలు చేసే శక్తి ఇంజినీర్లు, ఆర్కిటెక్చర్లకు ఉంటుంది. సమానత్వం, ప్రజల అవసరాలతో పాటు సస్టైయినబిలిటీకీ ప్రాధాన్యమివ్వాలన్న సందేశాన్ని మోసుకెళుతున్నా నంటున్నారు గీత. ❑

## చెలి చిట్కా

ఉడికించిన బంగాళదుంప పొట్టుతో అద్దాలను రుద్దితే వాటిపై మరకలు తొలగి స్పష్టంగా కనిపిస్తాయి. ❑

# మీ గురించి మీకు శ్రద్ధ అవసరం

**కుటుంబ సభ్యుల నుంచి కొంచెం ప్రేమ, కాస్త గౌరవం.. మహిళలు ఆశించేవి ఇవే కదా! మరి మీ సంగతేంటి? మీపై మీకు ప్రేమ, గౌరవం ఉన్నాయా? ముందు మన గురించి మనం శ్రద్ధ తీసుకోవాలి.**



**అప్పుడే సంతోషంగా సాగగలమంటున్నారు మానసిక నిపుణులు.**

- మీకు మంచి అనిపించింది చేయండి. ప్రతిదీ ఇతరులు ఆమోదించాలని ఆశించొద్దు. అన్నీ అందరికీ నచ్చాలని లేదు. అంతమాత్రాన మీ ఇష్టాలను వదిలేసుకోవడం న్యాయం కాదు గదా! మీ కోసం మీరు కొంత సమయం కేటాయించు కోండి. అలాగే మీ ఆరోగ్యాన్నీ మీరే చూసు కోవాలి. ఇంటి పనులతోనే అలుపొచ్చే సింది. ఇక వ్యాయామం ఏం చేస్తానులే అనుకోవద్దు. రోజులో కొంతసేపైనా వ్యాయామం చేయండి.
- పనుల ఒత్తిడితో అలసటగా అనిపిస్తే కాసేపు పక్కన పెట్టేసి నచ్చిన సినిమానో, కార్యక్రమమో చూడండి. సేదతీరినట్ల వుతుంది. ఎన్ని పనులున్నా కాసేపు ఏకాంతంగా గడపండి. మీ గురించి మీరు విశ్లేషించుకోండి. మీ వల్ల ఏదైనా పొరపాటు జరిగి వ్యధ చెందినా అవ తలి వారికి కారణం వివరించి, మరోసారి జాగ్రత్తగా ఉండండి, సరిపోతుంది.
- బంధువులను కలవడం, దూర ప్రాంతాలకు వెళ్లడం లాంటి కోరికలను సంవత్సరాల తరబడి వాయిదా వేయొద్దు. అలాంటివి జీవితంలో నిరాసక్తతని తప్పించి ఉత్తేజాన్ని నింపుతాయి. 4. వారానికోసారి అయినా మీకు తెలిసిన ఆటలు ఆడండి. నైపుణ్యాలు లేవని వెనకడుగు వేయొద్దు. ఒలింపిక్స్‌లో పోటీ ఏం పడట్లేదుగా! ప్రయత్నిం చండి. సరదాగా ఉంటుంది. అలాగే.. ఎప్పుడూ ఏ విషయం లోనూ ఇతరు లతో పోల్చుకోకండి. మీకు మీరే పోటీ, మీకు మీరే సాటి! అది గుర్తుంచుకోండి. సగం నిరాశ దూరమవు తుంది. ❑

# పండ్లా.. పళ్లాలా ?







స్నాక్స్, చిరుతిళ్లతో అనేక ప్రయోగాలు చేస్తాం. మరి ఎప్పుడూ ఒకే రకం ప్లేట్ల లో ఎందుకు తినాలి? డిజైనర్ రకాలని ఎందుకు ప్రయత్నించకూడదు? ఓసారి వీటిని చూడండి. భలే ఉన్నాయి కదా? పిల్లలు కూడా ఇష్టంగా కాదనకుండా తినేస్తారు వీటిలో వడ్డిస్తే?ౌా కదూ !









# కళ్లకి ఏ క్రీమ్?

**అందంలో కళ్లదీ ప్రధాన పాత్రే. అందుకే స్కిన్ కేర్ రొటీన్‌లో ఐ క్రీమ్ కూడా తప్పనిసరి అయ్యింది. మరి అది మీ అవసరాలకు తగినదేనా? సరిచూసుకోండి.**



- కళ్ల కింద నల్లని వలయాలు.. మనలో చాలామంది సమస్యే. లేత రంగు చర్మం ఉన్నవారికి ఇది మరీ ఎక్కువగా కనిపిస్తుం టుంది. నిద్రలేమి, కొన్ని రకాల అలర్జీలు ఇందుకు ప్రధాన కారణాలు. దీనికి కెఫిన్, విటమిన్ సి గుణాలున్న వాటిని ఎంచుకోవాలి. కెఫిన్ కళ్లకింది రక్తనాళాల వాపును తగ్గిస్తే.. విటమిన్ సి మెరుపును అందిస్తుంది.
- అలసిపోవడం, గంటల తరబడి నీరు తాగక పోవడం వంటివి కళ్ళ ఉబ్బినట్లుగా చేస్తాయి. ఇలాంటివాళ్ల యాంటీ ఆక్సిడెంట్లు ఉండే వాటిని ఎంచుకోవడం మంచిది. గట్టి క్రీమ్ తరహావి కాకుండా జెల్ లేదా నీటి ఆధారిత మైన వాటిని ఎంచు కోవాలి. మసాజర్‌ను వాడితే ఇంకా మంచిది.
- కళ్లకింద ఎర్రబడటం, చిన్న దద్దుర్లు వంటివి అక్కడి చర్మం పొడిబారడం కారణంగా వస్తాయి. నూనె గ్రంథులు కుచించుకుపోవడం వల్ల ఇలా అవుతుంది. గ్లిజరిన్, హ్యాలురోనిక్ ఆసిడ్ ఉన్నవాటిని ఎంచుకోవాలి. ఇవి ఆ సున్నిత చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.
- ముఖంపై ముడతలు ముందు కనిపించేది కళ్ల దగ్గరే! మన ముఖకవళికలు, ఎండ ప్రభావం, కొల్లాజెన్ తగ్గడం.. ఇలా దీనికి బోలెడు కారణాలున్నాయి. పరిష్కారంగా రెటినాల్ ఉన్నవి ఎంచుకుంటే సరి. ఇది కొత్త చర్మ కణాల ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ❑

# గుమ్మానికి మామిడాకులెందుకు ?

**మామిడి, రావి, జువ్వి, మర్రి, ఉత్తరేణి- ఆకులను పంచపల్లవాలం టారు. వీటిని శుభ కార్యాల్లో ఉపయోగిస్తారు. తోరణాలుగా మాత్రం మామిడాకులనే** వినియోగిస్తారు. పండుగలు, వేడుకలు, వివాహాది సమయాల్లో గుమ్మానికి మామిడాకులను కట్టడం శుభ సూచకంగా వస్తున్న సంప్రదాయం. పూజా కలశంలోనూ మామిడాకులను ఉపయోగిస్తాం. రామాయణ, భారతాల్లో ప్రస్తావించిన దాన్ని బట్టి మామిడి ప్రేమ, సంపద, సంతానాభివృద్ధికి సంకేతం. మామిడాకు ల్లోంచి విడుదలయ్యే ప్రాణ వాయువు వాతావరణాన్ని స్వచ్ఛంగా ఉంచుతుంది. ఎక్కువమంది గూమిగూడినప్పుడు ఎందురయ్యే మానిసక ఒత్తిడిని తగ్గిస్తుంది. గుమ్మాలకు మామిడాకులను తోరణాలుగా కట్టడం వలన పరిసరాల్లోని గాలి పరిశుభ్రమై ప్రాణవాయువు శాతం పెరుగు తుంది. మామిడా కుల్లో లక్ష్మీదేవి కొలువై ఉండటాన ఆర్థిక సమస్యలు తలెత్తవు. వాకిట్లో అలంకరించిన మామిడి తోరణం వల్ల దుష్టశక్తులు నశించి సానుకూల శక్తి పెరుగుతుంది. తద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని పెద్దలు చెబుతారు. ❑



ఆధ్యాత్మికం

# వంటగదే బ్యూటీపార్లర్



**మేని మెరుపును సొంతం చేసుకోవడానికి మీరు చేయని ప్రయత్నమంటూ లేదా? జిడ్డు చర్మాన్ని వదిలించుకోవడానికి రకరకాల సబ్బులు వాడుతున్నారా? మొటిమల్ని నివారించుకోవడానికి పలు రకాల క్రీమ్‌లు రాసుకుంటున్నారా? అయితే మీ వంట గదినే బ్యూటీపార్లర్‌లా మార్చుకుంటే ఈ సమస్యలన్నింటినీ ఇట్టే అధిగమించవచ్చు. అవును.. వంటగదిలో లభించే కొన్ని సహజ సిద్ధమైన పదార్థాలతో తయారు చేసిన ఫేస్‌ప్యాక్స్ వాడితే ఇలాంటి చర్మ సమస్యలు దూరమయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఇంతకీ అవేంటంటే..**

**గుమ్మడితో గుబాళించే అందం..**



**కావల్సినవి:** బాగా పండిన గుమ్మడి పండు గుజ్జు-2 చెంచాలు తేనె- అరచెచా, పాలు - అర చెంచా, దాల్చిన చెక్క పొడి- పావు చెంచా.

**తయారీ :** ముందుగా గుమ్మడి పండు గుజ్జును ఒక పాత్రలో తీసుకోవాలి. దీనిలో తేనె, పాలు దాల్చిన చెక్క, పొడి వేసి ముద్దగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా...** ముందుగా ముఖాన్ని శుభ్రపరచుకొని కొద్దిసేపు ఆరనివ్వాలి. తర్వాత తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని 15 నుంచి 20 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకొని మెత్తటి గుడ్డతో తుడుచుకోవాలి. ఈ విధంగా 15 రోజుల పాటు క్రమం తప్పకుండా చేస్తే మీ ముఖం కాంతివంతమవుతుంది. గుమ్మడి పండులో విటమిన్'ఎ' ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కంటికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖంపై మొటిమలు పోయి చర్మం మృదువుగా మారుతుంది.

**ఈస్ట్ ఫౌడర్‌తో ఇలా...** కావాల్సినవి : కోడిగుడ్డు - ఒకటి, ఈస్ట్ పౌడర్- రెండు చెంచాలు, కలబంద గుజ్జు-ఒక చెంచా.

**తయారీ :** ముందుగా కోడిగుడ్డు తెల్లసొనను ఒక పాత్రలో తీసుకోవాలి. దానిలో ఈస్ట్ పౌడర్, కలబంద గుజ్జు వేసి ముద్దగా కలుపుకోవాలి.

**షేషియల్ ఇలా ...** ముందుగా తయారు చేసి పెట్టుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఓ అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రంగా కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖం కాంతివంతమవుతుంది.


**ఓట్స్‌తో...** కావాల్సినవి : ఓట్స్ - ఒక చెంచా, మీగడ లేని పెరుగు-మూడు చెంచాలు, తేనె-ఒక చెంచా.



**తయారీ :** మెత్తగా పొడి చేసిన ఓట్స్‌లో పెరుగు, తేనె వేసి ముద్దగా అయ్యేంత వరకు బాగా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా!...** ఇలా తయారు చేసుకున్న మిశ్రమాన్ని ముఖానికి రాసుకొని ఐదు నిమిషాల పాటు అలాగే ఉంచుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో కడిగేసుకుంటే సరిపోతుంది. ఈ ఫేషియల్ వల్ల చర్మానికి మృదుత్వం, తాజాదనం వస్తాయి.

**కోడిగుడ్డుతో కోమలంగా...** కావాల్సినవి : కోడి గుడ్డు-ఒకటి, నిమ్మరసం-ఒక చెంచా, పెరుగు-ఒక చెంచా,



**తయారీ :** ముందుగా కోడిగుడ్డులోని తెల్ల సొనను వేరు చేసి ఒక పాత్రలోకి తీసుకోవాలి. దీనిలో నిమ్మరసం, పెరుగు వేసి బాగా కలుపుకోవాలి.

**ఫేషియల్ ఇలా...** ముందుగా తయారు చేసి పెట్టుకున్ని మిశ్రమాన్ని ముఖానికి పట్టించి దాదాపు 20 నిమిషాల పాటు ఆరనివ్వాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా కనీసం వారం రోజులపాటు క్రమం తప్పకుండా చేయడం వల్ల మీ చర్మంపై ఉండే జిడ్డు తొలగిపోయి కోమలంగా తయారవుతుంది. ❑

# ఒకేరోజు 2సార్లు పాక్ ఓటమి

## ఆసియాడ్‌లో చెలరేగుతున్న భారత ప్లేయర్లు

**హ్యాంగ్జౌ:** చైనా వేదికగాజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత్‌కు షూటింగ్‌లో మరో పతకం వచ్చింది. పురుషుల వ్యక్తిగత ట్రాప్ ఈవెంట్‌లో 32 ఏళ్ల షూటర్ కైనన్ చెనాయ్ కాంస్యపతకం సాధించాడు. ఈ ఈవెంట్ ఫైనల్‌లో 40కి 32 పాయింట్లుసాధించి కైనన్ మూడోప్లేస్‌లో నిలిచాడు. ఆతడికి కాంస్యం వచ్చింది. ఇదే ఈవెంట్‌లో మరో షూటర్ జొరావార్ సింగ్ సంధూ ఐదోస్థానంలో నిలిచాడు. ఫైనల్‌లో జొరావర్ కేవలం 23/30 స్కోరు మాత్రమే సాధించాడు. ఇక మరో మ్యాచ్‌లో భారత స్క్వాష్ మిక్స్‌డ్ డబుల్స్‌జోడీ మరో విజయం సాధించింది. పాకిస్థాన్ జోడీతోజరిగిన మ్యాచ్‌ను కేవలం 11 నిమిషాల్లోనే భారత్ జోడీ విజయం సాధించింది. దీపికా పల్లికల్, హరీందర్‌పాల్ సంధూ ఇద్దరూ మంచి ఆటతీరును ప్రదర్శించారు. పాక్‌జోడీ మెహ్‌విష్ ఆలీ, నూర్‌జమాన్ ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. కేవలం 11 నిమిషాలుమాత్రమే సాగిన ఈమ్యాచ్‌లో పల్లికల్, హరీందర్‌పాల్ ఇద్దరూ కూడా 11-4, 11-1 తేడాతో చిత్తుగా పాక్‌ను ఓడించారు. తర్వాతకాసేపటికే మరో మ్యాచ్‌లోకూడా పాక్‌ను ఓడించారు. స్క్వాష్‌లోనే జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో జరిగిన పూల్ డీమ్యాచ్‌లో భారత్‌కు చెందిన అనాహత్‌సింగ్, అభయ్‌సింగ్ చెలరేగారు. పాక్‌కు చెందిన సదియాగుల్, ఫర్హాన్ జమాన్‌పై భారత్‌జోడీ11-3, 11-2 తేడాతో విజయంసాధించింది. దీనితో స్క్వాష్‌లో భారత్ ఒకేరోజు రెండుసార్లు పాక్‌ను ఓడించినట్లయింది. ఇక బాక్సింగ్‌లో 2022 వరల్డ్‌ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం గెలిచిన జాస్మిన్‌లంబోరియా తడబడింది. 60 కిలోల విభాగంలో పోటీపడిన ఆమె ఉత్తరకొరియా బాక్సర్‌చేతిలో పరాజయం పాలయింది. దీనితో ఆమె ఆసియా క్రీడలనుంచి నిష్క్రమించింది. మరో మహిళా బాక్సర్‌ప్రవీణ్ ఈ పోటీల్లో రాణించింది. 57 కిలోల విభాగంలో ఉజ్బెకిస్తాన్ బాక్సర్‌నోడించి సెమీఫైనల్స్‌లో అడుగుపెట్టింది. దీనితో బాక్సింగ్‌లో భారత్‌కు మరో మెడల్ ఖాయమైంది.





# హాకీలో పాక్‌పై భారత్ గెలుపు

**హ్యాంగ్జౌ:** చైనాలోజరుగుతున్న ఆసియా క్రీడల్లో భారత హాకీజట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో పోటీపడి గెలిచింది. భారత్ జట్టు 10-2 తేడాతో ఘనవిజయం సాధించింది. ఇదే పోటీల్లో పాల్గొనేందుకు భారత క్రికెట్‌జట్టుకూడా హ్యాంగ్‌జౌ చేరుకుంది. భారత హాకీ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ ఏకంగా నాలుగు గోల్స్ చేసి జట్టును నడిపించాడు.
ఆతనితోపాటు మన్‌దీప్‌సింగ్, సుమిత్ వరుణ్‌కుమార్, షంషేర్‌సింగ్, లలిత్‌కుమార్ ఉపాధ్యాయ కూడా గోల్స్ చేసారు. బదులుగా పాకిస్తాన్ కేవలం రెండుగోల్స్ మాత్రమే చేయగలిగింది. దీనితో భారత హాకీ టీమ్ మ్యాచ్ ఆడుతుండగా క్రికెట్‌టీమ్ మొత్తం స్టాండ్స్‌లో కూర్చుని హాకీ టీమ్‌ను చీర్‌చేసింది., ఈ మ్యాచ్‌కోసం భారత క్రికెట్‌జట్టుసభ్యులు ప్రేక్షకులుగా కూర్చుని హాకీటీమ్‌ను ప్రోత్సహించారు.



## ఎంతో బాధగా ఉంది.. అయినా 15మందికే ఛాన్స్

### మణికట్టు స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

**న్యూఢిల్లీ:** ప్రపంచకప్‌లో స్థానం ఆశించిన యుజ్వేంద్రచాహల్‌కు నిరాశే ఎదురయింది. మణికట్టు మాంత్రికుడిగా చాహల్‌ను తీసుకుంటారని అంతా భావించినా కుల్‌దీప్ యాదవ్‌ను ప్రధాన స్పిన్నర్‌గా ఎంపికచేసింద. ఇపుడీ వరల్డ్‌కప్‌తోపాటు అంతకుముందు టి20 ప్రపంచకప్, 2021, టి20 ప్రపంచకప్ 2022లో కూడా చాహల్ ఆడలేకపోయాడు. ఇలామూడు ప్రపంచకప్‌ల్లో ఆడలేకపోవడం ఎంతో బాధగా ఉన్నా ఇదంతా సెలక్టర్ల నిర్ణయమేనని చాహల్ అన్నాడు. ప్రపంచకప్ కోసం బరిలోకి దిగాలంటే జట్టులో 15 మందికే ఛాన్స్ ఉంటుంది. ఎందుకంటే 17 లేదా 18 మందిని తీసుకోవడం ఉండదు. అయితే జట్టులో అవకాశం రానందుకు బాధగానే ఉంది. కానీ ఇలాంటి వాటితో బాధపడుతూ ఉండను. ఇది నేను లేని మూడో వరల్డ్‌కప్ అనిచెప్పాడు. జట్టులోస్థానంకోసం ఇతర స్పిన్నర్లతో పోటీపడను. నా బౌలింగ్‌ను అత్యుత్తమంగా సంధించేందుకే ప్రయత్నిస్తా. బాగా ఆడితే తప్పకుండా జట్టులోకి తీసుకుంటారని, తప్పకుండా ప్రతి ఒక్కరికీ సమయం వస్తుందని భవిష్యత్తులో వారిస్థానాన్ని భర్తీచేసే అవకాశం ఉంటుందన్నాడు. ప్రతిసారి సవాళ్లను ఎదుర్కోడం నాకిష్టమేనని ఇపుడు ప్రపంచకప్ జట్టులోని ఆటగాళ్లు అద్భుతంగా ఆడేవారేనని అన్నాడు. భారత్ విజయం సాధిస్తేచాలు. ఇదేమీ వ్యక్తిగతగేమ్‌కాదని, తాను జట్టులో ఉన్నా లేకపోయినా వారంతా నా సహోదరులేనన్నాడు. భారత్‌కే నేనే మద్దతు ఇస్తా. మళ్లీ తీవ్రంగా శ్రమించి జట్టులోకి వచ్చేందుకు కృషిచేస్తానని చాహల్ అన్నాడు. మాజీలు కూడా అనేకమంది చాహల్‌ను తీసుకుంటే బాగుండేదని వ్యాఖ్యలుచేసారు.



## ఆసియాడ్‌లో మరో రెండు స్వర్ణాలు

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్‌మరో రెండు స్వర్ణాలను కైవసంచేసుకుంది. మూడువేలమీటర్ల స్టీపుల్‌ఛేజ్, షాట్‌పుట్ విభాగాల్లో రెండు బంగారుపతకాలు వచ్చాయి. స్టీపుల్‌ఛేజ్ 3వేలమీటర్ల రేసులో అవినాశ్ సాబ్లే విజయం సాధించాడబు. ఇక షాట్‌పుట్‌లో భారతబాహుబలి తేజిందర్ పాల్‌సింగ్ తూర్ స్వర్ణం నెగ్గాడు. అందరికంటే ఎక్కువగా 20.36 మీటర్లు విసిరి విజేతగా నిలతిచాడు. అంతకుముందు హైదరాబాదీ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో కాంస్యంతో నిలిచింది. పురుషుల 50 మీటర్లట్రాప్ ఈవెంట్‌లో భారత్ కాంస్యం నెగ్గింది. మహిళల 1500 మీటర్ల ఫైనల్‌లోహర్మిలన్ రజతంతో నిలిచింది. పురుషుల 1500 మీటర్ల ఫైనల్‌లో అజయ్‌రజతం, జిన్సన్ జాన్సన్ కాంస్యంతో సత్తాచాటారు. ఇప్పటివరకూ మొత్తం 48 పతకాలను భారత క్రీడాకారులు సాధించిన సంగతి తెలిసిందే.

## వన్డే వరల్డ్‌కప్‌లో వికెట్ల వీరులు ఎక్కువే!



**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లు కూడా ఎక్కువ మందే ఉన్నారు. ఈలిస్ట్‌లో ఆసీస్ పేస్ దిగ్గజం గ్లెన్ మెక్‌గ్రాట్ మొదటిస్థానంలోఉన్నాడు. మెక్‌గ్రాట్ పదేళ్లకాలంలో 39 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడి 71 వికెట్లు తీసాడు. ఇందులో రెండు ఐదు వికెట్లు రికార్డుకూడా ఉంది. వరల్డ్‌కప్‌లో మెక్‌గ్రాత్ అత్యుత్తమ గణాంకాలు 15/7గా ఉన్నాయి. ఇక స్పిన్ లెజెండ్, శ్రీలంక మాజీ బౌలర్ ముత్తయ్య మురళీధరన్ రెండోస్థానంలో ఉన్నాడు. 1996నుంచి 2011 మధ్యలో 40 మ్యాచ్‌ల్లో 68 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్ల రికార్డుకూడా ఉంది. మురళి మంచి రికార్డు ఇ/19గా ఉంది. మూడోస్థానంలో శ్రీలంకమాజీ పేసర్ లసిత్‌మలింగ్ నిలిచాడు. 2007-2019మధ్యలో 29 మ్యాచ్‌ల్లో 56 వికెట్లుతీసాడు. వీటిలో నాలుగు వికెట్లు రికార్డుకూడా ఉంది. మరోసారి ఐదు వికెట్లుసాధించాడు. మలింగ రికార్డు 38/6గా ఉంది. మలింగ తర్వాత పాక్ పేస్ లెజెండ్ వసీమ్ అక్రమ్: నిలిచాడు. 1987-2003 మధ్యలో 38 మ్యాచ్‌ల్లో 55 వికెట్లు తీసారు. ఇందులో రెండు నాలుగు వికెట్లు ఘనతలు ఓ ఐదు వికెట్ల ఘనత ఉన్నాయి. ప్రపంచకప్‌లో అక్రమ్ మంచి గణాంకాలు 5/28గా ఉన్నాయి. ఇక భారత బౌలర్ జహీర్‌ఖాన్ ఏడోస్థానంలోఉన్నాడు. జహీర్ 2003-2011మధ్యలో 23 మ్యాచ్‌ల్లో 44 వికెట్లుతీసాడు. వాటిలో ఒకేసారి నాలుగువికెట్లు రికార్డుకూడా ఉంది. జహీర్ సగటు 4/42గా ఉంది. ప్రస్తుతం క్రికెట్‌లో కొనసాగుతున్న ఆసీస్ పేసర్‌మెచెల్‌స్టార్క్ 18 మ్యాచ్‌ల్లో 49 వికెట్లుతీసాడు. ఐదోస్థానంలో కివీస్ స్పీడ్‌గన్ ట్రెంట్ డబౌల్ట్ 19 మ్యాచ్‌ల్లో 39 వికెట్లు తీసాడు. పదోస్థానంలో నిలిచాడు. ఇదిలా ఉంటే ఈనెల ఐదవ తేదీనుంచి ప్రపంచకప్ స్టార్ట్ అవుతోంది.



# గోల్ఫ్‌లో అదితికి రజతం

**హ్యాంగ్జౌ:** ఆసియా క్రీడల్లో భారత్ ఖాతాలోకి మరో మూడు పతకాలుచేరాయి. షూటింగ్‌లోరెండు, గోల్ఫ్‌లో ఒక పతకం టీమిండియా సొంతం అయింది. భారత గోల్ఫ్ క్రీడలో తొలిసారి ఒక మహిళ పతకం సాధించింది. మహిళల వ్యక్తిగత విభాగంలో అదితి అశోక్‌రజతపతకం సాధించింది. ఆసియాక్రీడల్లో గోల్ఫ్‌లో పతకం గెలిచిన తొలి భారతీయ వమిళగా ఆమె చరిత్రసృష్టించింది. పురుషలట్రాప్ టీమ్ ఈవెంట్‌లో చెనాయ్, జొరావర్‌సింగ్; పృథ్వీరాజ్‌బృందం పసిడిని గెలుచుకుంది. మహిళల ట్రాప్‌టీమ్ విభాగంలో మనీషా ప్రీతి, రాజేశ్వరిజట్టు రజతం సాధించింది. ఇప్పటివరకూ భారత్ పతకాలు 41కి పెరిగాయి. 11 స్వర్ణపతకాలు, 16 రజతాలు, 14 కాంస్యపతకాలున్నాయి. వీటిలో ఒక్క షూటింగ్‌లోనే 21 పతకాలు లభించాయి. ఇకపై స్టార్ బాక్సర్ నిఖత్‌జరీన్ 50 కిలోల విభాగంలో సెమీస్‌లో తలపడుతోంది. బ్యాడ్మింటన్‌టీమ్ విభాగంలో భారత్‌ఫైనల్‌కు చేరింది. చైనాతో గోల్డ్ కోసం తలపడుతోంది. లాంగ్‌జంప్‌లోమురళీ శ్రీశంకర్ ఫైనల్ చేరాడు

# పుంజుకుంటున్న రిటైల్ రంగం

**ముంబై, అక్టోబరు 1:** కరోనా మహమ్మారి ప్రభావం రిటైల్ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపించింది. దీంతో షాపింగ్ మాల్స్ విలవిల్లాడిపోయాయి. ఆన్‌లైన్ కొనుగోళ్ల వృద్ధి చూశాక ఇక ఆఫ్‌లైన్ లోని రిటైల్ రంగం కొలుకోవడం కష్టమేమో ఉందని, ఇతర నగరాలతో పోలిస్తే హైదరాబాద్ రిటైల్ రంగం చాలా వెనకబడి ఉంది. ఫ్యాషన్, హోమ్‌వేర్, డిపార్ట్‌మెంటల్ స్టోర్స్ వంటి రిటైలర్ల డిమాండ్‌ను బట్టి షాపింగ్ మాల్స్‌లో లీజు లావాదేవాలు జరుగుతుంటాయి. ఈ యేడాది ముగింపు నాటికి దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాలలో రిటైల్ లీజులు 17-28 శాతం చదరపు అడుగుల రిటైల్ లీజు కార్యకలాపాలు పూర్తయ్యాయి. డిమాండ్ ఉన్న ప్రాంతాలలో నిర్మాణం పూర్తికాక ముందే లీజులు జరుగుతున్నాయి. గత యేడాది డిమాండ్ అంతంత మాత్రంగానే ఉండడంతో పూర్తయ్యే దశకు చేరినా లీజు లావాదేవీలు ఆశించిన స్థాయిలో జరగలేదు. అయితే ఈయేడాది కొంత సానుకూల వాతావరణం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ యేడాది జనవరి నుంచి జూన్ వరకు నగరంలో 2.5 లక్షల చదరపు అడుగుల రిటైల్ స్థల లీజు లావాదేవీలు జరిగాయి.



అనిపించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కరోనా ప్రభావం నుంచి షాపింగ్ మాల్స్ శరవేగంగా కోలుకున్నాయి. మాల్స్‌లోని రిటైల్ దుకాణాలలో కొనుగోలుదారుల సందడి, మల్టీప్లెక్స్‌లలో వీక్షకుల తాకిడి పెరగడంతో మాల్స్ నిర్వాహకులలో కొత్త ఉత్సాహం నెలకొంది. మరోవైపు దేశవ్యాప్తంగా కొత్త షాపింగ్ మాల్స్ వస్తున్నాయి. షాపింగ్ మాల్స్, హైస్ట్రీట్‌లలో వాణిజ్య కార్యకలాపాలు పెరిగాయి. ఈ యేడాది ప్రథమార్థంలో హైదరాబాద్‌లో రిటైల్ లీజులు 137శాతం పెరిగాయని నివేదిక వెల్లడించింది. అయితే రిటైల్ మార్కెట్ పరిమాణం ఇంకా పెరగాల్సి మేర పెరిగి 55-60 లక్షల చదరపు అడుగులకు చేరుతుందని అంచనా వేసింది. 2019లో అత్యధికంగా 68 లక్షల చదరపు అడుగుల లీజు లావాదేవీలు జరిగాయి. 2021లో 39 లక్షలు, 2022లో 47 లక్షల

# ఫండ్స్ నామినీ ఎంపికపై సెబి కొత్త రూల్స్

**ముంబై, అక్టోబరు 1:** ఈ మధ్య కాలంలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య అంతకంతకు పెరుగుతూ వస్తోంది. అయితే ఇన్వెస్టర్ల సంపద వారి తదనంతరం ఎవరికి చెందాలో నిర్ణయించుకునేందుకు నామినీని ఎంచుకోవడాన్ని సెబి తప్పనిసరి చేసింది. ఈ గడువు సెప్టెంబరు నెలాఖరుతో ముగియనుండగా, తాజాగా మరో ప్రకటన చేసింది. పెట్టుబడిదారుల ప్రయోజనాలను రక్షించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నర మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, నామినీ ఎడిషన్‌పై మరోసారి స్పందించింది. గడువు తేదీలోగా నామినీని ఎంచుకోలేని వారికి మరో అవకాశం కల్పించింది. ఈ యేడాది చివరిలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ నిర్ణయం వల్ల మరింత మంది లబ్ధి పొందుతారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. తమ కుటుంబీకులు పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని వారి అనంతరం చట్టబద్ధ వారసులకు ఆ మొత్తం అందే విధంగా సెబి గతంలోనే చర్యలు మొదలుపెట్టింది. తేదీలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయకపోతే ఫోలియోలను స్తంభింపచేస్తామని కూడా హెచ్చరించింది. అంతటితో ఆగని సెబి, పెట్టుబడిదారులను అప్రమత్తం చేసేందుకు 15 రోజులకు ఒకసారి రిమైండర్ మెయిల్స్, మెసేజ్‌లు పంపించాలని అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలను కోరింది. తద్వారా ఈ నామినేషన్ ఎంపిక ప్రక్రియను పూర్తిగా విజయవంతం చేయాలని భావిస్తోంది. అందుకే తమపరిధిలోని ఇన్వెస్టర్స్, నామినీ ఎంపిక పూర్తి చేయడం లేదా వైదొలగడం తప్పనిసరి చేసేలా ఎఎంసిలపై ఒత్తిడి తీసుకొస్తోంది.



ఇందుకుగాను నామినీని యాడ్ చేయడం తప్పనిసరి చేసింది. ఇదే సమయంలో నామినీ ఎంపిక నుంచి వైదొలగడానికీ అవకాశం కల్పించింది. అయితే గడువు

# ఐపిఓకు జునిపర్ హోటల్స్

**ముంబై, అక్టోబరు 1:** లగ్జరీ హోటల్స్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్‌కు సిద్ధమవుతోంది. ఐపిఓను ప్రారంభించేందుకు కంపెనీ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీకి డ్రాఫ్ట్ పేపర్‌ను దాఖలు చేసింది. జునిపర్ హోటల్స్ సరాఫ్ హోటల్స్, జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, హయత్ హోటల్స్ కార్పొరేషన్ యాజమాన్యంలో ఉంది. జునిపర్ హోటల్స్ రూ.10 ముఖ విలువతో తాజా ఈక్విటీని జారీ చేయనుంది. ఈ కంపెనీ ఐపిఒ ద్వారా రూ.1800కోట్లు సమీకరించనుంది. ఈ ఐపిఓలో ఆఫర్ ఫర్ సేల్ ఉండదు. అంటే ప్రమోటర్లు లేదా పెట్టుబడిదారులు తమ వాటాను విక్రయించరు. ఐపిఓలో సంస్థాగత పెట్టుబడిదారులకు 75శాతం, సంస్థాగత పెట్టుబడిదారులకు 15శాతం, రిటైల్ పెట్టుబడిదారులకు 15 శాతం ఈక్విటీ జారీ చేయనున్నారు.

డ్రాఫ్ట్ పేపర్ ప్రకారం, ఐపిఒ ద్వారా సేకరించిన మొత్తంలో, కంపెనీ 1500 కోట్ల రూపాయలతో రుణాన్ని తిరిగి చెల్లించనున్నారు. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తుంది. కంపెనీ వ్యవస్థాపకులు అరుణ్ కుమార్ సరాఫ్ జునిపెర్ హోటల్స్ చైర్మన్, ఎండి, వరుణ్ సరాఫ్ ఉన్నారు. భారత దేశంలో హయత్ వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టిన ఏకైక హోటల్ డెవలప్‌మెంట్ కంపెనీ జునిపర్ హోటల్స్ ఉంది. సరాఫ్



గ్రూప్, హయత్ నాలుగు దశాబ్దాల భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. 1982లో రాజధాని న్యూఢిల్లీలో తొలి హయత్ హోటల్ ప్రారంభమైంది. కంపెనీ భారత్, నేపాల్‌లో 12 హోటళ్లను అభివృద్ధి చేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయం రూ.827.8 కోట్లు కాగా, 2021-22లో రూ.188 కోట్లతో పోలిస్తే కంపెనీ నష్టం రూ.1.2 కోట్లకు తగ్గింది. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్‌ఎస్‌ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఐపిఒ యొక్క బుక్ రన్నింగ్ లీడర్ మేనేజర్లుగా ఉన్నాయి.

# అదానీలో అబుదాబి కంపెనీ ఐహెచ్‌సి వాటా విక్రయం

**ముంబై, అక్టోబరు 1:** అదానీ గ్రూప్ కంపెనీల్లో భారీగా పెట్టు బడులు పెట్టిన 18 నెలల్లోనే అబుదాబికి చెందిన ఇంటర్నేష నల్ హోల్డింగ్ కంపెనీ పిజెఎస్‌సి (ఐహెచ్‌సి) భారీ నష్టాలకు విక్రయించనుంది. ఈ సంస్థ 18 నెలల క్రితం మూడు అదానీ గ్రూప్ కంపెనీల్లో 15,400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టింది. ఇందులో అదానీ గ్రీన్ ఎనర్జీలో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్‌లో 3,850 కోట్ల రూపాయలు, అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో 7,700 కోట్ల రూపాయలు చొప్పున ఇన్వెస్ట్ చేసింది. ఇప్పుడు అదానీ గ్రీన్‌లో తనకున్న 1.26 శాతం వాటా, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 1.41 శాతం వాటాను విక్రయించనున్నట్లు అబుదాబి సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్‌కు సమాచారం ఇచ్చింది. ఈ రెండు కంపెనీల్లో తనకున్న పెట్టుబడులను విక్రయించేందుకు వ్యూహాత్మక కొనుగోలుదారుతో ఒప్పందానికి వచ్చినట్లు తెలిపింది. ఎంత విలువకు విక్రయించేదీ వెల్లడించలేదు. కాకపోతే ఐహెచ్‌సి ఇన్వెస్ట్ చేసిన దానితో పోలిస్తే, ఈ రెండు కంపెనీలు చాలా తక్కువలో ట్రేడ్ అవుతున్నాయి. దీంతో భారీ నష్టాలకే విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది.

## వాణిజ్యం

# చైనా పారిశ్రామిక కార్యకలాపాలు భేష

**బీజింగ్, అక్టోబరు 1:** ఇటీవల కాలంలో చైనా ఆర్థిక వ్యవస్థ ఆటుపోట్లను ఎదుర్కొంటోంది. కరోనా ఆంక్షలు, రియల్ ఎస్టేట్ రంగం పడిపోవడం వంటి కారణాల వల్ల ఆ దేశ పారిశ్రామిక ఉత్పత్తి భారీగా పడిపోయింది. దేశ ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిలో పెట్టడానికి అక్కడి ప్రభుత్వం కీలక చర్యలు కూడా మొదలుపెట్టింది. గత కొద్ది నెలలుగా తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా చైనా పారిశ్రామిక కార్యకలాపాలు కొంత మేరకు పుంజుకున్నాయి. గత ఆరు నెలల నుంచి సెప్టెంబరు నాటికి చైనా పారిశ్రామిక కార్యకలాపాలు మొదటిసారిగా పెరిగినట్లు నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ నివేదిక పేర్కొంది. ఆ దేశ ఉత్పత్తుల కొనుగోలు సూచిక (పిఎంఐ) సెప్టెంబరులో 49.7 నుంచి 50.2కి పెరిగింది. సేవా రంగ కార్యకలాపాలు, నాన్-మాన్యుఫ్యాక్చరింగ్ పిఎంఐ ఆగస్టులో 51.0 ఉండగా, అది ఇప్పుడు 51.7కు చేరుకుంది. తయారీ, తయారీయేతర కార్యకలాపాల మిశ్రమ పిఎంఐ 51.3 నుంచి సెప్టెంబరు 52.0 పెరిగినట్లు నివేదిక పేర్కొంది. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ప్రభుత్వం సడలింపులు ఇవ్వడం ద్వారా చైనా ఆర్థిక వ్యవస్థ కొంతవరకు గాడినపడ్డట్టు కనిపిస్తుంది. రుణ రేట్లను తగ్గించడంతో సహా వృద్ధిని పెంచడానికి తీసుకుంటున్న చర్యలు క్రమంగా ఫలిస్తున్నాయి. అయితే చైనా ఆర్థిక వ్యవస్థ ఈ యేడాది ప్రభుత్వ వార్షిక వృద్ధి లక్ష్యమైన 5 శాతానికి చేరుకోవడానికి మరింత విధాన మద్దతు అవసరమని విశ్లేషకులు అంటున్నారు.

# అధిక పెన్షన్‌కు గడువు పెంపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 1:** భవిష్యత్ ఆర్థిక అవసరాల గురించి ఆలోచించే ధోరణి ఈ మధ్య ఉద్యోగుల్లో విపరీతంగా పెరుగుతోంది. వచ్చిన జీతాన్ని వెంటనే ఖర్చు చేసే అలవాటు నుంచి క్రమంగా పొదుపు, పెట్టుబడి వంటి పలు మార్గాల అన్వేషణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా వారిని ప్రోత్సహించేందుకు పలు పథకాలను అమలు చేస్తోంది. నిబంధనలు ప్రకారం ప్రావిడెంట్ ఫండ్ కింద నమోదైన ఉద్యోగుల వేతనాల్లో కొంత మొత్తం ఇపిఎఫ్ కింద కోత విధించబడుతుంది. ఇందుకు అదనంగా అంతే మొత్తాన్ని యజమాని సైతం పే చేయాల్సి ఉంది. ఈ టోటల్ అమౌంట్‌లో కొంత భాగం సేవింగ్స్ కాగా మరికొంత పెన్షన్ కింద నెల నెలా జమ అవుతుంది. ఉద్యోగికి 60 యేళ్లు వచ్చినప్పటి నుంచి వారికి ఈ పింఛను బెనిఫిట్ లభిస్తుంది. కావాలంటే ఈ పింఛను అమౌంట్ మొత్తాన్ని పెంచుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. అధిక పెన్షన్ కోసం యజమానులు తమ ఉద్యోగుల వివరాలను అప్ లోడ్ చేయడానికి గడువును ఇపిఎఫ్ఒ తాజాగా పెంచింది. డిసెంబరు 31 వరకు మరో అవకాశం ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఎంప్లాయర్స్, ఎంప్లాయర్స్ అసోసియేషన్ల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు గుడవు పొడిగించినట్లు కార్మిక శాఖ తెలిపింది. సెప్టెంబరు 29 నాటికి అధిక పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న 5.52 లక్షల అప్లికేషన్స్ యజమానుల వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు లేబర్ మినిస్ట్రీ వెల్లడించింది. అందుకే మరో 3 నెలల సమయం ఇచ్చినట్లు చెప్పింది. ఇలా గడువు తేదీని పొడిగించడం ఇప్పటి వరకు మూడోసారి కావడం విశేషం.




# 64% పెరిగిన ఆఫీస్ స్పేస్ లీజింగ్!

**బెంగళూరు, అక్టోబరు 1:** ఈ యేడాది మొదటి తొమ్మిది నెలల కాలంలో దేశంలోని ప్రధాన ఆరు నగరాల్లో ఆఫీస్ స్పేస్ గిరాకీ క్షీణించింది. జనవరి-సెప్టెంబరు మధ్య కాలంలో ఆఫీస్ స్పేస్ డిమాండ్ 3.8 కోట్ల చదరపు అడుగులుగా నమోదైంది. ఇది గతేడాది తొమ్మిది నెలల్లో ఉన్న 3.98 కోట్ల చదరపు అడుగుల కంటే 4.5శాతం తక్కువని రియల్ ఎస్టేట్‌కన్సల్టెన్సీ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. మొత్తం ఆఫీస్‌స్పేస్ విభాగంలో దాదాపు సగం వాటాతో బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సిఆర్ అధిక వాటాను కలిగి ఉన్నాయి. త్రైమాసిక పరంగా జులై-సెప్టెంబరు మధ్య ఆరునగరాల్లో ఆఫీస్ స్పేస్ కార్యకలాపాలు 1.32 కోట్ల చదరపు అడుగులుగా నమోదయ్యాయి. ఇది గతేడాది కంటే 2శాతం ఎక్కువ. టెక్ ఆధారిత దక్షిణాది నగరాలు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో సెప్టెంబరు వరకు 57 శాతం ఆఫీస్ స్పేస్ డిమాండ్ ఉంది. వాటిలో చెన్నై స్థిరంగా ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ 64శాతం పుంజుకోవడం విశేషం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.